



స్టాన్లీ పాఠశాలలోని కౌన్సెలింగ్ కేంద్రంలో నియామక పత్రం అందజేస్తున్న హైదరాబాద్ డీఈవో రోహిణి. కొత్త ఉపాధ్యాయులు, వారి కుటుంబసభ్యులతో కిక్కిరిసిన కేంద్రం.

చిన్నారికి పాలు పడుతున్న ఉపాధ్యాయురాలు

కొలువు పత్రాలతో కొత్త ఉపాధ్యాయులు

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, నారాయణగూడ: ఉపాధ్యాయ పోటీ పరీక్షల్లో వేల మందితో పోటీపడి.. వందలమందిని దాటుకుని బోధనను వృత్తిగా చేపట్టనున్న హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కొత్త ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారుల నుంచి మంగళవారం కొలువు పత్రాలను అందుకున్నారు. ఉదయం 9గంటలకే కౌన్సెలింగ్ ప్రారంభం కావాల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో ఆలస్యమై మధ్యాహ్నం రెండు గంటలకు మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ నెల 9న ఎల్బీస్టేడియంలో నియామకపు పత్రాలు తీసుకున్న అనంతరం తమ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు హైదరాబాద్‌లోని స్టాన్లీ బాలికల ఉన్నతపాఠశాల, కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, శామీర్‌పేట్‌లోని మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు కుటుంబసభ్యులు, సన్నిహితులతో కలిసొచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు తమలా మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తామని తెలిపారు. యువ ఉపాధ్యాయినులు చంటిపిల్లలతో సహా రాగా... మరికొందరు తల్లిదండ్రులతో కలిసి కౌన్సెలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. హైదరాబాద్ జిల్లాలో 584మందికి నియామకపు పత్రాలు ఇవ్వాల్సి ఉండగా.. రాత్రి 9గంటల వరకూ 400 మందికి ఇచ్చామని, అర్ధరాత్రి వరకూ అందరికీ ఇవ్వనున్నామని అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 334మందికిగాను రాత్రి 10గంటల ప్రాంతంలో 250 మందికి ఇవ్వగా... మేడ్చల్ జిల్లాలో 82 మందికి నియామక పత్రాలు అందించామని విద్యాశాఖ అధికారులు వివరించారు.

వాహన వలయం.. ఛేదించే వ్యూహం



- ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సర్వే
- నివేదిక ఆధారంగా సర్కారు చర్యలు

రాజధానిలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2050 సంవత్సరం నాటికి మహా నగరం ఎలా ఉండనుంది.. ట్రాఫిక్ ఇబ్బందులు ఎలా అధిగమించాలి.. ప్రజా రవాణా ఎంతవరకు పెంచాలి.. తదితర వాటికి పరిష్కారం వెతుకుతోంది. దీనిపై క్షేత్రస్థాయిలో సర్వేలు చేసి సమగ్ర నివేదిక ఇచ్చే బాధ్యతను లియో అసోసియేట్‌కు ప్రభుత్వం అప్పగించింది. వచ్చే డిసెంబర్‌లో రవాణాకు సంబంధించి సమగ్ర రవాణా ప్రణాళిక ఇవ్వడానికి సిద్ధమవుతోంది. దీని ఆధారంగా చర్యలు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది.

పెరుగుతున్న ప్రైవేటు వాహనాలు

నగరంలో చిన్నపాటి వర్షం కురిసినా గంటలపాటు ట్రాఫిక్‌లో ఇరుక్కోవాల్సిందే. కొన్నిచోట్ల ఆకాశమార్గాలను నిర్మించినా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. మరోవైపు ప్రజారవాణా తగ్గిపోవడంతో నిత్యం 50 లక్షల ప్రైవేటు వాహనాలు నిత్యం రోడ్డెక్కుతున్నాయి. ఈ పరిస్థితిని అలానే వదిలేస్తే వచ్చే మూడు నాలుగేళ్లలో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది. వీటికి పరిష్కారం చూపించే బాధ్యతను లియో అసోసియేట్ భుజాన ప్రభుత్వం పెట్టింది. ఈ సంస్థ నగర ప్రజల అభిప్రాయాలను కూడా తీసుకుంటోంది.

ఆ రూట్లలో మెట్రో లాభదాయకమే

లియో సంస్థ నగరంలోని 31 రూట్లలో మెట్రో విస్తరణపై క్షేత్రస్థాయిలో సర్వే చేసింది. నిర్మాణ సంస్థకూ లాభదాయకమేనని తేల్చింది. మెట్రో విస్తరణతో శివార్లలో ప్రయాణికులు పెరిగే అవకాశం ఉందని సర్వేలో తేలింది. ఆర్‌ఆర్‌ఆర్ వరకు మెట్రో నిర్మాణం నష్టమేనని తేల్చింది. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మెట్రోతో సమీప ప్రాంతాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని తేల్చింది.



ఆర్టీసీ.. ఎంతో కీలకం

నగర ట్రాఫిక్ సమస్య తీరాలంటే ఆర్టీసీ కీలక బాధ్యతను పోషించాల్సి ఉంది. సర్వేలోనూ దాదాపు ఇదే నిర్ణయానికి వచ్చారు. పదేళ్ల కిందట నగరంలో ఆరువేల బస్సులు తిరిగితే ఇప్పుడు ఆ సంఖ్య రెండువేలకు పడిపోయింది. సొంత వాహనాలు రోడ్డెక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో బస్సుల సంఖ్యను పెంచాలని సూచించింది.



ఎంఎంటీఎస్.. వందకు పెంచాలి

ప్రస్తుతం 20 ఎంఎంటీఎస్ సర్వీసులు నడుస్తున్నాయి. దీంతో కొన్ని రూట్లలో అరగంటకుకానీ రైళ్లు ఉండటం లేదు. లియో సంస్థ దీనిపై పరిశీలన చేసింది. రాజధానిలో ట్రాఫిక్ కష్టాలు తీరాలంటే ఎంఎంటీఎస్‌ల సంఖ్యను దాదాపు వందకు పెంచాలని సూచించింది.

ఈనాడు-సిటీ బ్యూరో ప్రధాన ప్రతినిధి




సత్ప్రవర్తనతో బాలలకు ఉజ్వల భవిష్యత్తు: మంత్రి సీతక్క



ఆర్చరీ అకాడమీలో బాణం ఎక్కుపెట్టిన మంత్రి సీతక్క. చిత్రంలో అధికారులు కాంతి వెస్లీ, కరుణ వాకాటి, శోభారాణి, కార్పొరేటర్ అరుణ తదితరులు

సైదాబాద్, న్యూస్‌టుడే: క్షణికావేశంలో నేరాలు చేసినవారు సత్ప్రవర్తనతో శిక్ష కాలాన్ని ఉజ్వల భవిష్యత్తు కోసం శిక్షణ కాలంగా భావించాలని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క సూచించారు. సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని చిల్డ్రన్ హోమ్ ఫర్ బాయ్స్, అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్, జువైనల్ ఆర్చరీ అకాడమీలను మంగళవారం అధికారులు కరుణ వాకాటి, ఎ.కాంతి వెస్లీ, శోభారాణి, డాక్టర్ మిర్జా రాజా అలీ బిగ్, స్థానిక కార్పొరేటర్ అరుణ, సంధ్యారెడ్డిలతో కలిసి మంత్రి సందర్శించారు. బాలలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలలతో ముచ్చటించారు. అనంతరం మాట్లాడుతూ.. సాధారణ, సాంకేతిక విద్యతో పాటు విలు విద్యలోనూ బాలలకు మెరుగైన శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి మెరుగైన అవకాశాలు వస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. త్వరలో సమీక్ష సమావేశం నిర్వహించి, మెరుగైన ఏర్పాట్లు, మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటానన్నారు. అనాథలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అధికారులు ఎస్‌కేకే చార్వాక్, నవీన్‌కుమార్, మైథిలి, సంగమేశ్వర్, అఫ్జల్ షా అలీ పాల్గొన్నారు.

యాప్‌తో సాఫీగా సరఫరా..!

- నీటి నాణ్యత, క్లోరిన్ శాతం గుర్తించడమూ సులువే
- త్వరలో నగరమంతా స్మార్ట్ వాల్వు టెక్నాలజీ



సోలార్ విద్యుత్తుతో అనుసంధానమైన పరికరాలు

ఇంటింటికీ సరఫరా చేసే నీటిలో క్లోరిన్ శాతం ఎంత ఉంది.? మధ్యలో తగ్గిందా.. పైపుల్లో ఎంత పరిమాణం మేరకు నీటి సరఫరా జరుగుతోంది? తదతర వివరాలు ముందే తెలిస్తే.. కలుషిత జలాల సరఫరాకు అడ్డుకట్ట వేయొచ్చు కదా.. జలమండలి ప్రవేశపెట్టనున్న స్మార్ట్ వాల్వు టెక్నాలజీతో అది సాధ్యమేనని అధికారులు చెబుతున్నారు. నీటి సరఫరాలో భాగంగా వేలాది వాల్వులు నిర్వహించడం జలమండలికి పెద్ద సవాలుగా మారుతోంది. ప్రస్తుతం వీటిని మాన్యువల్‌గా నిర్వహించడంతో లైన్‌మెన్‌లకు భారం అవుతోంది. నీటి సరఫరాను మరింత పకడ్బందీగా చేపట్టేందుకు జలమండలి ఈ ఆటోమేటిక్ వాల్వు ఆపరేషన్ పద్ధతిని నగరమంతా అమలు చేయనుంది.



ఈనాడు, హైదరాబాద్

ఇవీ ప్రయోజనాలు..

- స్మార్ట్ వాల్వు టెక్నాలజీతో లైన్‌మెన్లు క్షేత్రస్థాయిలో తిరగాల్సిన అవసరం లేదు. మొబైల్ యాప్‌తో వాల్వులను నిర్వహించే వెసులుబాటు ఉంటుంది. ఇంటర్‌నెట్ ఆధారిత కమ్యూనికేషన్‌తో వాల్వులను నిర్వహించొచ్చు.
- వాల్వు అనుసంధానంగా పక్కనే వాటి పరికరాలు అమర్చుతారు. ఈ పరికరాలు సోలార్ విద్యుత్తుతో ఛార్జీ అవుతుంటాయి. బ్యాటరీ బ్యాకప్ సైతం ఉండటంతో నిర్వహణలో విద్యుత్తు సమస్యలు తలెత్తే అవకాశం లేదు.
- వాల్వులోనే ప్రత్యేక సాంకేతిక వినియోగించడంతో నీటి సరఫరా సమయంలోనే క్లోరిన్ శాతం, నీటి ఒత్తిడి, నాణ్యత సమీపంలో ఉన్న మీటర్లల్లో తెలుస్తుంది. యాప్‌లోనూ ఈ సమాచారం కనిపిస్తుంది.
- యాప్‌లోనే క్లోరిన్ శాతం తెలుసుకోవడం ద్వారా కలుషిత నీరు సరఫరా కాకుండా అడ్డుకోవచ్చు. నీటి సరఫరాలో అవకతవకలకు స్మార్ట్ వాల్వుతో చెక్‌పెట్టొచ్చు. యాప్‌లో ప్రాంతాల వారీ నీటి సరఫరా సమయాలు సైతం రికార్డు కానున్నాయి. ఈ సమచారం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లనుంది.

కదులుతున్న రైలులో.. ఎక్కుతూ దిగుతూ విన్యాసాలు

— ఎక్స్‌లో వీడియో వైరల్ —




కాచిగూడ: కొందరు బాలురు కదులుతున్న రైలును ఎక్కుతూ.. దిగుతూ చేసిన విన్యాసాలు ఎక్స్ వేదికగా వైరల్ అయ్యింది. కాచిగూడ నుంచి చందానగర్‌కు వెళుతున్న ఎంఎంటీఎస్ రైలు వేగంగా వెళుతున్నప్పుడు వీరు చేసిన ఈ ఫీట్లు ఒళ్లు గగుర్పొడిచేలా ఉన్నాయి. ప్రయాణికులు వారిస్తున్నా వినకుండా వారు చేసిన ఈ ప్రమాదకర విన్యాసాలు చర్చనీయాంశంగా మారాయి.

బాకీ వసూలుకు మధ్యవర్తి కిడ్నాప్

ఆరుగురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ జావిద్. చిత్రంలో సీఐ ఆదిరెడ్డి

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: రూ.30వేల కోసం మధ్యవర్తిని కిడ్నాప్ చేసిన ఘటన ఫలక్‌నుమా పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మంగళవారం ఫలక్‌నుమా కాంప్లెక్స్‌లో ఏసీపీ ఎం.ఎ.జావిద్, ఇన్‌స్పెక్టర్ కె.ఆదిరెడ్డితో కలిసి తెలిపిన వివరాల ప్రకారం.. బీబీకాచష్మాకు చెందిన మహ్మద్ అలీ రెండు నెలల క్రితం తన స్నేహితుడు జుబైర్‌కు రెయిన్‌బజార్‌కు చెందిన మహ్మద్ హమీద్(24) వద్ద రూ.30వేల విలువైన రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ ఇప్పించాడు. అయితే డబ్బులు చెలించకుండా తప్పించుకు తిరుగుతుండడంతో హమీద్ రెండు రోజుల క్రితం జుబైర్ సోదరుడు సజ్జాద్ వద్ద నుంచి ద్విచక్రవాహనాన్ని లాక్కున్నాడు. జుబైర్ ఎక్కడున్నాడో తెలుసుకునేందుకు హమీద్, వట్టేపల్లికి చెందిన మహ్మద్ సిరాజ్ ఖాన్(42), జహానుమాకు అమ్జద్ ఖాన్(38), సయ్యద్ ఉబైద్(24), మహ్మద్ రహీంపాషా (37), మహ్మద్ షేక్ ఆసిఫ్ (37)లతో కలిసి 13వ తేదీ అర్ధరాత్రి మహ్మద్ అలీని కిడ్నాప్ చేసి వాహనంలో తీసుకెళ్లారు. అలీ భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. స్పందించిన పోలీసులు వాహనం గుల్బర్గా వైపు వెళ్లినట్లు తెలుసుకుని గుల్బర్గా, సుల్తాన్‌పూర్ పోలీసులకు సమాచారమిచ్చారు. అక్కడి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని ఫలక్‌నుమాకు తరలించారు. కోర్టు ఆదేశాల మేరకు వారిని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

చెత్తను కొంటామన్నా.. తప్పని ప్రదక్షిణ

ఈనాడు, హైదరాబాద్

- నగరంలో వ్యర్థాల రీసైక్లింగ్ సంస్థలకు ప్రోత్సాహం కరవు
- ఏళ్లుగా పాతుకుపోయిన అధికారుల తీరుతో ఖజానాకు గండి!



చెత్త నిర్వహణపై జీహెచ్ఎంసీలో కనిపించని యుద్ధమే జరుగుతోంది. వ్యర్థాల యాజమాన్యంలో కొత్త సంస్థలు ప్రవేశించకుండా పాత వారు అడ్డుకుంటుంటే.. అధునాతన సాంకేతికతతో వ్యర్థాలకు కొత్త అర్థం చెబుతామంటున్న నూతన ప్రతిపాదనలు అటకెక్కుతున్నాయి. రోజువారీ చెత్తలోని కాగితం, ఇతర లోహ పదార్థాల సేకరణ విషయంలో మరికొన్ని సంస్థలు పోటీ పడుతున్నాయి. అయితే.. ఈ పోటీలో అధికారులు, జీహెచ్ఎంసీ సమన్వాయం పాటించట్లేదనే విమర్శలొస్తున్నాయి. దీర్ఘకాలంగా వ్యర్థాల యాజమాన్యంలో పాతుకుపోయిన అధికారుల తీరుతో.. జీహెచ్ఎంసీ ఖజానాకు గండిపడుతోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. వ్యర్థాల రీసైక్లింగ్ రంగంలోని ఏ ఒక్క అంకుర సంస్థకు కూడా బల్దియా ప్రోత్సాహం ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం.

అంతా డంపింగ్ యార్డుకేనా..

ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో పదేళ్లకుపైగా పాతుకుపోయిన సీనియర్ ఇంజినీర్లు డంపింగ్‌యార్డును నిర్వహిస్తోన్న రాంకీ సంస్థకు ప్రయోజనం చేకూరుస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. ఆ రంగంలో కొత్త సంస్థలకు అవకాశం ఇవ్వకుండా, కొత్త తరం రీసైక్లింగ్ విధానాలతో అంకుర సంస్థలను స్థాపిస్తోన్న యువతకు సీనియర్ ఇంజినీర్లు ఏ మాత్రం ప్రోత్సాహం ఇవ్వట్లేదని ఇంజినీరింగ్ విభాగం ఉన్నతాధికారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- కోటి మంది నివసిస్తోన్న హైదరాబాద్‌కు జవహర్‌నగర్ డంపింగ్‌యార్డు ఒక్కటే ఉంది. దానిపై ఒత్తిడి తగ్గించేందుకు, చెత్తను విద్యుత్తుగా మార్చాలన్న లక్ష్యంతో పదేళ్ల కిందట బీబీనగర్‌లో విద్యుదుత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. అధికారుల నిర్లక్ష్యంతో మూతబడింది. ఓ ప్రైవేటు సంస్థ ఇబ్రహీంపట్నంలోని యాచారంలో విద్యుదుత్పత్తి కేంద్రాన్ని నిర్మించింది. కాలుష్యం లేని విద్యుత్తును ఉత్పత్తి చేస్తామని జీహెచ్ఎంసీ చుట్టూ ప్రదక్షిణ చేస్తూనే ఉంది. అయినా అధికారులు అనుమతించడం లేదు.
- చెత్తను డంపింగ్‌యార్డుకు తరలిచేందుకు ఓ లెక్క, నిల్వ చేస్తున్నందుకు మరో లెక్కన రాంకీ సంస్థ బిల్లులు తీసుకుంటుంది. అంతా ఒప్పందం ప్రకారమే జరుగుతున్నా.. జీహెచ్ఎంసీపై భారం పడకుండా 'చెత్త'కు పరిష్కారం చూపుతామన్న సంస్థలను ప్రోత్సహించకపోవడం అనేక ప్రశ్నలకు తావిస్తోంది. మీ నుంచి చెత్తను కొనుగోలు చేసి, ప్రైవేటు స్థలంలో నిల్వ చేసి, దాన్నుంచి విద్యుదుత్పత్తి చేస్తామని ప్రైవేటు సంస్థ కోరుతున్నా బల్దియా అనుమతివ్వకపోవడమే అందుకు నిదర్శనం.

కేబీఆర్ పార్కులో 20న జీహెచ్ఎంసీ ప్రజా సంబరాలు

ఖైరతాబాద్: సెలవు రోజు వచ్చిందంటే ఇంటిల్లిపాదీ సరదాగా గడిపేలా ప్రత్యేక కార్యక్రమాలను అందుబాటులోకి తెచ్చేందుకు జీహెచ్ఎంసీ ప్రయత్నం చేస్తోంది. దీనిలో భాగంగా బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్కును పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి అక్కడ ప్రజా సంబరాల పేరుతో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. అందుకు ఈనెల 20న పార్కులోకి ఉచిత ప్రవేశం కల్పిస్తూ పార్కు వాక్‌వేలో ఉన్న ప్రతి గేటు వద్ద ప్రజలను ఆకట్టుకునే దుకాణాలు ఏర్పాటుచేయనున్నారు. హ్యాండీ క్రాఫ్ట్, హ్యాండ్లూమ్, ఫుడ్ కోర్టులు తదితర దుకాణాలతో పాటు విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. అక్కడ పిల్లలు, పెద్దలకు అవసరమైన క్రీడలు, ఎమ్యూజ్‌మెంట్లు, అడ్వెంచర్ తదితరాలు ఉంటాయని సర్కిల్-18 ఉప కమిషనర్ ప్రశాంతి తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు. డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే రెండు వారాలకోసారి నిర్వహిస్తామని, తెలిపారు.



శ్రద్ధాంజలి



COL. NARNE RANGA RAO (RETD.)
Founder, Narne Group
July 2, 1943 – October 5, 2024

Tank Specialist, War Veteran, Decorated Soldier,
Real Estate Pioneer, Rotarian, NAREDCO Founder,
Loving Husband, Father & Grandfather.

Duty was his creed, honour was his guide,
and work was his worship.

Farewell Lunch | October 17, 2024 • Thursday • 12 pm
Location: Imperial Garden, Secunderabad

Family Members, Army Veterans, Narne Group Members, Rotarians,
NAREDCO Members, & Friends

RSVP – 99086 38799 / 84669 97674

ఈనాడు
దినపత్రికలో అన్నిరకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు 99635 22257
అమీర్‌పేట్ డివిజన్ 80085 97633
ఎల్.బి.నగర్ డివిజన్ 90000 15736
కూకట్‌పల్లి డివిజన్ 80085 15142
క్లాసిఫైడ్స్ యాడ్స్ కొరకు : 9908016959
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008012478, 8008611167



ఎండా.. వానల దోబూచులాట

ఓవైపు వరుణుడు.. మరోవైపు భానుడు నగరవాసులతో దోబూచులాడారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురవడంతో రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ఆ వెంటనే ఎండ వేడితో ఉక్కపోత మొదలైంది. కొన్నిచోట్ల ఎండ ఉండగానే చినుకులు పడ్డాయి.



జనార్ధనహిల్స్‌లో ఎండా వాన

(c) eenadu

ఎల్.బి.నగర్

•ఎల్.బి.నగర్ • మలక్‌పేట

క్రీడాకారులకు ఏకరూప దుస్తుల అందజేత



విద్యార్థులతో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

నాగోలు, న్యూస్‌టుడే: అండర్-14 ప్రొ కబడ్డీ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన నాగోలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఏకరూప దుస్తులు, బూట్లు అందజేశారు. పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, కోచ్ శంకర్, మమత, వెంకటేశ్, రవికుమార్, జయప్రద, మాధవి, విమల పాల్గొన్నారు.

శబరిమలకు మహాపాదయాత్ర

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన అవసరమని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. అయ్యప్ప మాలలు ధరించిన భక్తులు మంగళవారం బైరామల్‌గూడ శ్రీహరిహరక్షేత్రం అయ్యప్ప ఆలయం నుంచి శబరిమలకు మహా పాదయాత్రగా బయలుదేరారు. ఈ పాదయాత్రను కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. రాజశేఖర్ రెడ్డి, కోయలకొండ సునీల్ కుమార్, మోహన్, ఆంజనేయులు, మక్తల్ విజయ్, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



పాదయాత్రను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

ఫీజు బకాయిలు చెల్లించాలి

నల్లకుంట: ఉపకార వేతనాలు, బోధన రుసుం బకాయిలు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్‌లు హెచ్చరించారు. గత భారాస ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలనే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మంగళవారం ఓ ప్రకటనలో విమర్శించారు.

లారీ ఢీకొని పాదచారి దుర్మరణం

హయత్‌నగర్, న్యూస్‌టుడే: వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొనడంతో ఒకరు దుర్మరణం పాలైన ఘటన హయత్‌నగర్ పోలీసు ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నల్గొండ జిల్లా చిట్యాల గ్రామానికి చెందిన ఇమ్మడి సత్యనారాయణ(50), భార్య మంజుల, కుమార్తె నిత్యతో కలిసి పెద్దఅంబర్‌పేట ఏ1 బేకరీ వెనక అద్దె ఇంట్లో ఉంటున్నారు. స్థానికంగా ఓ ఆటో మొబైల్ షాపులో గుమాస్తాగా పని చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం ఉదయం రోజువారీగా దుకాణానికి కాలినడకన వెళ్తుండగా, విజయవాడ దిశగా వెళుతున్న లారీ ఢీకొట్టడంతో వాహనం చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆనంద్‌నగర్‌కెళ్తే అవస్థలే!

• నత్తనడకన రేడియల్ రోడ్డు పనులు • పరిష్కార చర్యల్లో యంత్రాంగం విఫలం

బండ్లగూడ, న్యూస్‌టుడే: రేడియల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నెల రోజుల కిందట ప్రారంభమైన పనుల్లో భాగంగా రాత్రి పూటే తవ్వకాలు, ఇతర పనులు చేస్తున్నారు. మరోవైపు వాహనాలు రాకపోకలు సాగించేలా రోడ్డును కొంత మేరకే విస్తరించారు. దీంతో మలుపుల వద్ద వాహనదారులు ఎక్కడికక్కడ నిలిచి పోవాల్సి వస్తోంది. మత్తుగూడ తాజా హోటల్ వద్ద క్యూరింగ్ చేయడం లేదు. ఆ రోడ్డుపైనే స్థానికులు, సమీపంలోని హోటళ్లకు వచ్చే వారు తమ వాహనాలను నిలుపుతున్నారు.



వాహనాల మళ్లింపు లేకపోవడంతో చౌరస్తాలో ట్రాఫిక్ ..

ఇలా చేయాలి..

ఆనంద్‌నగర్ చౌరస్తా వైపునకు వాహనాల తాకిడిని తగ్గించేందుకు పోలీసులు తక్షణమే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.
- మన్సూరాబాద్ వైపు నుంచి వచ్చే వాటిని గోపాలకృష్ణపురం కాలనీ మీదుగా మళ్లించాలి.
- అన్నారం వైపు నుంచి వచ్చే వాహనాలు సైతం గోపాలకృష్ణ పురం కాలనీ మీదుగా మన్సూరాబాద్ వైపు వెళ్లేలా చూడాలి.
- నాగోల్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఆనంద్‌నగర్ చౌరస్తాకు రాకుండా ఆనంద్‌నగర్ రోడ్డు నంబర్-3 మీదుగా ఫత్తుల్లాగూడ వైపు వెళ్లేలా చర్యలు చేపట్టాలి.
- పనులు పూర్తయ్యే వరకు ఈ మార్గంలో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి.

సూచిక బోర్డుల్లేవ్..

రోడ్డు నిర్మాణ పనుల సందర్భంగా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ట్రాఫిక్ పోలీసులు ఏవిధమైన చర్యలు చేపట్టలేదు. 'రోడ్డు నిర్మాణం జరుగుతోంది.. ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లండి' అనే కనీస సమాచారం వెల్లడించే బోర్డులు కూడా లేకపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పనులు జరుగుతుండగానే, ఆదివారం అక్కడే కూరగాయల సంత ఏర్పాటు చేయడంతో వాహనదారులు నరకం చూశారు. నిర్మాణ పనుల కారణంగా విపరీతంగా దుమ్ము లేస్తుందని, నివారణ చర్యలు చేపట్టాలని దుకాణదారులు కోరుతున్నారు.



కొనసాగుతున్న రోడ్డు పనులు

సమస్య తీవ్రం..

దసరా సెలవుల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తవుతాయని అంతా భావించారు. కానీ క్యూరింగ్ పేరుతో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మంగళవారం నుంచి విద్యాసంస్థలు ప్రారంభం కావడంతో బండ్లగూడ, ఆనంద్ నగర్, మత్తుగూడ ప్రాంతాల్లో రేడియల్ రోడ్డుపై ప్రయాణించేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళలో శివారులో ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల, పలు పాఠశాలలకు చెందిన వందలాది బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. మాములు రోజుల్లోనే ఆనంద్ నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుంటాయి. పనుల కారణంగా సమస్య తీవ్రంగా మారింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట మధ్య

ఎల్బీనగర్: 76759 19030

మలక్‌పేట: 80085 73284

హయత్‌నగర్: 98336 64897

కర్మన్‌ఘాట్: 94400 32872

బండ్లగూడ: 96034 78579

మూసారాంబాగ్: 79933 00559

సైదాబాద్, అక్బర్‌బాగ్, కర్మన్‌ఘాట్ న్యూస్‌టుడే

? సైదాబాద్ పరిధిలో జలమండలి ఆస్మాన్‌గఢ్ సెక్షన్ కార్యాలయం సమీపంలో రేడియంట్ క్యాష్ మేనేజ్‌మెంట్ ఆఫీస్ వద్ద తరచూ మురుగు రోడ్లపై పారుతోంది. తాత్కాలిక మరమ్మతులు కాకుండా, శాశ్వతంగా పరిష్కార చర్యలు చేపట్టాలి. – సురేశ్, సైదాబాద్

✓ సమస్య ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టిలో ఉంది. అధికారుల ఆదేశాల మేరకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడతాం.
– ఫయాజ్ అల్తాఫ్, మేనేజర్, జలమండలి

? దిల్‌కుశ్ వేడుకల మందిరం మీదుగా ఆస్మాన్‌గఢ్ వెళ్లే మార్గంలో అక్బర్‌బాగ్ చౌరస్తాలో రోడ్డు మధ్యలో కుంగిపోయి గుంత ఏర్పడింది. వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.- నరేందర్, అక్బర్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో సిబ్బందితో పరిశీలన చేయించి, తక్షణమే మరమ్మతులు చేపడతాం.– జయంత్, ఉపకమిషనర్, మలక్‌పేట సర్కిల్

? చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ చెరువు తూము వద్ద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలి. పనుల్లో జాప్యం కారణంగా కాలనీకి రాకపోకలు సాగించే క్రమంలో ఇబ్బందులు పడుతున్నాం.
– ప్రవీణ్‌రెడ్డి, బైరామల్‌గూడ

✓ పనుల్లో వేగాన్ని పెంచాలని ఇప్పటికే గుత్తేదారుకు సూచించాం. మరోసారి పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.
–సురేశ్, ఏఈ, చంపాపేట



నాలా.. వ్యర్థాలతో ఇలా..

నాగోల్ మెట్రోస్టేషన్ సమీపంలో ప్రధాన రహదారి వెంబడి నాలా.. వ్యర్థాలు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

అప్రమత్తంగా లేకుంటే..అంతే!



నిత్యం రోడ్డు ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నా, అధికారులు పట్టించుకోవడం లేదు. అధ్వానంగా మారిన జాతీయ రహదారులకూ మరమ్మతులు చేపట్టడం లేదు. వేలాది వాహనాలు రాకపోకలు సాగించే నల్గొండ చౌరస్తా సమీపంలోని అపోలో ఫార్మసీ ఎదురుగా రోడ్డుపై గుంత ఏర్పడింది. వాహనదారులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.
–న్యూస్‌టుడే, అక్బర్‌బాగ్



ఎటెళ్లాలి? ఎవరు చెప్పాలి?

ఉప్పల్ నుంచి నాగోల్ వెళ్లే మార్గంలో సూచిక బోర్డు పూర్తిగా వంగిపోయింది. కొత్తగా అటువైపు వచ్చిన వారు.. ఏ ప్రాంతానికి ఎటు వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి బోర్డును సరిచేయాలని కోరుతున్నారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: కలెక్టర్

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. మలక్‌పేట శాసనసభ్యుడు అహ్మద్ బలాల, ఇతర అధికారులతో కలిసి మంగళవారం చంచల్‌గూడలో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రవీణ్ కుమార్‌తో మాట్లాడి.. విద్యార్థుల హాజరుశాతం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో, సరిపడా గదులు లేక ఒక్కో తరగతి గదిలో రెండు తరగతులు నిర్వహించాల్సి వస్తుందని అధ్యాపకులు కలెక్టర్ తెలియజేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. డిగ్రీ కళాశాల ఆవరణలో పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే బలాల.. కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. ఈఈ షఫీయుల్లా, జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కరీముల్లా, తహసీల్దార్ జయశ్రీ, విద్యాశాఖ కోఆర్డినేటర్ రజిత, దేవుల నాయక్ పాల్గొన్నారు.



డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న అనుదీప్, ఎమ్మెల్యే బలాల

డెస్కులు త్వరగా సరఫరా చేయాలి..

చంచల్‌గూడ: ప్రభుత్వ పాఠశాలలకు అందించే డ్యూయల్ డెస్కులు త్వరగా తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జైలు అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో డ్యూయల్ డెస్కుల తయారీ కేంద్రాన్ని సందర్శించి డెస్కుల తయారీని పరిశీలించారు. రెండు నెలల కిందట ఆర్డర్ ఇచ్చినా.. సరఫరాలో జాప్యానికి కారణాలేంటి? ఇప్పటి వరకు ఎన్ని అందజేశారు? ఇంకా ఎన్ని ఇవ్వాలనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. డ్యూయల్ డెస్కుల తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించి, త్వరగా సరఫరా చేయాలని ఆదేశించారు. నిధులు త్వరగా విడుదల చేయాలని జైలు పర్యవేక్షణాధికారి నవాబు శివకుమార్ గౌడ్.. కలెక్టర్‌ను కోరారు. అంతకు ముందు జైలు పరిసరాలను పరిశీలించారు.

బాలికపై అత్యాచారం.. దోషికి పదేళ్ల కారాగారం



రంగారెడ్డి జిల్లా కోర్టులు, న్యూస్‌టుడే: ప్రేమ పేరిట బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడి.. ఆపై అపహరించి పెళ్లి చేసుకున్న నిందితుడికి న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.15,000 జరిమానా విధించింది. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా సింగరాయకొండ ప్రాంతానికి చెందిన **మండే అనిల్** (22) బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చి వనస్థలిపురం శ్రీనివాసపురం కాలనీలో తాపీ మేస్త్రీగా స్థిరపడ్డాడు. 2019లో ప్రేమ పేరిట ఓ బాలిక(16)ను మభ్యపెట్టి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కొన్నిరోజుల తర్వాత ఆమెను అపహరించి వనస్థలిపురంలోని ఓ ఆలయంలో పెళ్లి చేసుకున్నాడు. బాలిక కుటుంబసభ్యుల ఫిర్యాదుతో వనస్థలిపురం పోలీసులు.. అత్యాచారం, అపహరణ, పోక్సో కేసులు నమోదు చేసి, నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంకే పద్మావతి మంగళవారం తుది తీర్పు వెలువరించారు. బాధితురాలికి రూ.10 లక్షలు పరిహారాన్ని మంజూరుచేశారు. నిందితుడు చెల్లించే జరిమానాను బాధితురాలి వైద్యం, పునరావాసానికి వినియోగించాలని తీర్పులో పేర్కొన్నారు.

మూసీ నిర్వాసితులకు చేయూత

జియాగూడ, న్యూస్‌టుడే: 'డబుల్' ఇళ్లల్లో ఆవాసం పొందుతున్న మూసీ నిర్వాసిత కుటుంబాలకు చెందిన మహిళలు.. స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి సాధికారత సాధించాలని జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి సూచించారు. జియాగూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ అతివలకు మంగళవారం 'స్వయం సహాయక బృందాల ఏర్పాటు- విధి విధానాలు- ప్రయోజనాలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్వాన్ వింగ్ యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ లలితకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్కూల్ రిసోర్స్ పర్సన్స్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు హాజరయ్యారు. మహిళలతో చర్చాగోష్ఠి నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని మహిళలు ఫిర్యాదు చేశారు. చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలని కోరారు.

ఆర్టీసీ ఉద్యోగులను విలీనం చేయాలి

అబిడ్స్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లను అనుమతిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు ముదిరాజ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేసినటు తెలిపారు. ఈ సందర్భంగా హన్మంతు ముదిరాజ్ మాట్లాడుతూ.. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. యూనియన్ నాయకులు బుల్లెట్ పాండు, ఎర్రగడ్డపల్లి కృష్ణ, పాలాది శ్రీనివాస్‌గుప్తా, గనెమోని శ్రీను పాల్గొన్నారు.

అమెజాన్ సంస్థకు మొట్టికాయలు

ఈనాడు, హైదరాబాద్: డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా కమిషన్ జరిమానా విధించింది. బి.మల్లేశ్ ప్రతివాద సంస్థ వేదిక ద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలుచేశారు. చెప్పిన సమయానికి డెలివరీ చేయకపోగా, దానికి బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. ఫిర్యాదును విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9 శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయాలన్నారు. దీంతోపాటు రూ.20వేలు పరిహారం, రూ.10 వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

విజయ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహదీపట్నానికి చెందిన అసిఫ్ ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50 వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12 శాతం వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండెవ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకి విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3గా చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షలో రుజువు కావడంతో కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో మానసిక వేదనకు గురయ్యానని పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు..

ఈనాడు,హైదరాబాద్: అసహజ చికిత్సలతో ఇబ్బందిపెట్టిన కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. రూ.50 వేలు పరిహారం, రూ.10 వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. పహాడీషరీఫ్‌కు చెందిన ఎం.సంధ్య స్లిమ్ ట్రీట్‌మెంట్ కోసం 2022 అక్టోబరులో ప్రతివాద సంస్థను సంప్రదించారు. 20 కేజీల బరువు తగ్గించేందుకు రూ.50వేలు చెల్లించారు. అయితే అసహజ చికిత్సలతో అరోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన కమిషన్ ఈ మేరకు తీర్పు వెలువరించింది.

టీవీఎస్ మోటార్ కంపెనీకి..

ఈనాడు, హైదరాబాద్: తయారీలోపం ఉన్న వాహనం, నాసిరకం విద్యుత్తు ఛార్జర్‌ను విక్రయించిన టీవీఎస్ మోటార్ కంపెనీకి హైదరాబాద్-2 వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. ఫలక్‌నుమాకు చెందిన రమావత్ వీణ ఫిర్యాదును విచారించిన కమిషన్.. ఆమె చెల్లించిన రూ.1,25,331 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేలు పరిహారం ఇవ్వాలని సూచించింది. 45 రోజుల్లో డబ్బు చెల్లించాలని, లేనిచో 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

డెలివరీ సేవల్లో లోపం.. తపాలాశాఖకు..

ఈనాడు, హైదరాబాద్: దుస్తులు డెలివరీ చేయకుండా వినియోగదారుడిని ఇబ్బంది పెట్టిన తపాలాశాఖకు హైదరాబాద్ వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. బషీర్‌బాగ్‌కు చెందిన సుప్రియ గ్రోవర్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. డెలివరీ చేయని దుస్తులకు అయిన మొత్తం రూ.1,01,325, 12 శాతం వడ్డీతో రీఫండ్ చేయడంతో పాటు రూ.20 వేలు పరిహారం, రూ.5 వేలు కేసు ఖర్చులు చెల్లించాలని తపాలాశాఖ, అబిడ్స్ జీపీవోను ఆదేశించింది.

భూగర్భడ్రైనేజీ పైపులైన్లు నిర్మించాలని వినతి



వనస్థలిపురం, న్యూస్‌టుడే: శివారు కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్లు నిర్మించాలని బీఎన్ రెడ్డి నగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం శివారు కాలనీవాసులతో కలిసి జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. శివారు కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభించకపోతే, త్వరలో స్థానికులతో కలిసి నిరాహార దీక్ష చేస్తామన్నారు. నందకిశోర్, చిత్రంజన్, శ్రీశైలం, సత్యనారాయణ, యాదిరెడ్డి, రమేశ్‌కుమార్, రాజు గౌడ్, పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించండి



హయత్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. జాతీయ రహదారిపై సరైన ప్రాంతాల్లో యూటర్న్‌లు లేకపోవడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉదయం, సాయంత్రం రద్దీ సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమించాలని కోరారు.

పేరు మార్పు

నేను, నాగబోయిన భాస్కర్, S/o. నాగబోయిన కృష్ణమూర్తి, జననం: 06/02/1985 ప్లాట్ నెం. 02, ప్రెస్ కాలనీ, గవర్నమెంట్ స్కూల్ దగ్గర, బండ్లగూడ రోడ్, మన్సూరాబాద్, ఎల్.బి.నగర్, కె.వి. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లో నివసిస్తున్నాను, నా పేరును నాగబోయిన భాస్కర్ నుండి నాగబోయిన భాస్కర్ యాదవ్‌గా మార్చాను. అఫిడవిట్ నం. 39AA 689192 తేదీ 29/08/2024, హైదరాబాద్‌లో నోటరీ కె. యాదవరెడ్డి ముందు ప్రమాణం చేశారు.

'మాతృదేవోభవ' నినాదం విస్తృత వ్యాప్తికి చర్యలు

బషీర్‌బాగ్: తల్లిని గౌరవించడం ద్వారానే సమాజాన్ని ప్రేమించొచ్చనే సందేశాన్ని ఇస్తూ కొన్నేళ్లుగా 'మాతృదేవోభవ' నినాదాన్ని విస్తృతం చేసేందుకు కృషిచేస్తున్నామని మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ ఉదయలక్ష్మీలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌ను మంగళవారం కలిసి సంస్థ కార్యక్రమాలను వివరించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు వివరించారు. సత్సంగ్ జాతీయ కార్యదర్శి గోగిరెడ్డి అంజనీదేవి, ఎన్.రాజు, వీబీ నాయక్, అల్లాజీ, నాగేంద్ర, ప్రేరణ పుస్తక రచయిత ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ కొలువుల సందడి

నారాయణగూడ, న్యూస్‌టుడే: అబిడ్స్ స్టాన్లీ బాలికల పాఠశాలలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి పర్యవేక్షణలో డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ కోసం అభ్యర్థులు మంగళవారం ఉదయం తరలొచ్చారు. విద్యాశాఖాధికారులు ఇందుకు అవసరమైన అన్నీ ఏర్పాట్లు చేశారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, మరాఠీ, కన్నడ మాధ్యమ ఉపాధ్యాయులతో పాటు స్కూల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. కౌన్సెలింగ్ జరుగుతున్న తీరును వీడియో చిత్రీకరించారు. టీపీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాంబాబు తదితరులు అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. సుమారు 23 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులిచ్చి, 11వేలపై చిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. డీఏ, పీఆర్సీ, బీమా సమస్యల పరిష్కారంపై రాష్ట్రప్రభుత్వం దృష్టిసారించాలని కోరారు.



బోర్డుపై వివరాలు చూస్తూ..



అబిడ్స్ స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాలలో అభ్యర్థులు

నార్కట్‌పల్లి యువతికి ఫోర్బ్స్ ఇండియా డిజిటల్ స్టార్స్‌లో 86వ స్థానం



బాలివుడ్ హీరోయిన్ దీపికా పదుకొనెతో కొమిరెల్లి ఆకాంక్ష

నార్కట్‌పల్లి గ్రామీణం న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఎం.యడవెల్లికి చెందిన కొమిరెల్లి ఆకాంక్షి ఫోర్బ్స్ ఇండియా డిజిటల్ స్టార్స్ టాప్ 100లో 86వ స్థానం సాధించారు. ఈమె యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో మూడు లక్షల కంటే ఎక్కువ మంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్నారు. మేకప్, ఫ్యాషన్ లైఫ్‌స్టైల్ కంటెంట్ క్రియేటర్. ఈమె కొమిరెల్లి అనంతరెడ్డి, మమత దంపతుల మూడో కుమార్తె. వీరి కుటుంబ సభ్యులంతా గత 25 ఏళ్లుగా హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. 2019లో తనకు ఇష్టమైన మేకప్ రంగంలో వీడియోలు పోస్ట్ చేయడం ప్రారంభించారు. గతంలో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే వంటి వారికి మేకప్ వేశానని, అమెజాన్, మైత్రి, నైకా, లోరిల్ వంటి ప్రముఖ బ్రాండ్‌లతో కలిసి పని చేశానని ఆమె తెలిపారు. ఇటీవల ముంబైలో ఒక ప్రముఖ ప్రాంతంలో గార్నియర్ బ్రాండ్ కోసం బిల్‌బోర్డ్‌లో కనిపించానని, ఫోర్బ్స్ ఇండియాలో అండర్ 30లో స్థానం సాధించడం తన లక్ష్యమని పేర్కొన్నారు.

రైళ్ల పరిశుభ్రత ప్రయాణికుల బాధ్యత

కాచిగూడ: రైళ్లు, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం ప్రయాణికుల బాధ్యతని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ లోకేశ్ విష్ణోయ్ అన్నారు. స్వచ్ఛతా పఖ్వాడా ప్రచార ముగింపు కార్యక్రమంలో భాగంగా మంగళవారం 'తల్లి పేరుతో ఒక మొక్క' కార్యక్రమాన్ని చేపట్టారు. రైల్వే స్టేషన్లు, పరిసరాల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

WANTED
Wanted Primary English, Computer and EVS Teachers immediately Fluency in English is must Karmanghat Area Chaitanya Vidyaniketan.
Ph.8341536014

PHARMACIST VACANCY
@ Dr. RAJASHEKAR REDDY LAPROSCOPIC HOSPITAL.
Chitra Layout, L.B. Nagar
✆ 8121033233, 9533686944

(c) eenadu

చార్మినార్

• చార్మినార్ • కార్వాన్ • నాంపల్లి • గోషామహల్
• చాంద్రాయణగుట్ట • యాకుత్‌పుర • బహదూర్‌పుర



ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం: భారాస

అబిడ్స్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. గోషామహల్ నియోజకవర్గ భారాస నేత ఆనంద్‌కుమార్‌గౌడ్ మంగళవారం కేటీఆర్‌ను కలిసి వైష్ణోదేవి ఆలయం నుంచి తీసుకొచ్చిన శాలువా కప్పి ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలు, మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఇబ్బందులు ఆనంద్‌కుమార్‌గౌడ్ కేటీఆర్‌కు వివరించారు.

కేటీఆర్‌ను సత్కరించి ప్రసాదం అందజేసిన ఆనంద్‌కుమార్‌గౌడ్

'కుడా'లో అక్రమాలపై విచారణ జరిపించండి



బషీర్‌బాగ్‌లో ప్రసంగిస్తున్న శంషాద్ ఖాద్రీ

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: కులీఖుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థ(కుడా)లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని 'కుడా' ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ శంషాద్ ఖాద్రీ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'కుడా'లో అర్హులైన ఉద్యోగులను క్రమబద్ధీకరించడం లేదని, రోస్టర్ పద్ధతిని పాటించడం లేదన్నారు. సుదీర్ఘ కాలంగా తిష్ట వేసిన అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులను వెనక్కి పంపించాలని కోరారు. గత మూడు నెలల నుంచి ఉద్యోగులకు జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

రైతుబజార్‌లో బీన్స్ కిలో రూ.115

మెహిదీపట్నం: (సోమవారం నాటి ధరలు, కిలో రూ.లో) టమాటా 51, వంకాయ 35, బెండకాయ 40, పచ్చిమిర్చి 45, కాకరకాయ 38, బీరకాయ 45, క్యాబేజీ 23, బీన్స్ 115, క్యారెట్ 33, దొండ 28, చిక్కుడుకాయ 55, గోకరకాయ 28, బీట్‌రూట్ 28, క్యాప్సికం 60, ఆలుగడ్డ 36, పొట్లకాయ 18, ఉల్లిగడ్డ 45, చామగడ్డ 40.

అయ్యప్ప మాలధారుల పాదయాత్ర

కేశవగిరి: అయ్యప్ప మాలధారులు మంగళవారం శబరిమలైకు పాదయాత్రగా బయలుదేరారు. బాలాపూర్‌లోని వేణుగోపాల స్వామి ఆలయం నుంచి కోలన్ జగన్‌రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 25 మంది తరలివెళ్లారు.

గంజాయి విక్రయాలపై ఏదీ నిఘా ?

– న్యూస్‌టుడే, మెహిదీపట్నం



నగరంలోకి గంజాయి రవాణా కాకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్రమంగా సరఫరా అవుతున్న గంజాయిని నార్కోటిక్, పోలీసు, ప్రత్యేక బృందాలు స్వాధీనం చేసుకుంటున్నాయి. పెద్దఎత్తున స్వాధీనం చేసుకుంటున్న అధికారులు వీధుల్లో విక్రయించే వారిని మాత్రం అడ్డుకోలేక పోతున్నారు. దీంతో విక్రేతలు మత్తులో జోగుతూ హంగామా చేస్తున్నారు. పోలీసులు అప్పుడప్పుడూ కొందరిని పట్టుకుంటున్నా.. వారికి ఎక్కడి నుంచి గంజాయి సరఫరా అవుతుందో గుర్తించలేక పోతున్నారు. కిలో, అర కిలో వంతున గంజాయిని కొనుగోలు చేస్తున్న కొందరు చిన్న చిన్న ప్యాకెట్లులో దానిని నింపి అధిక ధరకు అమ్ముతున్నారు.

ఎక్కడెక్కడంటే...: ఆసిఫ్‌నగర్‌లోని జిర్రా, మల్లేపల్లిలోని అఫ్జల్‌సాగర్, మాసబ్‌ట్యాంక్, యూసుఫ్‌బాబా దర్గా, మెహిదీపట్నంలోని హుమాయున్‌నగర్, మెహిదీపట్నం రింగురోడ్డు, గుడిమల్కాపూర్ పూలు, కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో గంజాయి వినియోగం అధికంగా ఉంది. గంజాయి మత్తులో ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల హబీబ్‌నగర్ పోలీసులు రాత్రి సమయాల్లో గంజాయి వినియోగిస్తున్న పలువురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. వారికి న్యాయస్థానం జైలు శిక్ష కూడా విధించింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

చాంద్రాయణగుట్ట-8008573324, కార్వాన్-8008573341, నాంపల్లి-8008573338, గోషామహల్-8008573334, యాకుత్‌పుర-8008573307, చార్మినార్-9100581018

– న్యూస్‌టుడే, కార్వాన్, బేగంబజార్, కంచన్‌బాగ్, సుల్తాన్‌బజార్, గోషామహల్

? కార్వాన్ ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్రం, ఆర్యసమాజ్, ఉప్పరబస్తీ ప్రాంతాల్లో తరచూ కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతోంది. – ఆకాశ్, కార్వాన్, ఎన్.నవీన్, ఆర్యసమాజ్.

✓ కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. – గణేశ్యాం, ఏడీఈ, సీతారాంబాగ్

? జియాగూడ, పురానాపూల్, ధూల్‌పేట, బేగంబజార్ తదితర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి పురానాపూల్ గాంధీ విగ్రహం బస్టాపు వద్ద నిరీక్షిస్తున్నారు. ఉదయం, సాయంత్రం తగినన్ని బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. – వినోద్‌కుమార్, పురానాపూల్

✓ అదనపు ట్రిప్పులు నడిపేందుకు కృషి చేస్తాం. – రఘు, మేనేజర్, కాచిగూడ డిపో

? పిసల్‌బండ కూడలి పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు పగటి వేళలో వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతోంది. – మాధవీలత, కంచన్‌బాగ్

✓ క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం చర్యలు తీసుకుంటాం. – సత్యనారాయణరెడ్డి, వీధి దీపాల విభాగం అధికారి, చాంద్రాయణగుట్ట

? గోషామహల్ అలాస్కా జంక్షన్ ప్రధాన రహదారి పాదబాటపై ప్రైవేటు వ్యక్తులు నియంత్రికలు ఏర్పాటు చేసుకోవడం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. – అరుణ్‌కుమార్, గోషామహల్

✓ పాదబాటపై ప్రైవేటు నియంత్రికలకు అనుమతి లేదు. తొలగించేందుకు ఆదేశాలు జారీ చేస్తాం. – నెహ్రూనాయక్, డీఈఈ, బేగంబజార్



? ఇసామియాబజార్ విక్టరీ ప్లేగ్రౌండ్ దారిలో, మహిళా కళాశాల ప్రహరీ ఆనుకొని చెత్త పేరుకుపోతోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – సుధాకర్, ప్రైవేటు ఉద్యోగి, ఇసామియాబజార్

✓ రోజుకు మూడు సార్లు సిబ్బందితో చెత్త శుభ్రం చేయిస్తున్నా.. కొందరు అక్కడ వేస్తున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. – డా.వెంకటరమణ, ఏఎంహెచ్‌వో

భాజపా సభ్యత్వ నమోదు షురూ



సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు ఎస్.సురేందర్‌రెడ్డి

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఉప్పుగూడ డివిజన్‌లోని అరుంధతీ కాలనీలో భాజపా సభ్యత్వ నమోదును భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పాతనగరం అభివృద్ధి చెందక పోవడానికి మజ్లిస్ పార్టీయే కారణమని విమర్శించారు. మతోన్మాద మజ్లిస్‌ను ఎదుర్కొనే శక్తి భాజపాకు మాత్రమే ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు పార్టీలో చేరాలని కోరారు. పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు జాలిగం చిరంజీవి, చాంద్రాయణగుట్ట కన్వీనర్ వందరీశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ కొలువుల సందడి



బోర్డుపై వివరాలు చూస్తూ..



అబిడ్స్ స్టాన్లీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద కౌన్సెలింగ్‌కు హాజరైన అభ్యర్థులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: అబిడ్స్ స్టాన్లీ బాలికల పాఠశాలలో హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి రోహిణి పర్యవేక్షణలో డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ కోసం అభ్యర్థులు పెద్దఎత్తున మంగళవారం ఉదయం చేరుకున్నారు. విద్యాశాఖాధికారులు ఏర్పాట్లు చేశారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, మరాఠీ, కన్నడ మాధ్యమ ఉపాధ్యాయులతో పాటు స్కూల్ అసిస్టెంట్లు హాజరయ్యారు. కౌన్సెలింగ్ జరుగుతున్న తీరును వీడియో చిత్రీకరించారు. టీజీటీఏ ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా అధ్యక్షుడు పీవీ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాంబాబు అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. సుమారు 23 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులిచ్చి, 11 వేలపై చిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. డీఏ, పీఆర్సీ, బీమా తదితర సమస్యలపై సర్కారు దృష్టి సారించాలని కోరారు.

రూ.60వేలు పలికిన దుర్గామాత చీర



కేశవగిరి, న్యూస్‌టుడే: దుర్గామాత చెంత ఉంచి పూజించిన చీర వేలంలో రూ.60 వేల ధర పలికింది. చాంద్రాయణగుట్టలో 'నవ దుర్గ చాంద్రాయణగుట్ట టీం' ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దుర్గామాత ప్రతిమను భారీగా నిమజ్జనానికి తరలించారు. గాంధీవిగ్రహం వద్ద వేదికపై అమ్మవారి చీరను వేలం వేయగా బస్తీకి చెందిన హర్షవర్ధన్(నాని) రూ.60 వేలకు పాడుకున్నారు.

జాయ్ జెమీయా వలలో మరో బాధితుడు

మాధవధార, న్యూస్‌టుడే: హనీట్రాప్ నిందితురాలు కొరుప్రోలు జాయ్ జెమీయా వలలో చిక్కుకొని మరో వ్యక్తి బాధిత ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళితే... హైదరాబాద్‌కు చెందిన బాధితుడు నగరంలో ఒక కంపెనీలో పనిచేసేవాడు. కంపెనీ యజమాని బంధువుగా వచ్చిన జామ్ జెమీయా ప్రాజెక్టు హెడ్‌గా తనను నియమించారని, వర్క్ కోసం ప్రతి రోజు బాధితుడి వద్దకు వచ్చి పరిచయం పెంచుకుంది. బాధితుడి ముఖంపై మత్తు స్ప్రే చల్లి, జ్యూస్‌లో మత్తు మందు ఇచ్చి ఆమెతో సన్నిహితంగా ఉన్నట్లుగా ఫొటోలు తీసింది. అప్పటి నుంచి ప్రతిసారీ వేధింపులకు గురిచేస్తూ, అందినకాడికి దోచుకుంది. నగదు ఇవ్వలేని పక్షంలో ఇద్దరూ కలిసి తీసుకున్న ఫొటోలను అతడి భార్య, బంధువులకు పంపిస్తానని బెదిరించేది. దీంతో ఆమె అడిగినంత నగదును ఇచ్చేవాడు. చివరిగా రూ.3 కోట్లు ఇస్తే పూర్తిగా వదిలేస్తానని చెప్పడంతో, ఆ నగదు సమకూరుస్తానని నమ్మబలికి బంగారం, డబ్బులు, ల్యాప్‌టాప్ తీసుకొని హైదరాబాద్ వెళుతుండగా అది తెలుసుకుని మార్గ మధ్యలో బాధితుడి కారుని ఆపి, అతడి వద్ద ఉన్న వస్తువులన్నీ లాక్కొని కత్తితో చంపేందుకు ఆమె, ఆమె సహచరులు ప్రయత్నించారు. దీంతో వెంటనే వారి నుంచి తప్పించుకొని బాధితుడు హైదరాబాద్ వెళ్లిపోయాడు. ఆమె చేతిలో మోసపోయిన ఎన్ఐఆర్ యువకుడి ఘటన వెలుగులోకి వచ్చి ఆమెను పోలీసులు అరెస్ట్ చేయడంతో, బాధితుడు ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో బాధితుడు నుంచి పోలీసులు వివరాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూసీ నిర్వాసితులకు చేయూత

మహిళలకు స్వయం సహాయక బృందాల ఏర్పాటుపై అవగాహన

జియాగూడ, న్యూస్‌టుడే: 'డబుల్' ఇళ్లల్లో ఆవాసం పొందుతున్న మూసీ నిర్వాసిత కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి సాధికారత సాధించాలని జీహెచ్ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అదనపు కమిషనర్ చంద్రకాంత్‌రెడ్డి సూచించారు. మంగళవారం జియాగూడ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ అతివలకు స్వయం సహాయక బృందాల ఏర్పాటు- విధి విధానాలు- ప్రయోజనాలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్వాన్ వింగ్ యూసీడీ ప్రాజెక్ట్ ఆఫీసర్ లలితకుమారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, మెప్మా రిసోర్స్ పర్సన్స్, స్కూల్ రిసోర్స్ పర్సన్స్, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు. మహిళలతో చర్చాగోష్ఠి నిర్వహించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి కొరత తీవ్రంగా ఉందని, పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని మహిళలు ఫిర్యాదు చేశారు. చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలన్నారు.

పరిసరాల శుభ్రం



కార్వాన్, న్యూస్‌టుడే: కార్వాన్ బల్దియా కార్యాలయంతో పాటు ప్రభుత్వ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. 'పడకేసిన పారిశుద్ధ్యం.. స్వచ్ఛ భారత్ స్ఫూర్తికి విఘాతం' శీర్షికతో మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి జీహెచ్ఎంసీ, ఆరోగ్య శాఖ అధికారులు, కార్పొరేటర్ స్వామియాదవ్ స్పందించారు. కార్మికులు పరిసరాలను శుభ్రం చేశారు. ఖాళీగా ఉన్న పారిశుద్ధ్య పర్యవేక్షకుడి పోస్టు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యాధికారి జి.శ్రీకాంత్, యాదయ్య ఉన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

చార్మినార్‌లో భక్తిశ్రద్ధలతో ఉర్సు

చార్మినార్: చారిత్రక చార్మినార్‌లోని సయ్యద్ గౌసియే ఆజం దస్తగీర్ చిల్లా షరీఫ్ దర్గా ఉర్సులో భాగంగా మంగళవారం రాత్రి జెండా ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అశ్వరథం, ఒంటెలపై సంప్రదాయంగా జెండా ఊరేగింపు కొనసాగింది. ఊరేగింపును కార్పొరేటర్లు సోహెల్‌ఖాద్రీ, మోసిన్ బలాలాతో కలిసి మజ్లిస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్‌పాషాఖాద్రీ ప్రారంభించారు. దర్గా ఇన్‌ఛార్జి సయ్యద్ మేరాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు కల్పించారు.

'మాతృదేవోభవ' నినాదాన్ని వ్యాప్తి చేసేందుకు కృషి



వేణుగోపాల్‌కు కరపత్రం అందజేస్తున్న శ్రీధర్

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: తల్లిని గౌరవించడం ద్వారానే సమాజాన్ని ప్రేమించొచ్చనే సందేశాన్ని ఇస్తూ కొన్నేళ్లుగా 'మాతృదేవోభవ' నినాదాన్ని వ్యాప్తి చేసేందుకు కృషి చేస్తున్నామని మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ ఉదయలక్ష్మీలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌ను కలిసి సంస్థ కార్యక్రమాలను వివరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. మాతృదేవోభవ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు సత్సంగ్‌లు నిర్వహించడంతో పాటు వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు వివరించారు. సత్సంగ్ జాతీయ కార్యదర్శి గోగిరెడ్డి అంజనీదేవి, ఎన్.రాజు, వీబీ నాయక్, అల్లాజీ, నాగేంద్ర, ప్రేరణ పుస్తక రచయిత ప్రభాకర్ పాల్గొన్నారు.

నీరు వృథా చూడు



బషీర్‌బాగ్ పైవంతెన కింద ఎల్బీ స్టేడియం రోడ్డులో మ్యాన్‌హోల్ నుంచి నీరు వృథాగా పోతోంది. మరమ్మతులకు సూచిక ఉంచారు. నీరు నిలిచి వాహనదారులు పాట్లు పడుతున్నారు. పాదచారులు నడకకు వీల్లేకుండా పోయింది.

వీధి దీపాలకు మరమ్మతులు



కేశవగిరి, న్యూస్‌టుడే: చాంద్రాయణగుట్ట దాస్ స్కూలు బస్తీలో వీధిదీపాలు వెలగడం లేదు. వీధుల్లో అంధకారం నెలకొంది. సమస్యను 'ఈనాడు' మేమున్నాం మీకు తోడుకు విన్నవించగా.. డీఈ సత్యనారాయణరెడ్డి స్పందించారు. సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు.

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి: కలెక్టర్

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: విద్యాభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. మలక్‌పేట శాసనసభ్యుడు అహ్మద్ బలాల, ఇతర అధికారులతో కలిసి మంగళవారం చంచల్‌గూడలో నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల భవనాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రవీణ్ కుమార్‌తో మాట్లాడి.. విద్యార్థుల హాజరుశాతం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో, సరిపడా గదులు లేక ఒక్కో తరగతి గదిలో రెండు తరగతులు నిర్వహించాల్సి వస్తుందని అధ్యాపకులు కలెక్టర్ తెలియజేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. డిగ్రీ కళాశాల ఆవరణలో పాఠశాల భవన నిర్మాణాలు చేపట్టాలని ఎమ్మెల్యే బలాల.. కలెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. ఈఈ షఫీయుల్లా, జిల్లా పౌరసంబంధాల శాఖ అధికారి కరీముల్లా, తహసీల్దార్ జయశ్రీ, విద్యాశాఖ కోఆర్డినేటర్ రజిత, దేవుల నాయక్ పాల్గొన్నారు.

డెస్కులు త్వరగా సరఫరా చేయాలి: ప్రభుత్వ పాఠశాలలకు అందించే డ్యూయల్ డెస్కులు త్వరగా తయారు చేసి ఇవ్వాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జైలు అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో డ్యూయల్ డెస్కుల తయారీ కేంద్రాన్ని సందర్శించి డెస్కుల తయారీని పరిశీలించారు.

హత్య కేసులో ముగ్గురి అరెస్టు



సీఐ మహేశ్‌గౌడ్, డీఐ మహేందర్‌తో కలిసి వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

ధూల్‌పేట, న్యూస్‌టుడే: హత్య కేసులో ముగ్గురు నిందితులను మంగళ్‌హాట్ పోలీసులు అరెస్టు చేశారు. సీఐ మహేశ్‌గౌడ్, డీఐ మహేందర్‌తో కలిసి మంగళవారం సాయంత్రం మంగళ్‌హాట్ ఠాణాలో గోషామహల్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. లోయర్ ధూల్‌పేట బడీగల్లీ లాలా తాలీమ్ ప్రాంతానికి చెందిన దుర్గేశ్‌సింగ్‌కు సమీప బంధువులైన ఠాకూర్ భజరంగ్‌సింగ్, తుల్జారామ్‌సింగ్, సత్యనారాయణ్‌సింగ్‌ల మధ్య భూ వివాదం కొనసాగుతోంది. దుర్గేశ్‌సింగ్‌ను హతమార్చాలని ముగ్గురు నిర్ణయించుకొని ఈ నెల 13న అర్ధరాత్రి అతని ఇంటిపై దాడి చేసి హత్య చేశారు. మృతుడి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ముగ్గుర్ని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్‌కు తరలిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్మశానవాటికల్లో ప్రగతి పనులు చేపట్టండి



చాంద్రాయణగుట్ట: దీపావళి పండగ సమీపిస్తున్నందున పాతనగరంలోని హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధి, మరమ్మతులు చేపట్టాలని భాజపా భాగ్యనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడి మహేందర్, నేతలు నిరంజన్ యాదవ్, మహేశ్, విజయ్‌కుమార్, శ్రీనివాస్, సుబోధ్ తదితరులు జోనల్ కమిషనర్ వెంకన్నను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. పండగ రోజు పూర్వీకుల సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ అని పేర్కొన్నారు. చాంద్రాయణగుట్ట, నల్లవాగు, లలితాబాగ్ తదితర ప్రాంతాలలోని హిందూ శ్మశానవాటికలను శుభ్రం చేయించడంతో పాటు అభివృద్ధి, మరమ్మతు పనులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

విజయ డయాగ్నొస్టిక్స్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహిదీపట్నానికి చెందిన అసిఫ్‌ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండె వ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకిలోని విజయ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. అయితే నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3 ఉన్నట్టు చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షలో రుజువు కావడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

టీవీఎస్ మోటార్ కంపెనీకి..

ఈనాడు, హైదరాబాద్: తయారీ లోపం ఉన్న వాహనం, నాసిరకం విద్యుత్తు ఛార్జర్‌ను విక్రయించడంతో పాటు సేవాలోపానికి పాల్పడిన టీవీఎస్ మోటార్ కంపెనీకి హైదరాబాద్-2 వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. ఫలక్‌నుమాకు చెందిన రమావత్ వీణ ఫిర్యాదును విచారించిన కమిషన్..ఆమె చెల్లించిన రూ.1,25,331 రీఫండ్ చేయడంతో పాటు రూ.25 వేలు పరిహారం చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది. 45 రోజుల్లో ఈ మొత్తం డబ్బు చెల్లించాలని లేనిపక్షంలో 12శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

డెలివరీ సేవల్లో లోపం.. తపాలాశాఖకు..

ఈనాడు, హైదరాబాద్: దుస్తుల డెలివరీ చేయకుండా ఇబ్బందిపెట్టిన తపాలాశాఖకు హైదరాబాద్ వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. బషీర్‌బాగ్‌కు చెందిన సుప్రియ గ్రోవర్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. డెలివరీ చేయని దుస్తులకు అయిన మొత్తం రూ.1,01,325, 12శాతం వడ్డీతో రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు చెల్లించాలని తపాలాశాఖ, అబిడ్స్ జీపీవోను ఆదేశించింది.

ఇన్‌స్టాలో వీడియోలకు లైక్‌లు కొట్టాలని..

రూ.20.35 లక్షల స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: నమ్మించి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్‌కాల్ చేసి ఓ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతున్నామని చెప్పాడు. ఇన్‌స్టాగ్రామ్ వీడియోలపై అవగాహన పెంచడంతో పాటు క్లిక్ థ్రూ రేట్‌ను పెంచడంలో తమ కంపెనీ ప్రత్యేకత అన్నాడు. చేయాల్సిందల్లా వీడియోలను లైక్ చేయాలని.. స్క్రీన్‌షాట్‌లను తీసి, తమకు పంపితే చాలు ఒక్కో లైక్‌కు రూ.150 చొప్పున సంపాదించే అవకాశం ఉందన్నాడు. నమ్మిన బాధితుడు అవతలి వ్యక్తి చెప్పినట్లు క్రిప్టో కరెన్సీలో బాధితుడు పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేశాడు. చివరకు బాధితుడికి వెబ్‌సైట్ లింక్ పంపించారు. అందులో బాధితుడు పెట్టిన రూ.20.35 లక్షలకు పెద్ద ఎత్తున లాభం వచ్చినట్లు కనిపిస్తోంది. కానీ ఉపసంహరించుకునే అవకాశం లేకుండా చేశారు. మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

ఆరునెలల చిన్నారికి ప్రాణం పోశారు

మెహిదీపట్నం: మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న నగరానికి చెందిన ఆరు నెలల చిన్నారికి అత్తాపూర్‌లోని అంకుర ఆసుపత్రి వైద్యులు ప్రాణం పోశారు. బాలుడు బరువు పెరగకపోవడం, సరిగా శ్వాస తీసుకోకపోవడం, పొటాషియం తక్కువ స్థాయిలో ఉండడం, ఆమ్ల శాతం పెరగడంలాంటి సమస్యలను వైద్యులు గుర్తించారు. ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డా.ఖలీల్‌ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్పించి వెంటిలేటర్‌పై వైద్యం అందించారు. సమగ్ర పరీక్షల అనంతరం చిన్నారి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్ అనే రుగ్మతతో బాధపడుతున్నట్లు తేలింది. నెఫ్రాలజిస్ట్ డా.రవిదీప్ ఆధ్వర్యంలో పెరిటోనియల్ డయాలసిస్ ప్రక్రియ చేపట్టి విజయవంతంగా చికిత్స పూర్తి చేశారు. చిన్నారి పూర్తిగా కోలుకోవడంతో దవాఖానా నుంచి డిశ్ఛార్జి చేశామని మెడికల్ డైరెక్టర్ డా.కృష్ణప్రసాద్ తెలిపారు.

కందికల్‌లో అబ్దుల్ కలాంకు నివాళి

చాంద్రాయణగుట్ట: మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలాం జయంతిని ఎస్సీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం కందికల్ భట్‌జీనగర్‌లో నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు పులికంటి నరేష్ అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆర్టీసీ సిబ్బందికి సన్మానం

చాంద్రాయణగుట్ట: అత్యధిక ఎర్నింగ్స్ సాధించిన సిబ్బందిని ఫలక్‌నుమా డిపో మేనేజర్ ఎన్.రమేశ్ మంగళవారం సన్మానించి, అభినందించారు. డిపోలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోచ ఆయన మాట్లాడుతూ.. సంస్థను లాభాల బాట పట్టించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. సిబ్బంది ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అత్యధిక ఈపీకె సాధించిన సిబ్బందిని సన్మానించారు.

దసరా ముగిసె.. చెత్త మిగిలె



గుడిమల్కాపూర్ పూల మార్కెట్‌లో..

– న్యూస్‌టుడే, బేగంబజార్

పాతనగరంలోని వివిధ నియోజకవర్గాలో చాలా ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయింది. పూల, కూరగాయలు, మాంసం మార్కెట్లతో పాటు నిత్యం రూ.కోట్ల వ్యాపార లావాదేవీలతో వ్యాపార, వాణిజ్య కేంద్రంగా పేరొందిన బేగంబజార్ పరిసర ప్రాంతాల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. పండగ సందర్భంగా చెత్త కుప్పలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. భగవాన్‌గంజ్, మొఘల్‌రంబస్తీ, ఫీల్‌ఖానా, పన్నగజ్జీ క్యాంపు తదితర ప్రాంతాల్లో మురికివాడ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకపోవడంతో పారిశుద్ధ్య పర్యవేక్షకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఇరుకు.. రోడ్లపైకి వ్యర్థాలు

బేగంబజార్ రామ్‌నాథ్ ఆశ్రమం, జుమ్మేరాత్‌బజార్ పోలీసు అవుట్ పోస్ట్, బేగంబజార్ చేపల మార్కెట్లు, జాంబాగ్, పూసల బస్తీ తదితర ప్రాంతాల్లో రోడ్లపై చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. అసలే ఇరుకైన రోడ్లు.. ఆపై సగానికిపైగా వ్యర్థాలు పేరుకుపోవడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. బల్దియా, ట్రాఫిక్, పోలీసుల మధ్య సమన్వయం కొరవడడంతో సమస్య మరింత జఠిలమవుతోందని పలువురు వాపోతున్నారు.



గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్ నుంచి హీరానగర్ వెళ్లే దారిలో..

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

మెహిదీపట్నం: మూసీలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని లంగర్‌హౌస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం. . బాపూఘాట్ వద్ద మూసీ ఒడ్డున ఓ వ్యక్తి పడి ఉన్నట్లు మంగళవారం ఉదయం 5గంటలకు పోలీసులకు సమాచారం అందింది. వారు అక్కడికి చేరుకొని గుర్తు తెలియని వ్యక్తి(55)ని నదిలోంచి బయటికి తీశారు. అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

నైపుణ్య రంగాలపై యువత దృష్టి సారించాలి: ప్రకాష్‌గౌడ్


జ్యోతి వెలిగిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

శంషాబాద్, న్యూస్‌టుడే: యువత ఉపాధి కోసం నైపుణ్య రంగాలపై దృష్టి సారించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శంషాబాద్ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాలు, కార్పొరేట్ సంస్థల్లో ఉపాధి దొరకలేదని విలువైన సమయాన్ని వృథా చేయొద్దని ఎమ్మెల్యే సూచించారు. యువత నైపుణ్య రంగాల్లో శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శంషాబాద్ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కాసుల వెంకటేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సయ్యద్ షఫీక్, ప్రధాన కార్యదర్శి బి.మహేందర్‌లను అభినందించారు.

రాజేంద్రనగర్

•రాజేంద్రనగర్ •షాద్‌నగర్ •చేవెళ్ల

ఇబ్రహీంబాగ్ విద్యుత్ డీఈగా రమేష్‌చంద్ర

నార్సింగి, న్యూస్‌టుడే: ఇబ్రహీంబాగ్ విద్యుత్ డివిజనల్ ఇంజినీరుగా ఎం.రమేష్‌చంద్ర మంగళవారం నార్సింగిలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ డీఈగా బాధ్యతలు నిర్వహించిన శివశంకర్ రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ డీఈ(టెక్నికల్)గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌చంద్ర మాట్లాడుతూ.. అధికారులు, సిబ్బంది, నాయకుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి కృషి చేస్తానన్నారు. ఏడీఈలు అంజిధర్, రాజేష్, ఏఈలు నరేందర్, జానీ మోహినుద్దీన్, దుర్గాప్రసాద్, సంతోష్, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.భాస్కర్‌రెడ్డిలు నూతన డీఈకి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


బాధ్యతలు స్వీకరిస్తున్న రమేష్‌చంద్ర

సంక్షిప్త సమాచారం

దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన నేడు

షాద్‌నగర్, న్యూస్‌టుడే: షాద్‌నగర్‌లోని శివమారుతి అయ్యప్ప గీతామందిరంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్ ఆంజనేయులు, రెటికల్ నందీశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమయ్యే పూజాకార్యక్రమాలకు భక్తులు పెద్దఎత్తున హాజరు కావాలని కోరారు.

సమీకృత గురుకులం నిర్మాణ భూమి పరిశీలన

కొందుర్గు: మండల కేంద్రానికి మంజూరైన సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణ స్థలాన్ని మంగళవారం తహసీల్దార్ రమేశ్ కుమార్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. భూమి కొలతను త్వరలో చేపట్టి హద్దులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, అంజిరెడ్డి, ఎస్సై కృష్ణయ్య పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రకటన

చేవెళ్ల: చేవెళ్లలోని బాలాజీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయశాఖ ప్రకటన విడుదల చేసినట్లు చేవెళ్ల ఈవో నరేందర్ తెలిపారు. ఆసక్తి గల వారు 20 రోజుల్లోపు దేవాదాయశాఖ సహాయ కమిషనర్, రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఉర్సు ఉత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

షాద్‌నగర్ పట్టణం, న్యూస్‌టుడే: ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట పరిధిలోని హజ్రత్ పీర్ గయబ్‌షా దర్గాలో 21 నుంచి ప్రారంభించనున్న ఉర్సు ఉత్సవాలకు సంబంధించి గోడపత్రికను మంగళవారం దర్గా వద్ద ఆవిష్కరించారు. ఏడు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ దర్గాలో 175వ ఉర్సు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సయ్యద్ సాధిక్ తెలిపారు. కార్యక్రమంలో ఖాజా పాష, ఖాదర్‌ఘోరి, అబ్బాస్‌ఖాద్రి, చంద్రయ్య, జహంగీర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి

చేవెళ్ల, న్యూస్‌టుడే: రైతులు తమ పశువులకు విధిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని చేవెళ్ల మండల పశువైద్యాధికారి డా.శిరీష సూచించారు. మంగళవారం పల్గుట్టలో టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. వచ్చే నెల 14 వరకు పశువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అక్రమ నిర్మాణాలపై ఆస్తిపన్ను పంజా

అనుమతి లేకుంటే వంద శాతం జరిమానా ● క్షేత్రస్థాయిలో అధికారుల సర్వే

- సర్కిల్లో మొత్తం డివిజన్లు: 5 (రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్‌దేవ్‌పల్లి, శాస్త్రీపురం, సులేమాన్‌నగర్)
- ఆస్తిపన్ను వసూలు చేసే భవనాలు: 78 వేలు
- అనుమతులు లేకుండా నిర్మించినవి: 2010
- అనుమతులు లేకుండా నిర్మించినవి: 2010
- అనుమతుల తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినవి: 15నుంచి 25 వేలు (అధికారుల అంచనా)
- ప్రస్తుతం ఆస్తిపన్ను రెట్టింపు చేసినవి: 1010



రాజేంద్రనగర్, న్యూస్‌టుడే: అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు ఆస్తిపన్ను పంజా విసురుతున్నారు. నెలరోజులుగా సర్కిల్ పరిధిలో ఆస్తిపన్ను మదింపుపై బిల్‌కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించారు. జీహెచ్‌ఎంసీ ప్రస్తుతం నిధుల లేమితో కొట్టుమిట్టాడుతోంది. గ్రేటర్ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సైతం బిల్లులు చెల్లించలేని స్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో ఆదాయ మార్గాలపై దృష్టిసారించిన జీహెచ్‌ఎంసీ ఆస్తి పన్ను మదింపుపై భారీ కసరత్తు చేపట్టింది.

విద్యుత్ బిల్లుల ఆధారంగా.. సర్కిల్ పరిధిలో భారీ భవనాలుండగా ఆస్తిపన్నులో పక్క పక్క భవనాల మధ్యే వ్యత్యాసం నెలకొంది. ఉదాహరణకు మూడంతస్తుల భవనానికి ఓ చోట రూ.5 వేల ఇంటి పన్నుంటే మరోచోట రూ.15 వేలు, అంతకంటే ఎక్కువ పన్నున్న పరిస్థితి ఉంది. అధికారులు ప్రధానంగా ఇలాంటి వాటిపై దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో ఆయా భవనాలకు సంబంధించి ఆస్తి పన్ను సరిచేసే క్రమంలో ఆయా భవనాల నిర్మాణ అనుమతులను పరిశీలిస్తున్నారు. అనుమతి లేకుంటే వారికి పన్నుతోపాటు వందశాతం జరిమానా విధిస్తున్నారు. ఎప్పుడో నిర్మించిన భవనాలకు ఇప్పుడు ఎలా జరిమానా విధిస్తారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యుత్ శాఖ నుంచి బిల్లులు సేకరించిన జీహెచ్‌ఎంసీ అధికారులు వాణిజ్య విద్యుత్ కనెక్షన్లున్న భవనాలను పరిశీలిస్తున్నారు. విద్యుత్ కనెక్షన్ వాణిజ్యపరమైతే ఆస్తిపన్ను కూడా వాణిజ్యపరంగా ఉండాలన్నది అధికారుల వాదన. గతంలో ఇలాంటి వాటికి బిల్ కలెక్టర్లు ఎంతోకొంత పుచ్చుకొని సాధారణ ఇంటి పన్ను వేశారు. ప్రస్తుతం అలాంటి వాటికి విద్యుత్ బిల్లుల ఆధారంగా సరిచేయాలని బిల్‌కలెక్టర్లకు ఆదేశించారు.

బీఆర్ఎస్‌పై ఆరా? అనుమతి లేని భవనాలకు క్రమబద్ధీకరించుకోవడానికి గత ప్రభుత్వ హయాంలో 2015 నవంబరులో బీఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దీంతో సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించినవారు, అనుమతులున్నా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వారు భారీగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ అప్పట్లో ఫోరంఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేయడంతో సంబంధిత అర్జీలను పరిశీలించకుండా పక్కన పెట్టారు. కొంతకాలంగా అక్రమ నిర్మాణాలకు అధికారులు పన్ను శాతంతో పాటు వందశాతం జరిమానా విధిస్తుండటంతో ఆ భవనాల యజమానులు బీఆర్ఎస్ గురించి సర్కిల్ కార్యాలయంలో ఆరా తీస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

రాజేంద్రనగర్:	8008573330
శంకర్‌పల్లి :	8008573266
షాద్‌నగర్:	8008573907
శంషాబాద్:	9963096353

రాజేంద్రనగర్, నందిగామ, కేశంపేట, కొందుర్గు, చేవెళ్ల, న్యూస్‌టుడే

? అత్తాపూర్ డివిజన్ ముష్కమహల్ హుడాకాలనీలోని ఎంఐజీ ఇళ్ల వద్ద రెండు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. –నాగేశ్వర్‌రావు, హుడాకాలనీ

✓ విద్యుత్ దీపాల మరమ్మతులు వెంటవెంటనే చేస్తున్నాం. కొత్తవి ఏర్పాటు చేయడానికి సమయం పడుతోంది. హుడాకాలనీలో సమస్య పరిష్కరించేలా సంబంధిత విద్యుత్ సిబ్బందిని ఆదేశిస్తా
–రవికుమార్, ఉపకమిషనర్, రాజేంద్రనగర్ సర్కిల్

? ఇటీవల వర్షాలకు నందిగామ పాత జాతీయ రహదారి నుంచి వీర్లపల్లికి వెళ్లే రహదారి వాగు వద్ద కోతకు గురై నీరు ప్రవహిస్తోంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –యాదయ్య, మామిడిపల్లి.

✓ ఆ వాగు వద్ద వంతెన నిర్మించేందుకు ఇదివరకే ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చాం. మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.
–హేమంత్, పంచాయతీరాజ్ ఏఈ, నందిగామ

? చింతకుంటపల్లి నుంచి వేములనర్వ, కొండారెడ్డిపల్లి వెళ్లే రహదారులు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. చాలా కాలంగా మరమ్మతులు లేవు. –అనెమోని మల్లేశ్, చింతకుంటపల్లి

✓ వేములనర్వ నుంచి చింతకుంటపల్లి ద్వారా కొండారెడ్డిపల్లి రహదారి అభివృద్ధికి రూ.2.50 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.
–నర్సింగ్‌రావు, పీఆర్ ఏఈ, కేశంపేట

? మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. కొట్టాల్లోని మేకలు, లేగదూడలను కరిచి తింటున్నాయి. –మల్లయ్య, కొందుర్గు

✓ వీధి కుక్కలపై సర్వే చేపట్టి వాటికి జనన నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహిస్తాం. –వెంకటేశ్, పశువైద్యాధికారి, కొందుర్గు

? చేవెళ్లలోని పల్లె ప్రకృతి వనం సమీపంలో రాత్రి వేళల్లో యువకులు మద్యం, సిగరెట్లు తాగుతూ కనిపిస్తున్నారు. అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. –శ్రీనివాస్, చేవెళ్ల

✓ పోలీసు సిబ్బందితో గస్తీ నిర్వహిస్తాం. ఇలాంటి ఘటనలు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురండి. –భూపాల్ శ్రీధర్, ఇన్‌స్పెక్టర్

సిద్ధాపూర్ భూములపై విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు

కొత్తూరు, న్యూస్‌టుడే: రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్ధాపూర్ పారిశ్రామిక పార్కు భూసేకరణ పరిహారం పంపిణీ అక్రమాలపై విచారణ చేపట్టాలని తెలంగాణ విజిలెన్స్ కమిషన్‌కు షాద్‌నగర్ ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వీర్లపల్లి శంకర్ మంగళవారం విజిలెన్స్ కమిషనర్ ఎంజీ గోపాల్‌ను కలిశారు. 250 మంది రైతుల నుంచి 240.16 ఎకరాల భూమి సేకరించి వారి ఖాతాల్లో పరిహారం సొమ్ము జమచేసినట్లు పేర్కొన్నారని, భూ రికార్డుల్లో పేర్లు లేకున్నా, విస్తీర్ణం తక్కువగా ఉన్నా కొందరు అధికంగా పరిహారం పొందారని ఆరోపించారు. దీనిపై లోతైన దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కమిషనర్‌ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే న్యూస్‌టుడేతో మాట్లాడుతూ.. నాటి ప్రభుత్వ పెద్దల ప్రోత్సాహంతోనే స్థానిక మాజీ ప్రజా ప్రతినిధి ఒకరు అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. పరిహారం సొమ్మును కక్కించి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాడతానని తెలిపారు.


విజిలెన్స్ కమిషనర్ ఎంజి.గోపాల్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నోటీసులకు స్పందన కరవు..

ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే వీర్లపల్లి శంకర్ భూసేకరణ, పరిహారం పంపిణీ అవకతవకలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. మంత్రి ఆదేశాలతో రెవెన్యూ అధికారులు సుమారు 80 మంది రైతులకు ఆగస్టు 14న తాకీదులు జారీ చేశారు. పరిహారం పొందిన భూముల దస్త్రాలను మూడు రోజుల్లో షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో అందజేయాలని అందులో పేర్కొన్నారు. ఇది జరిగి 2 నెలలవుతున్నా కొందరే తమ వద్ద ఉన్న రికార్డులను అందజేశారు. సుమారు 56 మంది వద్ద ఎలాంటి కాగితాలు లేవని అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

రహదారుల మరమ్మతులకు భారాస నాయకుల వినతి


వి.పి.గౌతంకు వినతిపత్రం ఇస్తున్న సీతారాం తదితరులు

మణికొండ, న్యూస్‌టుడే: మణికొండ మున్సిపల్ పరిధిలో అధ్వానంగా మారిన రహదారులకు త్వరితగతిన మరమ్మతులు చేసేలా కిందిస్థాయి అధికారులను ఆదేశించాలని పురపాలకశాఖ పరిపాలన సంచాలకుడు వి.పి.గౌతంను భారాస నాయకులు కోరారు. ఈ మేరకు మణికొండ భారాస అధ్యక్షుడు సీతారాం దూళిపాళ పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ఆయనకు వినతిపత్రం అందజేశారు. నెక్నాంపూర్, నెమలినగర్, పుప్పాలగూడ, వెంకటేశ్వరకాలనీ, బాపుహిల్స్‌కాలనీ, పంచవటికాలనీల్లో చాలా కాలంగా రహదారులు గుంతలమయమై రాళ్లు తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారన్నారు. అలాగే ఈ ప్రాంతాల్లో వీధిదీపాలు కూడా వెలగకపోవడంతో రాత్రి వేళల్లో పూర్తిగా చీకట్లు అలుముకుంటున్నాయన్నారు. వి.పి.గౌతం సమస్యల పరిష్కారానికి కిందిస్థాయి అధికారులను అప్రమత్తం చేస్తానని హామీ ఇచ్చారని భారాస నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ధనరాజ్, లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రవీణ్‌కుమార్, కీర్తిలతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యవిద్యార్థికి ఎన్ఆర్ఐ చేయూత


కేటీఆర్ సమక్షంలో విద్యార్థికి చెక్కును అందజేస్తున్న ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాస్ తల్లి అమృతమ్మ

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ఆర్థికంగా వెనకబడిన వైద్య విద్యార్థి మేఘన విద్యాభివృద్ధికి ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాస్ సాయం అందించడానికి ముందుకువచ్చారు. షాద్‌నగర్‌కు చెందిన బైరమోని మంజుల, రమేష్ దంపతులు స్థానికంగా టిఫిన్ సెంటర్‌ను నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వారి కుమార్తె మేఘన నీట్‌లో అత్యున్నత ర్యాంకు సాధించి మహేశ్వరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో సీటు సాధించింది. ఆమెకు వైద్య విద్య పూర్తి చేయడానికి ఆర్థిక సమస్యలు తలెత్తడంతో విషయాన్ని కౌన్సిలర్ బచ్చలి నర్సింహులు ఎన్ఆర్ఐ పొట్టి శ్రీనివాస్‌కు ఆయన తల్లి అమృతమ్మ ద్వారా తెలియజేశారు. స్పందించిన ఆయన రూ.40 వేల చెక్కును కేటీఆర్ ద్వారా అందించడానికి ముందుకు వచ్చారు. దీంతో మంగళవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సమక్షంలో మంజుల, రమేష్, మేఘనలకు అమృతమ్మ చెక్కును అందజేశారు. విద్యార్థి వైద్య విద్య పూర్తయ్యేవరకు అవసరమయ్యే ఆర్థిక సాయం అందిస్తానని ఈ సందర్భంగా పొట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పురపాలిక ఛైర్మన్ కొందూటి నరేందర్, భారాస నాయకులు బచ్చలి నర్సింహ, శేఖర్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

యువకుల ఫీట్లు.. ఇతరులకు పాట్లు



రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ నుంచి ఆరాంఘర్ వచ్చే దారిలో ఉప్పర్‌పల్లి వద్ద సోమవారం రాత్రి కొందరు యువకులు ద్విచక్ర వాహనాలపై ఇష్టానుసారంగా ఫీట్లు చేస్తూ ఇతరులకు ఇబ్బందులు సృష్టించారు. ఉప్పర్‌పల్లి నుంచి డెయిరీఫాం చౌరస్తా వచ్చే దారిలో నిత్యం రాత్రి వేళల్లో తరచూ ఇలాంటి విన్యాసాలు చేస్తూ పులువురు యువకులు వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, రాజేంద్రనగర్

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం


దర్గాఖలీజ్‌ఖాన్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


షాద్‌నగర్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో..

బండ్లగూడజాగీర్, షాద్‌నగర్ న్యూటౌన్, కాటేదాన్, న్యూస్‌టుడే: ఆర్థిక సమస్యలు ఎదురైనా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించడంతో పాటు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి సేవలు అందించిన భారతరత్న డా.ఏపీజే అబ్దుల్‌కలాం జీవితం అందరికీ ఆదర్శమని పలువురు అన్నారు. యువత, విద్యార్థులపై కలాంకు అపారమైన నమ్మకం ఉండేదని ఆయన ఆశయాలను సాధించడానికి విద్యార్థులు కృషి చేయాలని కోరారు. కలాం జయంతిని పురస్కరించుకుని మంగళవారం పలుచోట్ల ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బండ్లగూడజాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గాఖలీజ్‌ఖాన్, హైదర్షాకోట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు మలాకీ రత్నం, టింకురెడ్డి తదితరులు పాల్గొన్నారు. షాద్‌నగర్‌లోని వివేకానంద డిగ్రీ కళాశాలలో చేపట్టిన కార్యక్రమంలో శ్రీవర్ధన్‌రెడ్డి, విజయ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, మైలార్‌దేవుపల్లి డివిజన్ బుద్వేల్ శ్రీరామనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కుమారస్వామి, రమేష్‌రెడ్డి, జగదీష్, శ్రీనివాస్, చిరంజీవి గౌడ్, కిషోర్, అనిల్, రవి పాల్గొన్నారు.

రాడార్ కేంద్రం ఏర్పాటు మానుకోవాలి

మొయినాబాద్, న్యూస్‌టుడే: వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న భారత నౌకాదళానికి సంబంధించిన 'వెరీ లోఫ్రీక్వెన్సీ' (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్(రాడార్ కేంద్రం)ను వెంటనే నిలిపివేయాలని భారాస నాయకులు కొంపల్లి అనంత రెడ్డి, కొత్త నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మొయినాబాద్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూర్ఖంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఆహ్లాదకరంగా ఉన్న ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చే కుటిల ప్రయత్నాలు చేస్తున్నాయని మండిపడ్డారు. సమావేశంలో మాణిక్‌రెడ్డి, రవూఫ్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, భాస్కర్, పరమేష్, నరసింహగౌడ్, హరిశంకర్, శ్రీహరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


మాట్లాడుతున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు ప్రేమ్‌సాగర్

కొందుర్గు, న్యూస్‌టుడే: విద్యను ఎవరూ దోచుకోలేరని, అది విద్యార్థుల అపూర్వ సంపదని టీఎస్‌యూటీఎఫ్ నాయకుడు ప్రేమ్‌సాగర్ అన్నారు. 2018-24 విద్యా సంవత్సరాల్లో చెరుకుపల్లి ప్రాథమిక పాఠశాలలో చదివి గురుకులాలకు ఎంపికైన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం హెచ్‌ఎం శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులందరు ఉన్నత చదువులు చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని హెచ్‌ఎం సూచించారు. కార్యక్రమంలో లావణ్య, యాదయ్య, చెన్నయ్య, లక్ష్మి, నర్సింహులు, రాజు, బస్వరాజ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

కేంద్ర నిధులతోనే పల్లెల్లో అభివృద్ధి: భాజపా


హైతాబాద్‌లో సభ్యత్వం అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

కేశంపేట, కొందుర్గు, షాబాద్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతోనే పల్లెలో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని భాజపా నాయకులు అన్నారు. ప్రధాని మోదీ పాలనకు ఆకర్షితులైన ప్రజలు స్వచ్ఛందంగా భాజపాలో చేరుతున్నారున్నారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు అందె బాబయ్య ఆధ్వర్యంలో కేశంపేటలో, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల్‌చారి ఆధ్వర్యంలో కొందుర్గు మండలంలోని పలు గ్రామాల్లో, పార్టీ జిల్లా అధికారప్రతినిధి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో షాబాద్ మండలం హైతాబాద్‌లో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఆయా చోట్ల నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యధిక సభ్యులు కలిగిన పార్టీగా భాజపా అవతరించిందన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమం: ఎస్ఎఫ్ఐ

షాద్‌నగర్ న్యూటౌన్, న్యూస్‌టుడే: ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇస్తున్న పార్టీలు అధికారంలోకి వచ్చాక వాటిని మరిచిపోతున్నారన్నారు. గత ప్రభుత్వంతో పాటు ఈ ప్రభుత్వం సైతం డిగ్రీ విద్యార్థుల ఉపకారవేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. డిగ్రీ పూర్తయినా సర్టిఫికెట్లను కళాశాలల యాజమాన్యాలు ఇవ్వకపోవడంతో ఉన్నత చదువులు చదవలేక, ఉద్యోగాలలో చేరలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు.

తీగలు తెంచారు.. ఇబ్బందులు పెట్టారు





రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌గూడలో సోమవారం రాత్రి దుర్గామాత విగ్రహాల నిమజ్జనం జరిగింది. ఈ క్రమంలో మండపాల నిర్వాహకులు ఊరేగింపు సమయంలో అడ్డుగా ఉన్న ఇంటర్‌నెట్, కేబుల్, విద్యుత్ తీగలను ఇష్టానుసారంగా తొలగించారు. దీంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. ఊరేగింపు సమయంలో సంబంధిత విద్యుత్ అధికారులు వెంట ఉండి కరెంటు తీగలను తొలగిస్తూ ఊరేగింపు సజావుగా సాగేలా చూడాలి. అనంతరం వెంటనే వాటిని పునరుద్ధరించి సమస్య పరిష్కరించాలి. కానీ అధికారులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తప్పలేదని స్థానికులు వాపోయారు. మంగళవారం మధ్యాహ్నానికి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని అధికారులు తెలిపారు.

–న్యూస్‌టుడే, రాజేంద్రనగర్

హోటల్ యజమానిని బెదిరించిన వ్యక్తి రిమాండ్

క్రైమ్ కార్నర్

చేవెళ్ల గ్రామీణం, న్యూస్‌టుడే: హోటల్ యజమానిని బెదిరించిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి వివరాల ప్రకారం... చేవెళ్లలోని షాబాద్ చౌరస్తాలో ఉన్న ఎంజీ కోర్ట్ హోటల్‌లో బుర్ర రాములు భోజనం చేసి పలుసార్లు డబ్బులు ఇవ్వలేదు. సోమవారం రాత్రి 10 గంటలకు డబ్బులివ్వకుండా భోజనం టోకన్ ఇవ్వాలని హోటల్ యజమాని సయ్యద్ ఉమర్‌ను అడిగాడు. పాత బాకీ ఇస్తే తప్ప టోకన్ ఇవ్వనని చెప్పడంతో రాములు బెదిరించాడు. భయపడిన హోటల్ యజమాని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కల్లు సీసాతో దాడి చేసిన వ్యక్తి..

చేవెళ్ల గ్రామీణం: కల్లు తాగి దుకాణం యజమానిపై దాడి చేసిన వ్యక్తిని చేవెళ్ల పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ భూపాల్ శ్రీధర్ వివరాల ప్రకారం.. బండ్లగూడకు చెందిన బుర్ర సత్తయ్య చేవెళ్ల మండలం కుమ్మరలో కల్లు విక్రయిస్తూ జీవిస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం అదే గ్రామానికి చెందిన చాకలి కోటేష్ కల్లు దుకాణానికి వచ్చాడు. కల్లు తాగాక డబ్బులివ్వాలని సత్తయ్య కోరడంతో ఆయన్ను బెదిరించాడు. మద్యం మైకంలో కోటేష్ కల్లు సీసాను పగలగొట్టి సత్తయ్యపై దాడిచేసి గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కోటేష్‌ను అదుపులోకి తీసుకొని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

ఇన్‌స్టాలో వీడియోలకు లైక్‌లు కొట్టాలని..

రూ.20.35 లక్షల స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: నమ్మించి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్‌కాల్ చేసి ఓ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతున్నామని చెప్పాడు. ఇన్‌స్టాగ్రామ్ వీడియోలపై అవగాహన పెంచడంతో పాటు క్లిక్ థ్రూ రేట్‌ను పెంచడంలో తమ కంపెనీ ప్రత్యేకత అన్నాడు. చేయాల్సిందల్లా వీడియోలను లైక్ చేయాలని.. స్క్రీన్‌షాట్‌లను తీసి, తమకు పంపితే చాలు ఒక్కో లైక్‌కు రూ.150 చొప్పున సంపాదించే అవకాశం ఉందన్నాడు. నమ్మిన బాధితుడు అవతలి వ్యక్తి చెప్పినట్లు క్రిప్టో కరెన్సీలో బాధితుడు పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేశాడు. చివరకు బాధితుడికి వెబ్‌సైట్ లింక్ పంపించారు. అందులో బాధితుడు పెట్టిన రూ.20.35 లక్షలకు పెద్ద ఎత్తున లాభం వచ్చినట్లు కనిపిస్తోంది. కానీ ఉపసంహరించుకునే అవకాశం లేకుండా చేశారు. మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

ఆరు నెలల చిన్నారికి ప్రాణం పోశారు!

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న నగరానికి చెందిన ఆరు నెలల చిన్నారికి అత్తాపూర్‌లోని అంకుర ఆసుపత్రి వైద్యులు ప్రాణం పోశారు. బాలుడు బరువు పెరగకపోవడం, సరిగా శ్వాస తీసుకోకపోవడం, పొటాషియం తక్కువ స్థాయిలో ఉండడం, ఆమ్ల శాతం పెరగడంలాంటి సమస్యలను వైద్యులు గుర్తించారు. ఆసుపత్రి పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డా.ఖలీల్‌ఖాన్ వెంటనే చిన్నారిని ఐసీయూలో చేర్పించి వెంటిలేటర్‌పై వైద్యం అందించారు. సమగ్ర పరీక్షల అనంతరం చిన్నారి మూత్రపిండ గొట్టపు అసిడోసిస్ అనే రుగ్మతతో బాధపడుతున్నట్లు తేలింది. నెఫ్రాలజిస్ట్ డా.రవిదీప్ ఆధ్వర్యంలో పెరిటోనియల్ డయాలసిస్ ప్రక్రియ చేపట్టి విజయవంతంగా చికిత్స పూర్తి చేశారు. చిన్నారి పూర్తిగా కోలుకోవడంతో దవాఖానా నుంచి డిశ్చార్జి చేశామని మెడికల్ డైరెక్టర్ డా.కృష్ణప్రసాద్ తెలిపారు.

అమెజాన్ సంస్థకు వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు

ఈనాడు: డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. నగరానికి చెందిన బి.మల్లేష్ ప్రతివాదసంస్థ వేదికద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేశారు. చెప్పిన సమయానికి దాన్ని డెలివరీ చేయకపోగా బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. దీంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించి సంబంధిత సాక్ష్యాలను సమర్పించారు. విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.10 వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు..: అసహజ చికిత్సలతో వినియోగదారుని ఇబ్బంది పెట్టిన కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు కమిషన్ జరిమానా విధించింది. రూ.50 వేల పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. పహాడీషరీఫ్‌కు చెందిన ఎం.సంధ్య స్లిమ్ ట్రీట్‌మెంట్ కోసం ప్రతివాద సంస్థను 2022 అక్టోబరులో సంప్రదించారు. 20 కేజీల బరువు తగ్గించేందుకు రూ.60వేలవుతుందని చెప్పగా రూ.50 వేలు చెల్లించారు.

యువకుడి అనుమానాస్పద మృతి

మొయినాబాద్, న్యూస్‌టుడే: పంట పొలంలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నాగిరెడ్డిగూడకు చెందిన గౌరెల్లి ప్రశాంత్(25)కు అయిదేళ్ల క్రితం వివాహం జరిగింది. కుటుంబ గొడవలతో మూడేళ్ల క్రితం భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. పదేళ్ల క్రితం ప్రశాంత్ తల్లి సైతం మృతి చెందింది. దీంతో మద్యానికి బానిసైన ప్రశాంత్ మంగళవారం మధ్యాహ్నం తల్లి సమాధి వద్దకు వెళ్లి వస్తుండగా వరి పొలంలో ప్రమాదవశాత్తు పడిపోయాడు. ఊపిరాడక ఆయన మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు.

(c) eenadu

మహేశ్వరం

•మహేశ్వరం •ఇబ్రహీంపట్నం •కల్వకుర్తి



బ్రాహ్మణపల్లిలో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

ఉద్యాన స్థలంలో కూల్చివేతలు

తుర్కయంజాల్ పురపాలిక, న్యూస్‌టుడే: ఉద్యాన స్థలంలో చేపట్టిన అక్రమ కట్టడాన్ని మంగళవారం మున్సిపల్ సిబ్బంది నేలమట్టం చేశారు. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు పార్కు స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టారని స్థానికులు.. కమిషనర్ అమరేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారులు.. సదరు నిర్మాణాన్ని కూల్చి వేశారు.

ఆమనగల్లు మండలానికి కృష్ణా జలాలు
ఫలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి కృషి

ఆమనగల్లు, న్యూస్‌టుడే: ఆమనగల్లు మండలంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం(కేఎల్ఐ) డీ-82 కాల్వ ద్వారా కృష్ణా నీరు మంగళవారం పారింది. ఈ నీటి కోసం 25 ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్నారు. 2018లో అప్పటి ఎమ్మెల్సీ ప్రస్తుత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.. కేఎల్ఐ ద్వారా నియోజకవర్గంలో వెల్దండ, ఆమనగల్లు, మాడ్గుల మండలాలకు సాగునీరు అందించాలని పట్టుబట్టారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఒప్పించి మాడ్గుల మండలం నాగిళ్ల గ్రామం వరకు కాలువ నిర్మాణాన్ని పొడిగించారు. నిధుల కొరతతో పనుల్లో జాప్యం జరిగింది. ఎమ్మెల్యేగా గెలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డి.. కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఇటీవల సొంతంగా రూ.10 లక్షలు ఖర్చుచేసి పనులు పూర్తి చేయించారు. పోలేపల్లి, సింగంపల్లి గ్రామాలకు కృష్ణా నీరు అందించారు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



పోలేపల్లిలో కేఎల్ఐ కాల్వలో పారుతున్న నీటిని తిలకిస్తున్న రైతులు

రోడ్డు విస్తరించి.. మ్యాన్‌హోల్స్‌ను మరిచి



బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడకు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో మ్యాన్‌హోళ్లు కుంగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఏడాది క్రితం ఈ రహదారిని విస్తరించారు. కోట్లాది రూపాయలు ఖర్చుచేసి చేపట్టిన పనులు అస్తవ్యస్థంగా ముగించి.. మ్యాన్‌హోల్స్‌ను అలాగే వదిలేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. –న్యూస్‌టుడే, మీర్‌పేట

ఏ దారి ఎటు పోతుందో?



రంగాపూర్ చౌరస్తా వద్ద ఏ దారి ఎటు పోతుందో తెలియక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇబ్రహీంపట్నం నుంచి రంగాపూర్ చౌరస్తాలో రంగాపూర్, చీదేడ్, జాపాల మూడు రహదారులు ఉంటాయి. అక్కడ సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఎటు వెళ్లాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. –న్యూస్‌టుడే, మంచాల

సూచిక ఇలా.. దారి తెలిసేదెలా?



హైదరాబాద్- శ్రీశైలం 765 జాతీయ రహదారి కందుకూరు సమీపంలో శ్రీశైలం, ఇబ్రహీంపట్నం దారిని చూపేలా ఏర్పాటు చేసిన సూచిక(బోర్డు) విరిగి పోయింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, కందుకూరు

వీధిలైట్లు వెలిగించండి



హేమలతకు వినతిపత్రం ఇస్తున్న భాజపా నేతలు

మహేశ్వరం, న్యూస్‌టుడే: తుక్కుగూడ నుంచి సర్దార్ నగర్ వరకు వీధి లైట్లు బిగించి ఏడాదైంది. ఇప్పటికీ వాటిని ప్రారంభించలేదు. వాటిని వెంటనే ప్రారంభించాలని భాజపా నాయకులు.. పురపాలక ఛైర్‌పర్సన్ బరిగెల హేమలతకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

ప్రైవేట్ డిగ్రీ కళాశాల బంద్

మహేశ్వరం, న్యూస్‌టుడే: మూడేళ్ల నుంచి ప్రభుత్వం బోధన రుసుముల బకాయిలు చెల్లించకపోవడంతో నిరవధిక బంద్ పాటిస్తూ కళాశాలను మూసివేసినట్లు తుక్కుగూడలోని జాగృతి మహిళా కళాశాల డైరెక్టర్ వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సంఘం పిలుపు మేరకు డిగ్రీ కళాశాలను బంద్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరారు.

గాలికుంటు వ్యాధి టీకాలు వేయించండి

మంచాల: పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ఉండాలంటే విధిగా టీకాలు వేయించాలని మంచాల పశు వైద్యాధికారి సుధారెడ్డి కోరారు. మంగళవారం ఆమె ఆగాపల్లిలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో రాంచందర్, శ్రీశైలం, వంశీ పాల్గొన్నారు.

పీఏసీఎస్ సిబ్బందిపై ఫిర్యాదు

కందుకూరు: కందుకూరు పీఏసీఎస్‌లో రైతుల పంట, దీర్ఘకాలిక రుణాల జాప్యం, సిబ్బంది అలసత్వం తదితర అంశాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి డైరక్టర్లు వెంకట్రాంరెడ్డి, పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డీసీసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రైతులు లింగమయ్య, వెంకట రమణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొలిక్కివస్తున్న ఇందిరమ్మ కమిటీలు

ప్రక్రియ వేగవంతం చేసిన అధికారులు, నేతలు



ఎన్నికైన కమిటీ సభ్యుల జాబితాను అమీర్‌పేట కార్యదర్శికి అందజేస్తున్న నాయకులు

మహేశ్వరం, న్యూస్‌టుడే :ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు క్రియాశీలక పాత్ర పోషించిన ఇందిరమ్మ కమిటీలు.. మళ్లీ తెరపైకి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను ప్రతి పంచాయతీ, పురపాలక వార్డులో ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. గత శనివారమే కమిటీలను పూర్తి చేసి పంపాల్సి ఉంది. అయితే, దసరా పండగ, ఆదివారం సెలవులు ఉండడంతో సాధ్యపడలేదు. వీలైనంత త్వరగా కమిటీల ప్రక్రియ పూర్తి చేయాలన్న సంకల్పంతో అధికారులు పనిచేస్తున్నారు. మహేశ్వరం, కందుకూరు మండలాల్లో 65 పంచాయతీలు, తుక్కుగూడ, జల్‌పల్లి పురపాలికలు, బడంగ్‌పేట, మీర్‌పేట కార్పొరేషన్లు, సరూర్‌నగర్, ఆర్కేపురం డివిజన్లలో కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పురపాలక సంఘంలో కమిషనర్ వెంటనే కమిటీలను ఏర్పాటు చేసి పంపాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మించాలన్న లక్ష్యంతో ఈ కమిటీలు పనిచేయనున్నాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయనుంది.

కమిటీల్లో ఉండేది వీరే.. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఏర్పాటు చేయనున్న కమిటీల్లో ఏడుగురికి స్థానం కల్పిస్తారు. పంచాయతీల్లో సర్పంచి లేదా ప్రత్యేకాధికారి ఛైర్మన్‌గా ఉంటారు. పంచాయతీ కార్యదర్శి కన్వీనర్‌గా కొనసాగుతారు. అదే గ్రామంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు మహిళలకు సభ్యులుగా అవకాశం కల్పిస్తారు. వీరితో పాటు ముగ్గురు స్థానికులను సభ్యులుగా ఎంపిక చేస్తారు. ఇందులో బీసీ వర్గాల నుంచి ఒకరికి, దళిత, గిరిజన వర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పిస్తారు. అలాగే కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో వార్డు స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేస్తారు. కార్పొరేటర్ లేదా కౌన్సిలర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. వార్డు అధికారి కన్వీనర్‌గా కొనసాగుతారు. ఇక్కడ కూడా స్వయం సహాయక సంఘాలకు చెందిన ఇద్దరు మహిళలకు అవకాశం కల్పిస్తున్నారు. ఇక స్థానికుల కోటాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారి నుంచి ఒకొకరికి అవకాశం కల్పిస్తున్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఈ కమిటీలే క్రియాశీలక పాత్ర పోషించనున్నాయి.

అధికార పార్టీ నుంచే ప్రతిపాదనలు..?

ప్రభుత్వం వెల్లడించిన ఉత్తర్వుల్లో కమిటీల ఏర్పాటు ఎవరు చేయాలనేది స్పష్టంగా లేకపోవడంతో చాలాచోట్ల అధికార పార్టీ ప్రతినిధులే సభ్యుల పేర్లను ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. కొన్నిచోట్ల పార్టీకి చెందిన సీనియర్ కార్యకర్తలకే కమిటీల్లో చోటు కల్పించేందుకు ప్రయత్నం జరుగుతోంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

మహేశ్వరం 80085 73290
ఇబ్రహీంపట్నం 80085 73295
ఆమన్‌గల్, కడ్తాల్ 98481 98888
ఉ.10 నుంచి మధ్యాహ్నం 1 గంట మధ్య మాత్రమే

ఆర్కేపురం, మీర్‌పేట మంచాల, బాలాపూర్, న్యూస్‌టుడే:

? ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీ రోడ్డు నం-1లో పాదబాటపై వ్యర్థాలు పేరుకుపోయాయి. – శ్రీకాంత్, గ్రీన్‌హిల్స్ కాలనీ
✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం – సుజాత, సరూర్‌నగర్ డీసీ
? మీర్‌పేట కార్పొరేషన్‌లోని ప్రశాంతిహిల్స్‌కాలనీ రోడ్ నెం 13లో రెండు వారాల నుంచి వీధి దీపాలు వెలగట్లేదు.
–ఆర్.వి.సుబ్రమణ్యం, రోడ్ నెం 13, ప్రశాంతిహిల్స్ కాలనీ
✓ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం.
– చంద్రశేఖర్, కమిషనర్, మీర్‌పేట
? తిప్పాయిగూడ - ముకునూర్ రహదారి అధ్వానంగా ఉంది. మరమ్మతులు చేయండి.
–కాడారి అంజిరెడ్డి రాచకొండ, రవీందర్‌రెడ్డి తాళ్ళపల్లిగూడ
✓ మరమ్మతులకు రూ.40 లక్షల ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కాగానే పనులు ప్రారంభిస్తాం.–అబ్బాస్(డీఈ) ఇబ్రహీంపట్నం
? కుర్మల్‌గూడలో చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – మనోహర్, కుర్మల్‌గూడ
✓ చెత్త ఉండకుండా చర్యలు తీసుకుంటాం.
– వి.యాదగిరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, బడంగ్‌పేట

అమెజాన్ సంస్థకు మొట్టికాయలు

ఈనాడు, హైదరాబాద్: డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా కమిషన్ జరిమానా విధించింది. నగరానికి చెందిన బి.మల్లేష్ ప్రతివాద సంస్థ వేదిక ద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేశారు. చెప్పిన సమయానికి ల్యాప్‌టాప్ డెలివరీ చేయకపోగా దానికి బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. దీంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించి సంబంధిత సాక్ష్యాలను సమర్పించారు. విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయడంతో పాటు రూ.20 వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు..

ఈనాడు, హైదరాబాద్: అసహజ చికిత్సలతో వినియోగదారుని ఇబ్బంది పెట్టిన కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. రూ.50వేలు పరిహారం, రూ.10 వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. పహాడీషరీఫ్‌కు చెందిన ఎం.సంధ్య స్లిమ్ ట్రీట్‌మెంట్ కోసం ప్రతివాద సంస్థను 2022 అక్టోబరులో సంప్రదించారు. 20 కేజీల బరువు తగ్గించేందుకు రూ.60వేలు ఫీజు అవుతుందని చెప్పగా 'సేవ్‌ఇన్' యాప్ ద్వారా రూ.50వేలు రుణం తీసుకొని ఫిర్యాదీ ఫీజు చెల్లించారు. అయితే అసహజ చికిత్సలతో అనారోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన కమిషన్ ఈ మేరకు తీర్పు వెలువరించింది.

టీవీఎస్ మోటార్ కంపెనీకి..

ఈనాడు, హైదరాబాద్: తయారీ లోపం ఉన్న వాహనం, నాసిరకం విద్యుత్తు ఛార్జర్‌ను విక్రయించడంతో పాటు సేవాలోపానికి పాల్పడిన టీవీఎస్ మోటార్ కంపెనీకి హైదరాబాద్-2 వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. ఫలక్‌నుమాకు చెందిన రమావత్ వీణ ఫిర్యాదును విచారించిన కమిషన్..ఆమె చెల్లించిన రూ.1,25,331 రీఫండ్ చేయడంతో పాటు రూ.25వేలు పరిహారం చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది. 45 రోజుల్లో ఈ మొత్తం డబ్బు చెల్లించాలని లేనిపక్షంలో 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

చరవాణి చూడొద్దన్నందుకు బాలుడి అదృశ్యం

మహేశ్వరం, న్యూస్‌టుడే: చరవాణి చూడొద్దని మందలించినందుకు బాలుడు ఇంట్లో నుంచి వెళ్లిపోయిన సంఘటన మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. దుబ్బచర్లకు చెందిన విద్యార్థి (14).. మహేశ్వరం గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు ఇంటికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉండగా.. బాలుడిని చరవాణి చూడొద్దని చిన్నమ్మ మందలించింది. దీంతో బాలుడు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు గాలిస్తున్నారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం



కడ్తాల్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెద్దఅంబర్‌పేట్, ఆమనగల్లు, కడ్తాల్, న్యూస్‌టుడే: అబ్దుల్‌కలాం జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శమని కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు అన్నారు. మంగళవారం అబ్దుల్‌కలాం జయంతి సందర్భంగా పెద్దఅంబర్‌పేట్‌లోని చిల్డ్రన్ ఆఫ్ డెక్కన్ ఫౌండేషన్ ఆశ్రమంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆశ్రమంలోని పిల్లలందరికీ హెయిర్ కటింగ్ చేయించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మల్కన్న, వినయ్, పవన్ తదితరులు పాల్గొన్నారు. ◆ కలాం సేవలు మరువలేనివని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాట నర్సింహా అన్నారు. కడ్తాల్ పట్టణం, కడ్తాల్ బటర్‌ఫ్లైసిటీలో మంగళవారం భారాస, కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఆయన జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.



కడ్తాల్‌లో కలాం చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న భారాస నాయకులు



కలెక్టరేట్‌లో సమావేశానికి హాజరైన డీఎస్సీ అభ్యర్థులు



నోటీసు బోర్డు వద్ద ఫొటోలు తీసుకుంటూ..

కొత్త ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ పూర్తి

ఆదిభట్ల, న్యూస్‌టుడే: కొంగరకలాన్‌లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం 2024 సంవత్సరంలో డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్‌కు ఎంపికైన 334 మంది అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీఆర్డీఏ పీడీ రమాదేవి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి సమక్షంలో అభ్యర్థుల ఎంపిక జరిగింది. జాబితాను అధికారులు నోటీసు బోర్డులో పెట్టారు. ర్యాంకింగ్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక నిర్వహించారు. అర్ధరాత్రి వరకు కౌన్సెలింగ్ సాగింది.



చంటిపాపతో హాజరై..



భర్తతో మాట్లాడుతున్న అభ్యర్థిని



కుర్చీలోనే నిద్రిస్తున్న చిన్నారులు

పక్కింట్లో చోరీ చేసి.. తనింట్లోనూ జరిగినట్లు నమ్మించిన వ్యక్తి అరెస్టు

పహాడీషరీఫ్: పక్కింట్లో చోరీకి పాల్పడి.. తనింట్లోనూ జరిగిందని చిత్రీకరించిన మాయగాడిని బాలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ సుధాకర్ వివరాల ప్రకారం.. సాదత్‌నగర్‌లో అద్దెకు ఉంటున్న కుస్రు మోహియుద్దీన్, చాంద్‌పాషా ఇళ్లల్లో ఈనెల 13న చోరీ జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దసరా సెలవులకు కుస్రు మోహియుద్దీన్ కుటుంబంతో కలిసి అత్తవారి ఇంటికి వెళ్లారు. తన ఇంట్లో విలువైన వస్తువులు, నగదు ఉన్నాయని.. ఇంటి యజమానితో పాటు పక్క గదిలో అద్దెకుండే చాంద్‌పాషాకు చెప్పి వెళ్లారు. అదేరోజు సాయంత్రం ఇంటి యజమాని కుటుంబం.. స్వస్థలం మహేశ్వరానికి వెళుతూ చాంద్‌పాషాకు తెలిపారు. తానూ ఊరు వెళుతున్నానని చాంద్‌పాషా.. యజమానికి చెప్పాడు. ఈనెల 12న చాంద్‌పాషా.. అర్ధరాత్రి ఇంటికి వచ్చి కుస్రు మోహియుద్దీన్ ఇంట్లో రూ.25 వేలు, 2 తులాల బంగారు నగలు చోరీ చేశాడు. దీంతోపాటు తన ఇంటి తాళాలు చాంద్‌పాషా పగలగొట్టుకున్నాడు. తన ఇంట్లోనూ చోరీ జరిగినట్లు చిత్రీకరించాడు. అందరూ కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి చాంద్‌పాషా చోరీ చేసినట్లు గుర్తించారు. నిందితుడిని మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

పోరాటంతోనే సమస్యల పరిష్కారం: సీపీఎం

యాచారం: పోరాటంతోనే ప్రజల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలో మంగళవారం నిర్వహించిన సీపీఎం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, మాజీ ఉపసర్పంచి కావలి జగన్, విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జలాశయాలు.. వ్యర్థాలకు నిలయాలు



ఫిరంగి కాలువలో...

జల్‌పల్లి, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వ్యర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంపై జల్‌పల్లి పురపాలక అధికారులు దృష్టి నిలపడం లేదు. ఫలితంగా వినియోగించిన ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు ఇతర వ్యర్థాలను డ్రైనేజీలు, జల్‌పల్లి పెద్దచెరువు, బురాన్‌ఖాన్ చెరువుల్లో పారబోస్తున్నారు. నీటిలో పోగవుతున్న వ్యర్థాల గుట్టల్లో సగానికిపైగా ప్లాస్టిక్ ఉత్పత్తులు ఉంటున్నాయి. వీటిని తొలగించాలంటే అధికారులు జేసీబీలు తీసుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. జల్‌పల్లి, పరిసర బస్తీల్లో డ్రైనేజీ నిర్వహణ, పారిశుద్ధ్యం, స్వచ్ఛత విషయంలో అధికారులు పట్టించుకోవట్లేదన్న విమర్శలున్నాయి. వీధుల్లో ప్రధాన మురుగు కాలువలు అధ్వానంగా మారాయి. ప్రజలు వ్యర్థాలను మురుగు కాలువలు, జలాశయాల్లో పారబోస్తున్నారని.. దీనిని ఆపాలని నిపుణులు సూచిస్తున్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాలు వేయొద్దని ఉన్న బోర్డు పక్కనే జల్‌పల్లి పెద్దచెరువులో ఇలా.

పరిశుభ్రతపై దృష్టి సారించాం – వాణిరెడ్డి, పురపాలక కమిషనర్

బస్తీల్లో పరిశుభ్రతపై దృష్టి సారించాం. వ్యర్థాలను జలాశయాల్లో వేయకుండా చర్యలు చేపడుతున్నాం. నాణ్యత లేని ప్లాస్టిక్ ఉత్పత్తులు తయారు చేసే స్థానిక పరిశ్రమలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

మద్యానికి బానిసైన కూలీ ఆత్మహత్య

బాలాపూర్, న్యూస్‌టుడే: ఒంటరిగా ఉంటున్న వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్న సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన కె.మల్లేష్ (45) 7 నెలలుగా బడంగ్‌పేటలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని ఒంటరిగా నివాసం ఉంటున్నాడు. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన మల్లేష్.. ఆ మత్తులో సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

యాచారం: అనుమతులు లేకుండా తరలిస్తున్న మద్యాన్ని యాచారం పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. నందివనపర్తి గ్రామానికి చెందిన ముక్కాల లింగం, పంబాల బిక్షం గొలుసు దుకాణంలో అమ్మేందుకు యాచారంలో మద్యం సీసాలు కొనుగోలు చేశాడు. వాటిని ఆటోలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శంకర్‌కుమార్ చెప్పారు.

వ్యాపారిపై దాడి కేసులో మరో ఇద్దరి అరెస్టు

కడ్తాల్ (ఆమనగల్లు): కడ్తాల్ టోల్ ప్లాజా వద్ద ఈనెల 5న మైనింగ్ వ్యాపారి పిట్ల కతాల్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈనెల 6న బద్రియాదవ్, నిజాం, అఫ్రోజ్, సురేష్‌ను అరెస్టు చేయగా.. మంగళవారం సంజీవ్‌కుమార్, కొండల్‌యాదవ్‌ను రిమాండ్‌కు తరలించినట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు.

17న సత్యనారాయణ స్వామి వ్రతాలు

ఇబ్రహీంపట్నం: ఈనెల 17న పౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం ఖానాపూర్ సమీపంలో గురువారం సాయిబాబా మందిరం వద్ద సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎం.వేణుగోపాల్ తెలిపారు.

భాజపా సభ్యత్వ నమోదు

తలకొండపల్లి, న్యూస్‌టుడే: తలకొండపల్లిలో భాజపా నేత పి.అనిల్‌ముదిరాజ్ నేతృత్వంలో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తలకొండపల్లిలో 1000 మంది సభ్యత్వం పొందారని ఆయన తెలిపారు.

చెత్త పనులతో సమస్య

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటింటి నుంచి చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు చేర్చే పనులు పంచాయతీల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. కొందరు దుకాణదారులు చెత్తను పంచాయతీ చెత్త సేకరణ వాహనదారులకు ఇవ్వకుండా.. రోడ్డు వెంట పారవేస్తున్నారు. వీరిని గుర్తించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఉద్యోగావకాశాలు

Mansanpalli గ్రామం, మహేశ్వరం మండలం చిల్డ్రన్ లెర్నింగ్ సెంటర్‌లో పని చేయుటకు Degree చేసి, సేవా భావం కలిగి, తెలుగు బాగా రాయడం, చదవడం, మాట్లాడటంతో పాటు, Basic English వచ్చి 35 సంవత్సరాలలోపు వయసు కలిగి, ఆ ఊరిలో నివసించే మహిళలు కావలెను. జీతం 9వేలు. అమ్మ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ - శ్రీనివాస్ - 9948885111

డాక్యుమెంట్ పోయినది

జినుక పరమేష్ S/o జె.బుచ్చయ్య R/o 3-4, వెంకమామిడి గ్రామం, పోచంపల్లి మండలం నల్లగొండ జిల్లా. ఇబ్రహీంపట్నం కాల్వ సర్వే నెం.408లోని 121 చ॥గజాల ప్లాటు యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం: 701/1987& 576/2011లు నేను తేది 3/10/2024 నాడు TGRTC బస్సులో రాయపోల్ గ్రామం నుండి ఇబ్రహీంపట్నం బస్‌స్టాండ్ వెళ్ళి చూసుకోగా ఎక్కడో పడిపోయినవి దొరికిన వారు క్రింది నెంబర్‌లో తెలుపగలరు.
9010772378

డాక్యుమెంట్ పోయినది

మంఖాల దాసు S/o మంఖాల బుగ్గయ్య, R/o 6-91, రాయపోల్ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం కాల్వ లోని సర్వే నెం. 408లోని 160 చ॥గజాల ప్లాటు నెం. 51 యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 125/1985, 981/1985, 1455/1986 & 2685/2001లు తేది 3-10-2024 నాడు నేను TGRTC బస్సులో రాయపోల్ నుండి ఇబ్రహీంపట్నం బస్టాండ్ వెళ్ళి చూసుకోగా ఎక్కడో పడిపోయినవి.
దొరికినవారు క్రింది నెంబరులో తెలుపగలరు.
9848358777

(c) eenadu

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: 'మూడేళ్ల నుంచి ఫీజులు చెల్లించకపోవడంతో భవన అద్దె, అధ్యాపకుల జీతాలు చెల్లించలేని దుస్థితి.. అప్పులపాలై.. మానసిక వేదనతో ఇప్పటికే ముగ్గురు చని

ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు ఉద్ధృతం



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య

పోయారు. గత్యంతరం లేక కళాశాలల మూసివేత నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించాకే కళాశాలలను తెరుస్తామని' తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం స్పష్టం చేసింది. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్య సంఘాలు, బీసీ సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. కళాశాలల యాజమాన్యాలకు 48 గంటల్లోపు ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల సంఘం(టీపీడీపీఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొజ్జ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ..అన్ని విద్యార్థి, ప్రజా, కుల సంఘాలు, పార్టీలు తమ ఆందోళనలకు మద్దతు ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 22న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్‌ల ముట్టడి చేపడుతున్నట్లు వెల్లడించారు. టీపీడీపీఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ, పరమేశ్వర్ గౌడ్, బీసీ సంఘాల నేతలు నీల వెంకటేశ్, గొరిగె మల్లేశ్‌యాదవ్, జిల్లపల్లి అంజి, ఎ.రాంకోఠి ముదిరాజ్, టి.నందగోపాల్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు, హైదరాబాద్, జూబ్లీహిల్స్, రోడ్ నెం.78వద్ద బ్లాక్ నెం.2, మున్సిపల్ వార్డు నెం.8 పరిధిలోని ఆమోదిత లేఔట్ జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నందు, షేక్ పేట్ గ్రామం యొక్క సర్వే నెం.102/1 మరియు షేక్‌పేట్ గ్రామం యొక్క కొత్త సర్వే నెం.120, పాత సర్వే నెం.403/1లో భాగమైన, 665 చ.మీ.లకు సమానమైన లేదా 795 చ.గ. విస్తీర్ణంతో కూడిన ఖాళీ ప్లాట్ నెం.286-III యావత్తును శ్రీమతి రష్మి సంఘ్వీ భర్త శ్రీ హితేష్ సంఘ్వీ, వయస్సు: దాదాపు 49 సం.లు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం.404, వినాయక అపార్ట్‌మెంట్స్, 3-4-17 అండ్ 18, భూమన్న లేన్, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంవారి నుండి కొనుగోలు చేయదలచారు.

ప్రతిపాదిత లావాదేవీ పట్ల ఎవరికైనా ఏవేని ఆక్షేపణలు, పైనతెలిపిన ప్లాట్‌మీద ఏవేని క్లెయిమ్‌లు, టైటిళ్ళు, ప్రయోజనాలున్నచో, వారు ఈ ప్రచురణ తేది నుండి 10(పది) రోజుల్లోగా దిగువ సంతకందారుకు తమ ఆక్షేపణలను పంపవలెను, లేనియెడల నా క్లయింటు సదరు ఆస్తి ప్రతిపాదిత కొనుగోలులో ముందుకు సాగుతారు మరియు సదరు భూస్వాముల నుండి సేల్‌డీడ్‌ను రిజిస్టరు చేయించుకుంటారు. ఆతర్వాత అందిన ఏవేని ఆక్షేపణలు/ క్లెయిమ్‌లు చెల్లవు మరియు నా క్లయింటును కట్టడి చేయజాలవు.

షేక్ మోహిన్ పాషా, అడ్వొకేట్
నెం.8-4-393/15/4, 1వ అంతస్తు, హోటల్ ఆర్ఎస్, ఎర్రగడ్డ మెట్రో స్టేషన్, ఎర్రగడ్డ, హైదరాబాద్- 500114,
ఫోన్: +91 9948221120.
హైదరాబాద్, తేది: 14-10-2024

జంట జలాశయాల గేట్ల ఎత్తివేత

బండ్లగూడజాగీర్, నార్సింగి, న్యూస్‌టుడే: జంటజలాశయాల పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లోకి వరద కొనసాగుతోంది. ఉస్మాన్‌సాగర్‌లోకి 350 క్యూసెక్కుల వరద వస్తుండగా రెండు గేట్లు అడుగుమేర ఎత్తి 242 క్యూసెక్కులను మూసీలోకి విడిచి పెడుతున్నారు. హిమాయత్‌సాగర్‌లోకి 350 క్యూసెక్కుల వరకు వస్తుండగా...ఒక గేటు అడుగు మేర ఎత్తి 348 క్యూసెక్కులను వదులుతున్నట్లు జలమండలి తెలిపింది.

పోలీసులకు సమన్వయ పాఠాలు

సమస్యాత్మక ప్రాంతాలపై నగర సీపీ ప్రత్యేక దృష్టి

ఈనాడు, హైదరాబాద్: మొన్న సంతోష్‌నగర్.. నిన్న.. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్.. తాజాగా సికింద్రాబాద్ కుమ్మరిగూడ ప్రార్థనా మందిరాలపై వరుస దాడుల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్న విషప్రచారాలు, విద్వేషపూరిత పోస్టులపై ఐటీ సెల్ ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

మర్యాదగా మెలగండి.. నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఏడు జోన్లు. వీటిలో సౌత్, సౌత్‌ఈస్ట్, సౌత్‌వెస్ట్‌లో అధికశాతం సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలున్నాయి. 1600 మంది రౌడీషీటర్లలో అధికశాతం మూడు జోన్ల పరిధిలో ఉన్నారు. రెండేళ్లలోనే సౌత్‌ఈస్ట్, సౌత్‌వెస్ట్ డీసీపీలు నలుగురు మారారు. ఆ ప్రాంతంపై పట్టు చిక్కేలోపుగానే బదిలీలు జరగడంతో అక్కడ శాంతిభద్రతల సమస్య సవాల్‌గా మారుతోంది. అర్ధరాత్రి వరకూ విధుల్లో ఉన్నా మరుసటిరోజు ఉదయాన్నే రోల్‌కాల్‌కు హాజరుకావాలనే నిబంధనతో పోలీసులు మరింత ఒత్తిడికి గురయ్యారు. దీని ప్రభావం కేసుల దర్యాప్తుపై పడినట్టు ఒక ఇన్‌స్పెక్టర్ ఆవేదన వెలిబుచ్చారు. మరోసారి నగర సీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. కిందిస్థాయి పోలీసు అధికారులు, సిబ్బంది పట్ల అనుచితంగా ప్రవర్తించవద్దని, మర్యాదపూర్వకంగా మాట్లాడమంటూ ఇద్దరు డీసీపీలు, ముగ్గురు అదనపు డీసీపీలను సున్నితంగా మందలించినట్టు సమాచారం.

సత్వర నిర్ణయంతో సమస్య పరిష్కారం.. నగరం భిన్న మతాలు.. సంస్కృతుల సమ్మేళనం. ప్రధాన పండగల సమయంలో పోలీసులు నెల రోజుల ముందుగానే ప్రణాళిక రూపొందిస్తారు. అసాంఘిక శక్తులను గుర్తించి బైండోవర్ చేస్తారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవటంలో విఫలమవుతున్నారు. సున్నితమైన ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు తలెత్తినపుడు పోలీసులు స్పందిస్తున్నా సత్వర నిర్ణయం తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. నగర పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన లేకపోవటమే దీనికి కారణంగా ఉన్నతాధికారులు గుర్తించారు. క్షేత్రస్థాయిలో కానిస్టేబుల్ నుంచి డీసీపీల వరకూ లోటుపాట్లను గమనించి లోపాలను సరిదిద్దేందుకు అవగాహన కార్యక్రమం నిర్వహించేందుకు నగర సీపీ సీవీ ఆనంద్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సత్వర నిర్ణయం తీసుకొనేలా.. సున్నితమైన ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్న డీసీపీలకు దిశా నిర్దేశం చేస్తున్నారు.

దాడుల నిరోధానికి చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న రాజేందర్‌పటేల్‌గౌడ్

గోల్నాక, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆలయాలపై దాడుల నిరోధానికి చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం నింబోలిఅడ్డలో సమావేశంలో నేతలు పులిజాల కృష్ణ, మెట్టు ముత్యాల్‌రావు, సీహెచ్ ప్రదీప్‌గౌడ్, భూషణ్‌భాస్కర్, డా.ప్రశాంత్ నిమ్కర్ తదితరులతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

బహిరంగ ప్రకటన

మేము దిగువ (**షెడ్యూలు ఎ ఆస్తి**) షెడ్యూలు ఎలో వివరించబడిన ఆస్తి యొక్క **1) సాయినాథ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (యజమాని 1)** మరియు దిగువ (**"షెడ్యూలు బి ఆస్తి"**) అయిన **షెడ్యూలు బిలో** వివరించబడిన ఆస్తి యొక్క **2) శ్రీ కె.ప్రేమ్‌సాగర్ రావు ("యజమాని 2")** యొక్క టైటిల్ గురించి దర్యాప్తు చేస్తున్నాము. యజమాని 1 మరియు యజమాని 2 లు ఉమ్మడిగా **"యజమానులు"** అని పిలువబడతారు మరియు షెడ్యూలు ఎ ఆస్తి మరియు షెడ్యూలు బి ఆస్తి ఉమ్మడిగా **"షెడ్యూలు ఆస్తి"** గా పిలువబడును.

యజమాని 1 షెడ్యూలు ఎ ఆస్తిని భాగ్యనగర్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (**"బిహెచ్‌పిఎల్"**)కు లీజుకిచ్చారు, వారు షెడ్యూలు ఎ ఆస్తి నుండి చిరాన్ ఫోర్ట్ క్లబ్ మరియు మానససరోవర్- ది ఫెర్న్ హోటల్‌ను ఆపరేట్ చేశారు. సదరు యజమానులు తెలిపినదేమనగా బిహెచ్‌పిఎల్‌కు ఇవ్వబడిన లీజు 30సెప్టెంబరు 2022నుండి వర్తింపుతో అన్నివిధాలా ముగిసినది.

యజమాని 2 షెడ్యూలు బి ఆస్తికి సంబంధించి వన్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో 12 ఫిబ్రవరి 2021 తేదీనాటి రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ ఇర్రివోకబుల్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని కుదుర్చుకున్నారు మరియు 12 ఫిబ్రవరి 2021 తేదీనాటి అగ్రిమెంట్ ఆఫ్ రీకన్వేయెన్స్‌ను కూడా నిర్వహించారు.

సదరు యజమానులు ఇంకనూ తెలిపినదేమనగా యజమాని 1 కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌ను పూర్తిచేస్తున్నారు.

సదరు యజమానులు షెడ్యూలు ఆస్తికి ఏకైక, సర్వహక్కులుగల మరియు ప్రత్యేక స్వాధీనుదారులమని మరియు షెడ్యూలు ఆస్తిని విక్రయించుట, బదిలీచేయుట, డెవలప్‌మెంట్ హక్కులను ఇచ్చుట, తనఖాపెట్టుట లేదా మరేవిధంగానైనా అన్యాక్రాంతం చేయుట సహా షెడ్యూలు ఆస్తిపై ఆంక్షలులేని మరియు సర్వహక్కులను కలిగియున్నారని తెలిపారు.

షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఏదేని వ్యవహారం పట్ల ఏవేని ఆక్షేపణలు కలిగిన లేదా బదిలీ, ఒప్పందం (అభివృద్ధి ఒప్పందం సహా), అమ్మకం/ కన్వేయన్స్, మార్పిడి, తాకట్టు, తనఖా లేదా ఇతర చార్జి, ట్రస్ట్, వీలునామా, వారసత్వం, కుటుంబ అరేంజిమెంట్, స్వాధీనత, లీజు లేదా సబ్ లీజు, కౌలు, అనుభోగహక్కు, వాటా, అసైన్‌మెంట్, జప్తు, కోర్టు ప్రొసీడింగ్స్ లేదా మరేవిధంగానైనా వివాద తీర్మానం, కేటాయింపు, వాటాదార్ల ఒప్పందం, వాటా కొనుగోలు ఒప్పందం లేదా మరేఇతర విధంగానైనా సముపార్జించినవారికే పరిమితంకాకుండా ఏదేని హక్కు, టైటిల్, క్లెయిమ్ లేదా ప్రయోజనం కలిగియున్న లేదా కలదని చెబుతున్న ఎవరేని వ్యక్తి(వ్యక్తులు) లేదా ఎంటిటీ (ఏదేని బ్యాంక్/ఆర్థిక సంస్థ సహా) ఈ నోటీసు తేది నుండి 7(ఏడు) పనిదినములలో డాక్యుమెంటరీ రుజువుతో దిగువసంతకందారుకు తెలియజేయవలెను.

ఈ నోటీసు తేది నుండి 7(ఏడు) పనిరోజుల్లోగా అట్టి నోటీసు ఏదీ దిగువసంతకందారుకు అందనట్లయితే,అది ఎట్టి క్లెయిమ్ మరియు /లేదా ఆక్షేపణ లేనిదిగా భావించబడును మరియు సదరు షెడ్యూలు ఆస్తి పట్ల టైటిల్ స్పష్టంగా ఉన్నదని, విక్రయించదగినదని మరియు ఎట్టి ఎన్‌కంబ్రెన్సులు లేవని మరియు షెడ్యూలు ఆస్తికి సంబంధించి యజమానులకు తప్ప మరేవ్యక్తికీ ఎట్టి హక్కు, టైటిల్, ప్రయోజనం లేదా క్లెయిమ్ లేదని మరియు అన్ని ప్రస్తుత హక్కులు, టైటిల్, ప్రయోజనం మరియు క్లెయిమ్‌లు (ఏవేని) ఉన్నట్లయితే , అన్ని ఉద్దేశ్యాలు మరియు ప్రయోజనాల కొరకు పూర్తిగా రద్దయినవిగా మరియు వదులుకోబడినవిగా భావించబడతాయి.

షెడ్యూలు ఆస్తి

షెడ్యూలు ఎ

ఇండియా, తెలంగాణ, సికింద్రాబాద్, బేగంపేట్, పాత హుడా కార్యాలయం సమీపాన, దేవిడి ఇక్బాలుద్దౌలావద్ద 15,062 చ.గ. విస్తీర్ణంగల భూమి మరియు అందలి నిర్మిత కట్టడాలుగల, మున్సిపల్ నెం.లు 1-8-322, 1-8-323, 1-8-324, 1-8-325, 1-8-326, 1-8-327, 1-8-328, 1-8-329, 1-8-331, 1-8-332, 1-8-333, 1-8-334 మరియు 1-8-335 కలిగిన ఆస్తి, దీని **సరిహద్దులు: తూర్పు:** పైగా ప్యాలెస్, **పడమర:** 60' రోడ్డు, **దక్షిణం:** కేంద్ర ప్రభుత్వ క్వార్టర్లు, **ఉత్తరం:** పొరుగువారి అపార్ట్‌మెంట్

షెడ్యూలు బి

ఇండియా, తెలంగాణ, సికింద్రాబాద్, బేగంపేట్, పాత హుడా కార్యాలయం సమీపాన, దేవిడి ఇక్బాలుద్దౌలావద్ద 1490 చ.గ. విస్తీర్ణంగల భూమి మరియు అందలి నిర్మిత కట్టడాలుగల, మున్సిపల్ నెం.1-8-330 కలిగిన ఆస్తి, దీని సరిహద్దులు: తూర్పు: సాయినాథ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన పోర్షన్, పడమర: 30' రోడ్డు, దక్షిణం: 30' రోడ్డు, ఉత్తరం: సాయినాథ్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన పోర్షన్.

ఎంఎస్. జ్యోతిర్మయీ ఎంఎన్
తత్వ లీగల్, హైదరాబాద్
ప్లాట్ నెం. 107/A, రోడ్ నెం. 72, జూబ్లీ హిల్స్, హైదరాబాద్- 500110,
ఇమెయిల్ ఐడి: publicnotices@tatvalegal.com, www.tatva.com

PUBLIC NOTICE

The general public is hereby informed that my client M/s MATRUSRI EDUCATION SOCIETY (Regd. No. 938 of 1980), Rep. by its Secretary Dr, K.P SRINIVAS RAO S/o Koti Ashok Rao, Aged about 53 yrs, Occ:Doctor, R/o: H.No. 3-6-305/50, Sri Nilayam, Avanthi Nagar, Basheerbagh, Himayathnagar, Hyderabad-5000029, T.G has entered into an AGREEMENT OF SALE with one AHMED UNNISA @ HENA, D/o Syed Jalaluddin W/o, Gulam Moinuddin Aged about 35 years, Occ:Housewife, R/o: H.No.17-4-710, Out Side, Yakutpura Post Office, Hyderabad-500023 with Regard to Agriculture Land owned and possessed by her by virtue of Gift Deed executed by her father **Mr. Syed Jalaluddin** vide document No. 5165/2002 dated 19/7/2002 in Survey No.59, Admeasuring Ac 1-23 Guntas, (Out of Ac.2-13 Guntas) (old Pass Book No. 426434, Patta No. 1152 and New Pass Book no. T05030170797, Katha No.2269), situated at NADERGUL VILLAGE, Balapur Revenue Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy District, Telangana State and my client has paid advance towards part sale consideration.

All persons having any claim, objection, right etc., against to or in respect of the said property or any part thereof by way of inheritance, mortgage, sale, exchange, gift, liens, lease, charge trust, maintenance, possession, easement or otherwise, howsoever are hereby required to make the same known in writing with concerned documents to the undersigned at the address given within a period of 15 days (Fifteen days) from the date of publication failing which the sale will be completed without reference to such claims and the same if any will be deemed to have been waived.

SCHEDULE OF PROPERTY

All that the Agriculture Land in Survey No.59, Admeasuring Ac 1-23 Guntas, (Out of Ac.2-13 Guntas) (old Pass Book No. 426434, Patta No. 1152 and New Pass Book no.T05030170797, Katha No.2269), situated at NADERGUL VILLAGE, Balapur Revenue Mandal, Under Badangpet Municipal Corporation, Ranga Reddy District, Telangana State and bounded by boundaries : North: MVSR Engineering College, South: Owner land in SyNo.59, East: Owner land in Sy No. 59,West: MVSR Engineering College and Neighbours land.

M VIJAYAKANTH
Advocate & Associates
Flat no. 101, 1st Floor,
Lahari Homes, Street No.1,
Tarnaka, Hyderabad-500017
Mobile : +91 9246573431
Date: 15.10.2024


షవర్మ తిని నలుగురికి అస్వస్థత

మరోసారి గ్రిల్‌హౌస్‌ను సీజ్ చేసిన అధికారులు

అల్వాల్, న్యూస్‌టుడే: అల్వాల్‌లోని లోతుకుంట-గ్రిల్‌హౌస్ ఆహారశాలలో షవర్మ తిని నలుగురు అస్వస్థతకు గురయ్యారు. గతంలోనూ ఇక్కడ తిన్న పలువురు ఆసుపత్రి పాలయ్యారు. దీంతో అధికారులు శాశ్వతంగా మూసివేసేందుకు తాఖీదులిచ్చారు. అధికారుల వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి అల్వాల్‌కు చెందిన లోకేశ్(19), మచ్చబొల్లారంవాసులు గోవర్ధన్ రాజు(25) ఆయన భార్య వర్ధిని(23), బొల్లారం ఆసుపత్రి ఉద్యోగి శరత్(29) గ్రిల్ హౌస్‌లో షవర్మ తిని వాంతులు, విరేచనాలకు గురయ్యారు. వీరంతా కంటోన్మెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ సర్కిల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్ మంగళవారం గ్రిల్‌హౌస్‌లో నమూనాలు సేకరించి సీజ్‌చేశారు. దుకాణం యజమాని తాఫిక్ షరీఫ్‌పై కేసులు నమోదు చేశారు. జనవరిలో ఇందులోనే షవర్మ తిని 20 మంది ఆసుపత్రి పాలయ్యారని.. అప్పట్లో సీజ్‌చేసి వ్యాపార అనుమతిని రద్దు చేసినా దుకాణం యజమాని తిరిగిప్రారంభించారని తెలిపారు. ఈసారి శాశ్వతంగా మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో బాధితులు కోలుకుంటున్నారని చెప్పారు.

నకిలీ పాల తయారీ కేంద్రంపై దాడి

భారీగా ముడి సరకు స్వాధీనం



గజేందర్‌సింగ్ రాజ్‌పురోహిత్

మేడిపల్లి (బోడుప్పల్), న్యూస్‌టుడే: నకిలీ పాల ఉత్పత్తుల తయారీ కేంద్రంపై మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి భారీగా ముడి పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. పీర్జాదిగూడ అడ్డాగా సికింద్రాబాద్ బోయిగూడకు చెందిన గజేందర్‌సింగ్ రాజ్ పురోహిత్(51) కోహినూర్ పాల ఉత్పత్తుల కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. పక్కా సమాచారంతో మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు ఆ కేంద్రంపై మంగళవారం దాడి చేసి 4500 లీటర్ల రిఫైన్డ్ పామాయిల్, 300 కిలోల పన్నీర్, 750 లీటర్ల ఎసిటిక్ యాసిడ్, 750 లీటర్ల వనస్పతి డాల్డా, 16,250 కిలోల స్కిమ్డ్ మిల్క్ పౌడర్, 15 లీటర్ల గ్లూకోజ్ ద్రవం, 1500 కిలోల కలాకాన్ ముడి పదార్థం, 1500 కిలోల చిరోటి రవ్వలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెట్టింగ్‌ల్లో అప్పులపాలై చోరీలు

ఇద్దరు నిందితుల అరెస్టు



స్వాధీనం చేసుకున్న కారు, బంగారు నగల వద్ద ఏసీపీ రాజు, సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజంరెడ్డి, క్రైం సిబ్బంది

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం సర్కిల్ పరిధిలోని గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆకులమైలారం గ్రామంలో బంగారం దొంగతనం చేసిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం కేసు వివరాలు ఇబ్రహీంపట్నంలో ఏసీపీ రాజు.. ఫార్మాసిటీ పోలీస్‌స్టేషన్ సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజంరెడ్డి, క్రైం పోలీసులతో కలిసి వెల్లడించారు. ఈనెల 10న కందుకూరు మండలం ఆకులమైలారం గ్రామానికి చెందిన వృద్ధురాలు దేవరశెట్టి సుమతమ్మ ఒంటరిగా ఇంట్లో ఉన్న సమయంలో సూర్యాపేట జిల్లా రామన్నగూడేనికి చెందిన పూటుకూరి ప్రభాష్(20), నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన గుండ్లపల్లి శివ(19) లోపలకు ప్రవేశించారు. వృద్ధురాలి మెడలో ఉన్న 6 తులాల బంగారు గొలుసు, చేతి గాజులు కత్తిరించి దోపిడీ చేశారు. సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజంరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. నిందితులను పట్టుకున్నారు. నిందితుల నుంచి 6 తులాల బంగారు నగలు, కారు, ఐ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రభాష్ బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. శివ మెడికల్ దుకాణంలో పని చేస్తున్నాడు. ఇద్దరూ ఆన్‌లైన్ బెట్టింగ్‌ల్లో అప్పులపాలయ్యారు. హయత్‌నగర్ కోహెడ గ్రామంలో కారు అద్దెకు తీసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. నిందితులను పట్టుకున్న ఎస్ఐ తేజంరెడ్డి, క్రైం పోలీసులను. . ఏసీపీ అభినందించి నగదు బహుమతి అందజేశారు.

చికెన్ ధరలు		
ఫాంరేటు 126-00	డ్రెస్డ్	215-00
రిటైల్ 148-00	స్కిన్‌లెస్	244-00

తూకాల్లో మోసాలపై 574 కేసుల నమోదు

ఈనాడు, హైదరాబాద్: షాపింగ్‌మాల్స్, వివిధ దుకాణాలు, డీలర్లు, పెట్రోల్ బంకుల్లో తూకాల మోసాలపై ఐదునెలల్లో 574 కేసులు నమోదుచేసినట్టు హైదరాబాద్ లీగల్ మెట్రాలజీ విభాగం అధికారులు వెల్లడించారు. ఏప్రిల్ 24 నుంచి సెప్టెంబరు 24 వరకు 10 మంది ఇన్‌స్పెక్టర్లు నిరంతర తనిఖీలతో పెనాల్టీల రూపంలో రూ.43.18లక్షలు, వెరిఫికేషన్ ఫీజు రూపేణ రూ.75.89లక్షలు వసూలు చేసినట్టు తెలిపారు.

కదలవు.. కనులు తిప్పుకోనివ్వవు!



టోలిచౌకి నుంచి షేక్‌పేట మార్గంలో వంతెన కింద పాస్‌పోర్టు కార్యాలయం సమీపంలో సుందరీకరణలో భాగంగా ఏర్పాటవుతున్న గుర్రాల బొమ్మలు ఆకట్టుకుంటున్నాయి.

సైబర్ మోసానికి అడ్డుకట్ట

రూ.39 లక్షలు కాపాడిన పోలీసులు

నారాయణగూడ, న్యూస్‌టుడే: బాధితుడి సొమ్ము రూ.39లక్షలను సైబర్ నేరస్థుల బారినపడకుండా హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కాపాడారు. నగరానికి చెందిన నిరుద్యోగి ట్రేడింగ్ పేరుతో మోసపోయాడు. పెట్టుబడులు పెట్టించి డబ్బు దండుకున్నారని పోలీసులకు ఫిర్యాదుచేశాడు. వెంటనే ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు, కానిస్టేబుళ్లు వెంకటేష్, సంపత్‌లు స్పందించి బాధితుడి సొమ్ము ఏ ఖాతాలో జమైందో తెలుసుకొని.. ఆ బ్యాంకు అధికారులకు నోటీసులు జారీ చేశారు. ఖాతాలో సొమ్మును స్తంభింపజేశారు. డబ్బు పొందడానికి కోర్టులో పిటిషన్ దాఖలుచేయాలని బాధితుడికి సూచించారు. సైబర్ పోలీసుల కృషిని సీపీ సీవీఆనంద్, డీసీపీ(సైబర్ క్రైమ్) ధార కవిత అభినందించారు.

శ్రీకృష్ణ జువెలరీ కేసు సీసీఎస్‌కు బదిలీ

ఈనాడు, హైదరాబాద్: శ్రీకృష్ణ జువెలరీ దుకాణంలో రూ.6కోట్ల నగలు మాయమైన కేసును మంగళవారం సీసీఎస్‌కు బదిలీ చేశారు. బంజారాహిల్స్ రోడ్‌నం.10లోని శ్రీకృష్ణ జువెలర్స్‌లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, కొనుగోలుదారులకు అందించాల్సిన బంగారు, వజ్రాభరణాలను మాయం చేసినట్టు అంతర్గత ఆడిటింగ్‌లో గుర్తించారు. హెచ్‌ఆర్ మేనేజర్ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాజాగా ఈకేసును సీసీఎస్‌కు బదిలీ చేయటంతో సుకేతు అనిల్‌షా, ఉదయ్‌కుమార్ శెట్టి, బబ్బూరి శ్రీకాంత్, సత్యనారాయణ, హనుమాన్, అజయ్, చింటు, టింకు, చంద్రపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎంఇ నాచారం శాఖ(03098), ఎన్ఆర్ గార్డెన్స్ ఎదురుగా, నాచారం, హైదరాబాద్-076.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్(3)తో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువతెలిపిన రుణగ్రహీతలు, సహరుణగ్రహీతలు మరియు గ్యారంటర్లు బ్యాంకు నుండి పొందిన రుణ సౌకర్యాలపై అసలు మరియు వడ్డీని చెల్లించుటలో డిఫాల్టు అయినందున సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA) గా వర్గీకరించబడినవి. చివరిసారిగా తెల్సిన వారి చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి నోటీసులు జారీ చేయబడినవి, కాని అవి అందజేయబడక తిప్పిపంపబడినవి. కావున ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ నోటీసు తేది/ ఎన్‌పిఏ తేది	ఆస్తుల /జప్తుచేసుకోబడే ఆస్తుల వివరాలు	బకాయి సొమ్ము
1	**మెసర్స్ శశి రామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్,** గ్రౌండ్ ఫ్లోర్, సి-05, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్, ది అన్నెక్స్ కెపిహెచ్‌బి కాలని, ఫేజ్-13, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. భాగస్వాములు: **1) శ్రీ తిక్కవరపు అభిరామ్ రెడ్డి,** విల్లా నెం.113, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్, కెపిహెచ్‌బి కాలని, ఫేజ్-13, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500072. **2) శ్రీ తిక్కవరపు కేశవరెడ్డి,** విల్లా నెం.113, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్, ది అన్నెక్స్ కెపిహెచ్‌బి కాలని, ఫేజ్-13, కూకట్‌పల్లి, హైదరాబాద్- 500085. ఖాతా నెం.40984580662 డిమాండ్ నోటీసు తేది: 31-8-2024 ఎన్‌పిఏ తేది: 30-8-2024	1) బ్యాంక్ ఫైనాన్స్‌తో కొనుగోలు చేయబడిన వాహనాల హైపోతికేషన్. 2) TS07UL5504, TS07UL5505, TS07UL5506, TS07UL5507, TS07UL5508, TS07UL5510, TS07UL5511, TS07UL5512, TS07UL5513 మరియు TS07UL5514 3) వాహన మోడల్ టాటా టిప్పర్స్ ప్రైమా 2830కె ఐబిఎస్ VI హెచ్‌ఆర్16ఆర్‌టి	31-8-2024 నాటికి రూ. 3,41,28,973/- + దీనిపై వడ్డీ, చార్జీలు మరియు సంభవనీయ ఖర్చులు

ప్రదేశం: హైదరాబాద్. తేది: 15.10.2024 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎస్ఎంఇ నాచారం శాఖ, ఎన్ఆర్ ఫంక్షన్ హాల్, హైదరాబాద్-500076.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్(3)తో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా దిగువతెలిపిన రుణగ్రహీతలు, సహరుణగ్రహీతలు మరియు గ్యారంటర్లు బ్యాంకు నుండి పొందిన రుణ సౌకర్యాలపై [illegible] (NPA) గా వర్గీకరించబడినవి. చివరిసారిగా తెల్సిన వారి చిరునామాలకు [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారికి [illegible] ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ నోటీసు తేది/ ఎన్‌పిఏ తేది	ఆస్తుల వివరాలు/ జప్తుచేసుకోబడే స్థిరాస్తుల చిరునామా	బకాయి సొమ్ము
1	మెసర్స్ [illegible] ప్రై.లి., [illegible] సికింద్రాబాద్-500003. గ్యారంటర్లు: 1) శ్రీమతి [illegible], ఫ్లాట్ నెం.405, [illegible] 2) శ్రీ [illegible] 3) శ్రీ [illegible] ఖాతా నెం. 41404336751, 42822131379. డిమాండ్ నోటీసు తేది: 2-9-2024 ఎన్‌పిఏ తేది: 31-8-2024	1) శ్రీమతి [illegible] భర్త శ్రీ జి.మహేష్ రెడ్డి పేరిట సబ్‌రిజిస్ట్రార్ [illegible] 29-9-2008 తేదీనాటి సేల్‌డీడ్ [illegible] లో ఇప్పుడు లభించే లేదా ఇకమీదట [illegible] సౌకర్యాలను వినియోగించుటకు [illegible] ఏరియాలుగల ఫ్లాట్ కొరకు [illegible] చ.అ. విస్తీర్ణం (కామన్ ఏరియాలు [illegible] అపార్ట్‌మెంట్స్‌లోని 3వ అంతస్తులో నివాస [illegible] ఉత్తరం: ఖాళీ, దక్షిణం: 5 అ. వెడల్పు [illegible] ఖాళీ మరియు ఫ్లాట్ నెం.305. 2) [illegible] రెడ్డి పేరిట జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, [illegible] రిలీజ్‌డీడ్ నెం.10975/2022 ద్వారా, [illegible] జిహెచ్ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్, [illegible] 51లలో 33689.23 చ.మీ.లకు [illegible] అవిభాజ్య భూమి వాటాతోపాటు [illegible] ఫ్లోర్లపైన 2680 చ.అ. విస్తీర్ణం, [illegible] (పిటిఐఎస్ [illegible]) అంతస్తునందు ఫ్లాట్ నెం.405 యావత్తు, [illegible] దక్షిణం: ఖాళీ స్థలం, తూర్పు: ఖాళీ [illegible] మరియు ఫ్లాట్ నెం.6.	2-9-2024 నాటికి రూ. 2,89,63,717/- + దీనిపై వడ్డీ, చార్జీలు మరియు సంభవనీయ ఖర్చులు

సదరు నోటీసుకు [illegible] తేది నుండి 60 రోజుల్లోగా బకాయి సొమ్మును [illegible] ఇందుమూలముగా తెలియజేయడమైనది. లేనియెడల [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13 [illegible] చర్యలు తీసుకోబడును.

తేది: 15.10.2024 ప్రదేశం: హైదరాబాద్
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆరోగ్యకరమైన వెన్నెముక... ఆరోగ్యకరమైన జీవితం!

CITIZENS SPECIALTY HOSPITAL

డాక్టర్ రాజేష్ రెడ్డి సన్నారెడ్డి
సీనియర్ కన్సల్టెంట్ - బ్రెయిన్, స్పైన్ & ఎండోవాస్కులర్ న్యూరో సర్జన్



1 వెన్నునొప్పికి కొన్ని సాధారణ కారకాలేవి?

వెన్నునొప్పికిగల కొన్ని సాధారణ కారకాలలో:
> అధ్వానమైన భంగిమ లేదా పని ప్రదేశంలో సదరు వ్యక్తి సామర్థ్యం
> స్థిరమైన జీవనశైలి
> కండరాలు అధిక శ్రమకు గురికావడం లేదా బెణుకులు
> వెన్నుపూసల నుండి కందరం బయటికి రావడం
> వెన్నుపూసలు అరిగిపోయే వ్యాధి
> పడిపోయినప్పుడు లేదా ప్రమాదాల వలన గాయాలు
> కండరాలలో ఒత్తిడికి సంబంధించిన ఆందోళన

2 కూర్చునేప్పుడు నా భంగిమను ఎలా మెరుగు పరుచుకోగలను?

కూర్చునేప్పుడు భంగిమను మెరుగు పరుచుకొనుటకు:
> మీ వీపును నిటారుగా ఉంచండి మరియు భుజాలను సడలించండి కాని వంగిపోరాదు.
> నేలపై మీ పాదాలు సమతలముగా ఉండేలా చూసుకోండి
> మీ వెన్నుకు సహజ కోణంలో ఆసరాగా ఉండే కుర్చీని వాడండి
> మీ కాళ్ళను వంచదకుండా మీ మోకాళ్ళను 90 డిగ్రీల కోణంలో ఉంచండి
> నిలబడినప్పుడు ప్రతి 30 నిమిషాల కొకసారి కాళ్ళకు విశ్రాంతి నివ్వండి

3 వెన్నెముక ఆరోగ్యానికి ఉత్తమ వ్యాయామాలేవి?

వెన్నెముక ఆరోగ్యానికి సహకరించే వ్యాయామాల్లో:
> వెన్నెముకకు బలాన్నిచ్చే వ్యాయామాలు: ప్లాంక్‌లు, పెల్విక్ టిల్ట్‌లు మరియు బ్రిడ్జిలు.
> సులభంగా వంగే వ్యాయామాలు: యోగా మరియు స్ట్రెచింగ్ అనేవి వెన్నుకు నమ్యతను అందిస్తాయి.
> తక్కువ ప్రభావంగల ఏరోబిక్ వ్యాయామాలు: నడక, ఈత మరియు సైక్లింగ్ అనేవి రక్తప్రసరణను మెరుగువరచుట మరియు వెన్నుపై ఎక్కువ వత్తిడి పడకుండా కండరాలను దృఢంగా ఉంచుటలో దోహదపడతాయి.

4. వెన్నెముకపై అధ్వానమైన భంగిమ యొక్క దీర్ఘకాలిక ఫలితాలెలా ఉంటాయి!

> దీర్ఘకాలిక వెన్ను మరియు మెడనొప్పి
> వెన్నెముక పట్టుకోల్పోవడం
> వెన్నుపూసల నుండి కందరం బయటికి రావడం లేదా కీళ్ళవాపు లాంటి అరిగిపోవు స్థితులు పెరిగే ముప్పు
> చలనశీలత మరియు వంగే గుణం తగ్గిపోతుంది.
> కుంచించుకుపోయిన ఛాతీ కుహరం కారణంగా ఊపిరితిత్తుల పనితీరు తగ్గుతుంది

5. వెన్నెముకను సాంకేతికత (స్మార్ట్‌ఫోన్లు మరియు ల్యాప్‌టాప్‌లు లాంటివి) ఎలా దెబ్బతీయగలవు?

స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు లేదా టాబ్లెట్లు నిరవధికంగా వాడటం వలన టెక్ నెక్‌కు దారితీయగలదు, అనగా తలను ముందుకు వంచడం మరియు క్రిందికి చూడడం వలన అధిక శ్రమ కలుగుతుంది. ఫలితంగా:
> మెడ నొప్పి మరియు బిగుసుకుపోవడం
> భుజం నొప్పి, తలనొప్పి, వెన్ను పట్టుకోల్పోవడం.
> ముందుకు వంగిపోయిన భుజాలు.

దీనిని నివారించుటకు నిటారుగా కూర్చోవడం లేదా నిల్చోవడం, డివైస్‌లను కంటి ఎత్తులో ఉంచడం మరియు పనిచేయునప్పుడు తరచూ విశ్రాంతి తీసుకోవడం చేయవలెను.

6. వెన్నెముక ఆరోగ్యంపై పోషకాహారం పాత్ర ఎలాంటిది?

> ఎముక బలం కొరకు కాల్షియం మరియు విటమిన్ డి లాంటి అత్యవసర పోషకాలు తీసుకోవలెను.
> యాంటి ఇన్‌ఫ్లమేటరీ డైట్‌తో ఎర్రబారడం, మంటను తగ్గించవచ్చును, ఇది అర్థరైటిస్ లాంటి స్థితిని నివారించుటలో సహాయపడగలదు.
> వెన్నుపై ఒత్తిడిని తగ్గించుటకు, ఆరోగ్యకరమైన బరువును నిలుపుకోవడం.

7. వెన్నునొప్పికొరకు నేను ఎప్పుడు డాక్టరును సంప్రదించవలెను?

> నొప్పి అనేది తీవ్రంగా ఉండి విడవకుండా కొద్ది వారాలకు మించి ఇబ్బంది పెడుతున్నప్పుడు.
> మీ కాళ్ళలో తిమ్మిరి, పోట్లు లేదా బలహీనత అనిపించినప్పుడు.
> నొప్పి మీ కాళ్ళ క్రింది వరకు పాకినప్పుడు (సయాటిక).
> మీకు నడవడం లేదా నిల్చోవడం కష్టమైనప్పుడు.

ఈనొప్పితో పాటు జ్వరం, చెప్పజాలని బరువు నష్టం లేదా మూత్రాశయం/ప్రేగుల నియంత్రణ కోల్పోవడం ఉంటాయి.

నల్లగండ్ల, శేరిలింగంపల్లి, హైదరాబాద్ - 500019.
7331 19 19 19
Follow us on:
ADVERTISEMENT

(c) eenadu

అంబేడ్కర్ వర్సిటీ డిగ్రీ, పీజీ ప్రవేశ గడువు పెంపు

జూబ్లీహిల్స్: వర్సిటీలో డిగ్రీ, పీజీల్లో చేరడానికి చివరి తేదీని అక్టోబరు 30 వరకు పొడిగించినట్లు ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఇ.సుధారాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ రుసుం చెల్లించాలని, అంతకుముందు చేరిన విద్యార్థులు సైతం అక్టోబరు 30 లోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. వివరాలకు అధ్యయన కేంద్రం లేదా 7382929570/580, 04023680222/333/444/555 లేదా టోల్‌ఫ్రీ 18005990101 లేదా వెబ్‌సైట్ www.braouonline.in, www.braou.ac.in లో పరిశీలించాలన్నారు.

నిర్యాణం



శ్రద్ధాంజలి
గైనకాలజిస్ట్‌గా ఎంతోమందికి సేవాభావంతో వైద్య సేవలు అందించి, అందరి మన్ననలు పొందిన మీరు, చెరగని చిరునవ్వుతో మా అందరికీ ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు పంచిన మీరు మా హృదయాలలో ఎల్లప్పుడు నిలిచి ఉంటారు. భగవంతుని దివ్య సన్నిధికి చేరిన మీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..
కుమారుడు : అనీష్ వెంకట్రామన్
కుమార్తె : నిత్య అగ్రవాల్
కోడలు : అమూల్య
అల్లుడు : అమిత్
మరియు బంధుమిత్రులు
డాక్టర్ బాలాకుమారి
గైనకాలజిస్ట్
రమణ మెటర్నిటీ నర్సింగ్ హోమ్, తిలక్‌నగర్, హైదరాబాద్
జననం: 4-6-1948 మరణం: 13-10-2024




9వ వర్ధంతి
ఉన్నత ఆశయాలతో జీవించి, చురుకైన నైజంతో అందరితో కలివిడిగా ఉంటున్న మీరు మమ్ము వీడి నేటికి 9 సం॥లు గడిచినను మీ దివ్య ఆశీస్సులు మాకు ఎల్లప్పుడూ ఉంటాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ కోమటి సత్యనారాయణ గారు
టీఆర్ఎస్ నాయకులు, సోమాజిగూడ
మరణం: 16.10.2015
కుమారుడు: కోమటి అవినాష్
మరియు
కుటుంబ సభ్యులు



పెద్దకర్మ
చిరునవ్వుకు ప్రతిరూపమై అందరినీ ఆప్యాయంగా పలకరించి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మీ అకాలమరణం మమ్మల్ని కలచివేస్తుంది. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో
భార్య: అక్కసాని క్రిష్ణవేణి
కుమారులు - కోడళ్ళు
అక్కసాని ప్రదీప్‌రెడ్డి - జ్యోతిరెడ్డి
అక్కసాని సందీప్‌రెడ్డి - గౌతమిరెడ్డి
మనుమరాళ్ళు: ఆనిక, అమైర మనుమళ్ళు: అర్పున్, అవ్యాన్
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు
అక్కసాని అశోక్‌రెడ్డి
ఇన్ముల్‌నర్వ, కొత్తూరు, షాద్‌నగర్.
జననం: 12-08-1955, మరణం: 7-10-2024
కార్యస్థలం: నేడు బుధవారం 16-10-2024, పాపడమ్స్ బ్లూ రెస్టారెంట్, కొత్తపేట, హైదరాబాద్ నందు పెద్దకర్మ జరుపబడును.

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
పై సమాచారం సంబంధీకులందరికి చేరాలి ఎలా?
మీ ప్రయత్నానికి ఒక సులభ మార్గం
ఈనాడు లో ప్రకటన ఇవ్వడం ద్వారా
మీ సమస్యకు పరిష్కారం లభించును.
GST 5% అదనం
ఈనాడు హైదరాబాద్ సిటీలో కలర్ ప్రకటన రేటు చాలా తక్కువ
99635 22257
L.B.Nagar & Uppal: 90000 15736
Ameerpet, Oldcity & Sec-bad : 80085 97633
Kukatpally : 8008515142

బెంగాల్‌లో జూనియర్ వైద్యుల డిమాండ్లు నెరవేర్చాలి



నిరాహార దీక్ష చేస్తున్న ఐఎంఏ, టీ జూడా ప్రతినిధులు

సుల్తాన్‌బజార్: కోల్‌కతాలో హత్యాచారానికి గురైన వైద్యురాలి కుటుంబానికి న్యాయం చేయాలని, వైద్యుల రక్షణ కల్పించేందుకు చర్యలు తీసుకోవాలంటూ అక్కడి జూడాలు డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. తొమ్మిది డిమాండ్లతో బెంగాల్ జూనియర్ వైద్యులు కొనసాగిస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావంగా ఐఎంఏ ప్రతినిధులు, జూనియర్ వైద్యులు మంగళవారం కోఠిలోని ఐఎంఏ భవన్‌లో 12 గంటల నిరాహార దీక్ష చేపట్టారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డా.కాళీప్రసాదరావు, డా. విజయ్‌రావు, టీ జూడా ప్రతినిధులు జి.శ్రీనివాస్, రాహులు, ఇసాక్ న్యూటన్ మాట్లాడుతూ.. న్యాయమైన డిమాండ్లతో 10 రోజులుగా బెంగాల్‌లో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జూడాల ఆరోగ్యం క్షీణిస్తున్నా.. అక్కడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఐఎంఏ ప్రతినిధులు డా. దయాళ్‌సింగ్, డా. దిలీప్ భానుషాలి, డా. ధనశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెముక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు



కార్యక్రమంలో డా. గురువారెడ్డి, వైద్య నిపుణులు

బేగంపేట: వెన్నెముక సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దని కిమ్స్, సన్‌షైన్ ఆసుపత్రి ఎండీ, సన్‌షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్‌స్టిట్యూట్ ఛైర్మన్ డా.ఎ.వి.గురువారెడ్డి హెచ్చరించారు. ప్రపంచ స్పైన్ డే సందర్భంగా బేగంపేటలోని కిమ్స్, సన్‌షైన్ ఆసుపత్రిలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా.గురువారెడ్డి మాట్లాడుతూ.. దేశ జనాభాలో 60 శాతం మంది ఏదో ఒక సమయంలో వెన్నెముక సంబంధిత సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయన్నారు. రోజురోజుకు పెరుగుతున్న వెన్నెముక సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. డా. ఎ.దినకర్, డా.పి.వి.సత్యనారాయణమూర్తి, డా.హిమాన్షు ప్రసాద్, డా.డి. ఆంజనేయులురెడ్డి, డా.మురహరి, డా.ఎల్.జయప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణికి భారీగా తరలివచ్చిన వీఆర్ఏలు



మాట్లాడుతున్న ఐఏఎస్ అధికారి దివ్య

సోమాజిగూడ, న్యూస్‌టుడే: ప్రజాభవనంలో మంగళవారం ప్రజావాణికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీఎత్తున వీఆర్ఏలు తరలివచ్చారు. 61 ఏళ్ల పైబడిన 3,797 మంది వీఆర్ఏ వారసులకు కారుణ్య నియామకాలకు ఉత్తర్వులు జారీ చేసిన జీవో 81, 85 వెంటనే అమలు చేయాలని ప్రజాభవన్ ఇన్‌ఛార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేకాధికారి దివ్యను కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రితోపాటు సబ్ కమిటీ దృష్టికి తీసుకెళతామని వారు హామీ ఇచ్చారు. యూరోపియన్ దేశాల్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామని బంజారాహిల్స్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ తమను తమ వద్ద పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేసి ముఖం చాటేసిందని బాధితులు విన్నవించగా వారికి నగర సీపీకి లేఖ రాస్తామన్నారు. మంగళవారం మొత్తం దరఖాస్తులు 406 అందాయి.

పెండింగ్ ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు విడుదల చేయండి

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఆరేళ్లుగా రూ.8 వేల కోట్లకుపైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ (టీపీటీఎల్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ ఎ.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రవేశ పరీక్షలు రాసి, ఉన్నత చదువులకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పేద విద్యార్థులు అప్పులు చేసి మరీ కళాశాలలోని తమ సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని అన్నారు. జీతాలు కూడా చెల్లించలేమంటూ ఇప్పటికే కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చారని అన్నారు.

కాలుష్య తనిఖీలకు ఆమడ దూరం

ఈనాడు, హైదరాబాద్

- పీయూసీకి వాహనదారుల అనాసక్తి
- ఉచిత డ్రైవ్‌లో పాల్గొన్నది 390 వాహనదారులు

కాలుష్య తనిఖీలకు గ్రేటర్‌లోని వాహనదారులు ఆమడ దూరం ఉంటున్నారు. ఉచిత డ్రైవ్ నిర్వహించినా స్పందించడం లేదు. ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి గ్రేటర్‌లోని ఆరు ప్రాంతాల్లో ఉచిత పీయూసీ (పొల్యూషన్ అండర్ కంట్రోల్ డ్రైవ్) నిర్వహించింది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌లో భాగంగా సెప్టెంబర్ 7న ఈ డ్రైవ్‌ను నిర్వహిస్తే కేవలం 390మంది వాహనదారులు మాత్రమే తనిఖీలు చేయించుకున్నారు. గ్రేటర్‌లో 80 లక్షలకు పైగా వాహనాలుంటే పాల్గొంది 0.005శాతం మాత్రమే. దీన్నిబట్టి పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఉచిత డ్రైవ్ నిర్వహించిన ప్రాంతాలివే..: కాలుష్య ఉద్గారాలతో ఇంధన సామర్థ్యం, ఆరోగ్యంపై ప్రభావంతోపాటు నేషనల్ క్లీన్‌ఎయిర్ ప్రోగ్రామ్‌పై అవగాహన కల్పించేందుకు పీసీబీ ఈ ఉచిత డ్రైవ్‌ను చేపట్టింది. ఎల్బీనగర్ క్రాస్‌రోడ్స్, ఉప్పల్ భగాయత్, నాంపల్లి పోలీస్ కంట్రోల్ రూమ్, ప్రసాద్ ఐమాక్స్, దుర్గం చెరువు సమీపంలో, మియాపూర్ మెట్రోస్టేషన్ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమానికి సగటున 80మంది కూడా రాలేదు. పీయూసీ సర్టిఫికేట్, తనిఖీలు చేయించుకున్నారనే అంశంలో నిఘా లేకపోవడంతో డొక్కు వాహనాలు రోడ్డెక్కి కాలుష్యాన్ని పెంచేస్తున్నాయి. నగరంలో 70శాతం వాహనదారులు పీయూసీ తనిఖీలకు ఆసక్తి చూపడం లేదని, కాలుష్య ఉద్గారాల నమోదును దాచిపెడితే రూ.2వేల నుంచి రూ.5వేల వరకు జరిమానా పడొచ్చని హెచ్చరిస్తున్నారు.



నగరంలోని వాహనాలతో వెలువడుతున్న కాలుష్య ఉద్గారాలు (శాతాల్లో)	
కార్బన్‌డయాక్సైడ్	61.4
హైడ్రోకార్బన్‌లు	34
సల్ఫర్‌డయాక్సైడ్	0.54
సస్పెండెడ్ పార్టిక్యులేట్ మ్యాటర్	0.18
లెడ్	0.023

ప్రస్తుత వాహనాల సంఖ్య	
ఆటోలు	1,08,710
కాంట్రాక్టర్ క్యారేజీలు	6,947
పాఠశాలల బస్సులు	15,513
గూడ్స్ వాహనాలు	3,17,180
మాక్సీ క్యాబ్‌లు	15,744
మోటార్ క్యాబ్‌లు	81,276
మోటారు కార్లు	14,95,121
మోటారు సైకిళ్లు	59,83,443
ప్రయివేటు సర్వీసు వాహనాలు	2,300
స్టేజీ క్యారేజీలు	8,548
ట్రాక్టర్లు, ట్రాలీలు	46,192
ఈ-రిక్షాలు, ఈ-కార్ట్‌లు	41
ఇతర వాహనాలు	40,676

సుస్థిరాభివృద్ధిలో భారతీయ ప్రమాణాలు కీలకం



మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సోమాజిగూడ: సుస్థిర ప్రపంచాన్ని నిర్మించడంలో భారతీయ ప్రమాణాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేర్కొన్నారు. కేవలం నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగిస్తామని, నాణ్యమైన వాతావరణాన్ని రూపొందించేందుకు సహకరిస్తామని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత కట్టుబాటు పెట్టుకోవాలన్నారు. మంగళవారం సోమాజిగూడలోని కత్రియ హోటల్లో భారతీయ ప్రమాణాల బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవానికి హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్రపంచ ప్రమాణాల దినోత్సవ సందేశంతో పాటు 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా.జి.మల్సూర్ మాట్లాడుతూ.. పారిశ్రామిక విధానాలు మారుతున్నాయని, సుస్థిరాభివృద్ధి లక్ష్య సాధనలో తమ పాత్ర ఉంటుందన్నారు. బీఐఎస్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ కార్యక్రమ సందేశాన్ని వివరించారు. బీఐఎస్ విద్యాలయాల్లో స్టాండర్డ్స్ క్లబ్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మౌలాలి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు స్వాతి, వివిధ కళాశాలల అధ్యాపకులు డాక్టర్ వై.వాసుదేవరెడ్డి, డాక్టర్ నరహరి సుజాతను సత్కరించారు.

దివ్యాంగులకు అతీతమైన శక్తి ఉంది

ఖైరతాబాద్: దివ్యాంగులకు అతీతమైన శక్తి ఉందని గవర్నర్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించగల సామర్థ్యం వారి దివ్య శక్తితోనే సాధ్యమౌతుందన్నారు. దృష్టి లోపం ఉన్నవారి సంక్షేమానికి కట్టుబడి ఉన్న పలు ఎన్జీఓల సహకారంతో ఫ్రెండ్లీ ఎన్విరాన్‌మెంట్ ఫర్ డిజెబుల్డ్ రాజ్‌భవన్ క్వార్టర్స్ సమీపంలోని సంస్కృతి భవన్‌లో 'వైట్ కేన్ డే-2024' కార్యక్రమం నిర్వహించింది. గవర్నర్ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, సంయుక్త కార్యదర్శి భవానీ శంకర్, ఐటీ కమిషనర్ జీవన్‌లాల్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు.

లండన్‌లో అలయ్ బలయ్



లండన్‌లో తొలిసారిగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించినట్టు లండన్‌వాసి సిక్కా చంద్రశేఖర్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సౌతాల్ మాజీ ఎంపీ వీరేంద్రశర్మ ఈ కార్యక్రమానికి హాజరయ్యారని వెల్లడించారు. యూకే నలుమూలల నుంచి డాక్టర్లు, ఇంజినీర్లు, వ్యాపారవేత్తలు, రాజకీయ ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. – ఈనాడు, హైదరాబాద్

ఏపీ వరద బాధితులకు విరాళం



ఏపీ సీఎం చంద్రబాబునాయుడుకు చెక్కు అందజేస్తున్న సికింద్రాబాద్ వాసులు

లాలాపేట: ఏపీలో వరద బాధితులకు సికింద్రాబాద్‌కు చెందిన పలువురు చంద్రబాబు అభిమానులు, తెదేపా నాయకులు విరాళం అందజేశారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం కలిసి రూ.5లక్షల చెక్కు, రూ.లక్ష నగదు అందించారు. విరాళాలు అందించిన వారిలో తెదేపా సికింద్రాబాద్ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వల్లారపు శ్రీనివాస్, సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు జీవీ కృష్ణ, పరిటాల విజయ్‌కుమార్, సీతారామయ్య, నరేంద్రబాబు, ప్రసాద్, చంద్రమౌళి ఉన్నారు.

రూ.10 నాణేలు తీసుకోండి : యూబీఐ



దుకాణదారుకు నాణేలిస్తున్న అధికారులు

ఈనాడు, హైదరాబాద్: రూ.10 నాణేలు చెల్లుబాటు విషయంలో జనాల్లో ఉన్న గందరగోళాన్ని తొలగిస్తూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోనల్ కార్యాలయం ప్రచార కార్యక్రమం చేపట్టింది. 'రూ.10 నాణెం స్వీకరిస్తాం' పేరుతో మంగళవారం వేర్వేరు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిర్వహించింది. 'మేము తీసుకుంటాం.. మీరు తీసుకోండి' అంటూ అధికారులు నినాదాలిచ్చారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
కిరాణా వ్యాపారం చేస్తున్నవారికి అధిక లాభాలు సంపాదించుకునేందుకు సువర్ణ అవకాశం. ప్రాంతాల వారీగా మినీ సూపర్ మార్కెట్ ఇవ్వబడును. నిరుద్యోగులు స్త్రీ పురుషులు. ✆ 9963310222.

BUSINESS OFFER
Income with/ without invstmnt. Small/ Medium/ Big & Home based Opportunities. We provide best income ways. Ph:6371797847

PERSONAL CLASSIFIEDS

LOST
I, Mazhar Ali Mohammed S/o Mohammed Jahangir Ali have lost my SBI Life Police # 53361640110. If found call 9885009776.

PEOPLE CARE

OLD AGE HOME
సుజాత హోంకేర్ వృద్ధులను, పేషంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి & వంటలో అనుభవం ఉన్న పనివారిని పంపగలము. @ నాగోల్. Ph: 7396140533, 8688010021.
వృద్ధులు, NRI's, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్, ఉప్పల్ & ECIL- కీసర రోడ్, చీర్యాల్ X రోడ్. భోజన వసతితో. Ph: 7981467036, 9391039990, 8074327715.

ఓమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

PLOT FOR SALE

GHATKESAR
శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే బిబి నగర్ టౌన్, AIMS అతి సమీపంలో, HMDA & RERA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్లు కలవు. గే॥ క॥ ఆల్ డె॥ స్పాట్ రిజి॥. బ్యాంక్ లోన్, ఫ్రీ సైట్ విజిట్. Ph: 9989032598.

HAYATHNAGAR
గజము 2500/- విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ స్విమ్మింగ్‌పూల్, కాటేజీ 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలు 1210 గ. (10 గుంటలు) ప్లాట్ అమ్మకం. Ph: 9390261598.

SAGAR ROAD
Residential Plot -174, 266.66 Sq.yds N/E corner @ chaitanya ngr beside B.N.Reddy Ngr for sale. Ph: 9440422448

SHADNAGAR
Shadnagar from 28 km 3K per Sq.yd Local 22K Highway facing 33K & Siddipet from 15 km 3K per sq.yd & AP. TG District Plots Avbl 2 BHK house 34 Lakhs. 9618463122.

BOOK YOUR CLASSIFIED Ad ₹1450/- (5 Lines B/w)
3 Ads Package ₹ 3695/-
7 Ads Package ₹ 8580/-
★ GST 5% Extra
Ph: 040- 23440304, 23318181, Extn: 6422
Through Online
www.eenaduclassifieds.com

దీపావళి- ఆఫర్: షాద్‌నగర్ దగ్గర DTCP & RERA వెంచర్లో 150- చ॥గ॥ ప్లాట్ కొన్నవారికి 30 గ్రాముల బంగారం-ఫ్రీ, స్పాట్-రిజి. డైరెక్ట్- కం. Ph: 9949695027 నో- ఏజెంట్స్.

SHANKARPALLI
JB's Infra వారి అతితక్కువ ధరలో @ మోమిన్‌పేట. DTCP Appvd. ప్రీమియం లేఅవుట్ VKB Dt. Spl ఆఫర్- 7500/- P. Sq.Yd. 9010277299, 9032645065.

GENERAL
గుంటూరు, లాం, లో ఫార్మహౌస్ ప్లాట్స్ 40 Ft. సిమెంట్ రోడ్లతో 750 to 3000 గజాలు ఇంటితో కలవు. సంప్ర: 95021 68948.
VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బందరురోడ్డు, బెంజిసర్కిల్‌కి 5కి. మీ., నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP & APCRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/-. సంప్ర: ✆ 78934 21245.

JOBS
Need retired Bank Employees and Home Makers please contact: 9248303929, 6304994315. Good salary + incentives.
Wanted 1000 Candidates Inter/ any Degree (Pass or Fail) Age 18 to 50 Yrs. Male & Female. Mobile application based GHMC Survey 17,000/- Salary in Hyderabad. ✆ 8367048979, 9177219528.
Wanted Storekeeper for an Organic store in Bandlagudajagir, Rajendra nagar. Computer Knowledge must Req. 9695670567.
కృష్ణ డైమండ్స్ కొండాపూర్ జ్యువలరీ షాపులో పనిచేయుటకు 2-3 అనుభవం గల డ్రైవర్లు & హౌస్ కీపర్స్ కావలెను. మంచి జీతం+ ESI, PF కలదు. ఆసక్తి గలవారు. Ph: 9246396192

ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్. Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 9441444567.
జైపూర్‌లో స్పెషల్ బిర్యానీ చేయడానికి అనుభవం గల నిపుణులు కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Contact: 9829057618.
కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995365999.
APలో అతిపెద్ద బేకరీ VM బేకరీ. ప్రొడక్ట్స్ - బ్రెడ్స్, కేక్స్, బిస్కట్స్ సేల్స్ కొరకు సేల్స్‌మెన్, మేనేజర్స్ కావలెను. టూవీలర్ ఉన్న వారికి ప్రాధాన్యత. ✆ 74164 56679, 98497 11799.
మసాబ్‌ట్యాంక్, షేక్‌పేట్, మెహిదీపట్నం, నాగోల్, మణికొండ, అత్తాపూర్ ఏరియాలలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. Ph: 9100070822/9347070232
శ్రీ సుప్రభాత్ కంపెనీలో మేనేజర్స్‌గా పనిచేస్తూ నెలకు 60,000/- ఆపైన సంపాదన కొరకు 35 సం॥ పైబడిన స్త్రీ/పు కావలెను. ✆ 9030765500, 9032562646.
పంజాగుట్టలో హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్ & మాదాపూర్, మేడ్చల్, పోరంమాల్, నార్సింగి, పంజాగుట్టలో హౌస్‌కీపింగ్ లేడీస్/ బాయ్స్ కావలెను. @ SBN సెక్యూరిటీ. Ph: 8790888171, 9121949397.
హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషెంట్స్ను / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96402 58899, 96404 68899.
శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.
జూబ్లీహిల్స్‌లో ఇంట్లో ఉండి పనిచేయుటకు అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. మంచిజీతం+ వసతి ఇవ్వబడును. సం॥ ✆ 9959592959, 8886957837.

MARKETING/ SALES
Urgent Requirement M/F candidates at Begum Bazar 11 pm to 8 pm salary starting 13k to 16k. contact: 8008988139.

రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి / యువకులు కావలెను. శాలరీ+ కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (freshers only). Ph: 9866434196

FACULTY/ TEACHERS
Teachers for VI-X Hindi, I-VII Maths, Spoken English (Lady), Pre-Primary. Sai GHS, Haripuri, LBNR. Ph: 9849668825/ 9989958031
Wanted Teachers for High School Telugu, Middle School English, Maths and Primary Teachers. Contact immediately at Greenfield Global School, Madhapur. Cell: 9989213162, 8106597712.
Req. Exp. Teacher for Higher (VI-X) Math, Hindi, Chemistry, Social Sal: 25-35k & Primary English, Science, Math Sal: 15-20k. along with Originals. Sri Chaitanya High School, Opp Uppal Bus Depot. Ph: 040- 35727540, 8897657455. srichaitanya84@gmail.com

DRIVERS
హెవీ గూడ్స్ లైసెన్సు కలిగిన డ్రైవర్లు కావలెను. (మంచి జీతం, సదుపాయములతో కలదు) సం. 9652425139, 8125075590.
ప్రముఖ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ MD గారికి కారు డ్రైవర్ కావలెను. వయస్సు 30-50 సం॥లు. కొండాపూర్, గచ్చిబౌలిలోని ఉండేవారికి ప్రాముఖ్యత. Phone: 9394462127. వసతి లేదు.
పబ్లికేషన్స్ (బుక్స్) ఆఫీసు నందు పనిచేయుటకు, భర్తకు గూడ్స్ వ్యాన్ డ్రైవింగ్- 20 వేలు, భార్యకు ఆఫీసు క్లీనింగ్- 5 వేలు చిన్న హిందూ కుటుంబం కావలెను. రూమ్ కలదు. S.R నగర్. 9392575657.

ACCOUNTING
Immediate Req: B.Com/ M.Com/ CA(Inter) MBA, Exp 1 yr & above, knowledge in Tally, GST, TDS & IT, Work @ Ameerpet. Ph: 9652889189. Mail CV to: rba_ca@hotmail.com
Wanted Accountant & Telecaller: Accountant Experience in Tally & Telecaller Hindi, English & Telugu must Sunrise Packaging Champapet. Ph: 9032113806.

MEDICAL
Wanted Female Gynaec DMOs, Front Office Executives, Marketing Executives, Office Boys. Southern Gem Hospital, Basheerbagh, Hyd. Call Sainath: 9951964120.
మలక్‌పేట, మూసరంబాగ్, హెగ్డే మెటర్నిటీ నర్సింగ్ హోమ్‌లో పని చేయుటకు, లేడీస్ సూపర్‌వైజర్స్, ఆయాస్, స్టాఫ్‌నర్స్ విత్ ఎక్స్‌పీరియన్స్. Ph: 9949668770, 040-24549575.

SECURITY GUARDS
సికింద్రాబాద్‌లో పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ (పు) Q: డిగ్రీ & శానిటేషన్ సూపర్‌వైజర్స్ & వర్కర్స్ కావలెను. Ph:9346800433, 8555031103

TOURS AND TRAVELS
కార్తీకమాసం జ్యోతిర్లింగాలు భీమశంకర్, త్రయంబకేశ్వర్, ఘృష్ణేశ్వర్, ఔండా నాగనాథ్, పరళీ వైద్యనాథ్, షిరిడి, కొల్హాపూర్, పండరీపూర్, తుల్జాపూర్ + 20 క్షేత్రములు 8 రోజులు మహారాష్ట్ర ఏసీ బస్సు Nov. 4 & 26. లక్ష్మి టూర్స్. ✆ 98662 46466.
సాయి టూర్స్. Oct-16 ఉజ్జయిని, సోమనాథ్, ఓంకారేశ్వర్, ద్వారక, Nov- 2 అష్ట గణపతులు, షిరిడి, భీమశంకర్, మహాలక్ష్మి, Nov: 10 కాశీ 9 నిద్రలు అయోధ్య, Nov 26 కర్ణాటక టూర్. Ph: 9848664831
రామేశ్వరం, కన్యాకుమారి, మదురై, కంచి 10 వేలు, 8 రో॥ 25-11 ★ కాశీ, ప్రయాగ, నైమిశారణ్యం, అయోధ్య 12,500/- ★ 9 రో॥ 17-10. అన్ని టూర్స్ మా స్వంత వంట భోజనం & రూమ్స్. సత్యసాయి. 9618933189.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గాంధీలో ఐవీఎఫ్ కేంద్రం ప్రారంభం



వైద్యులతో మాట్లాడుతున్న మంత్రులు

గాంధీఆసుపత్రి, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం గాంధీ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు. రూ.80 కోట్లతో నిర్మించనున్న విద్యార్థుల వసతి భవనాలకు శంకుస్థాపన చేశారు. 15 రోజుల్లో పేట్లబురుజు మెటర్నిటీ ఆసుపత్రిలోనూ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 6 క్యాన్సర్ కేంద్రాలు, 73 ట్రామా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌లో 32 ఎకరాల్లో రూ.2000 కోట్లతో నిర్మించేందుకు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఐఏఎస్, ఐపీఎస్, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకోవాలని కోరారు.

స్వదేశీ మేళా 23 నుంచి 27 వరకు



వెబ్‌సైట్‌ను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో ఇంద్రసేనారెడ్డి, రచ్చ శ్రీనివాస్, కేశవ్ సోనీ

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 27 వరకు నగరంలోని పీపుల్స్ ప్లాజాలో స్వదేశీ మేళా నిర్వహించనున్నారు. వెబ్‌సైట్‌ను మంగళవారం బర్కత్‌పురలోని తన నివాసంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రారంభించారు. చేతి వృత్తుల వారి ఉత్పత్తులు, వినూత్నమైన సాంకేతిక స్వదేశీ వస్తువులు ప్రదర్శించే ఈ మేళాను ప్రజలు సందర్శించాలని కోరారు.

పౌరహక్కులు కాపాడేందుకు పోరాటం



సాయిబాబా చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

మౌలాలి, న్యూస్‌టుడే: నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సాయిబాబా కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, నిరంకుశ ఎన్డీఏ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి వామపక్షాలు ఒక వేదిక మీదకు రావాలని ఆకాంక్షించారు. సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మారుపాక అనిల్‌కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక ఆలయాల సందర్శనకు ప్రత్యేక రైలు డిసెంబరు 5న ప్రారంభం



గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న రమేశ్ అయ్యంగార్, విగ్నేష్

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: భారతీయ రైల్వే-భారత్ గౌరవ్ రైలు పథకం ద్వారా కర్ణాటకలోని ఆలయాలను 9 రోజులపాటు సందర్శించేందుకుగానూ డిసెంబరు 5న ప్రత్యేక రైలు ప్రారంభించనున్నట్లు ప్రైవేటు సర్వీసు ప్రొవైడర్ సౌత్ స్టార్ రైల్, టూర్ టైమ్స్ సంస్థలు వెల్లడించాయి. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో విలేకరుల సమావేశంలో టూర్ టైమ్స్ తెలుగు రాష్ట్రాల రీజినల్ డైరెక్టర్ రమేశ్ అయ్యంగార్, సౌత్ స్టార్ రైల్ డైరెక్టర్ విఘ్నేశ్ మాట్లాడారు. www.traintour.in లో గానీ 93550 21516 ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని కోరారు.

ఈడీ న్యాయస్థానానికి ముఖ్యమంత్రి హాజరుకావాలని వినతి

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: ఓటుకు నోటు కేసులో ఏ-1గా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈడీ న్యాయస్థానంలో ఐడెంటిఫికేషన్ కోసం హాజరుకావడం లేదని, దీని వల్ల విచారణ ముందుకు సాగడం లేదని ఏ-4 నిందితుడు జెరూసలెం మత్తయ్య తెలిపారు. కొన్నేళ్లుగా వాయిదాలకు తిరుగుతూ.. న్యాయస్థానాల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 16న ఈడీ న్యాయస్థానంలో విచారణకు ముఖ్యమంత్రి హాజరై తనను విముక్తి చేయాలని కోరారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2015లో మొదలైన ఈ కేసు అనేక మలుపులు తిరిగి తన పేరును అన్ని కేసుల్లో కొట్టి వేశారని, నాంపల్లి ఈడీ న్యాయస్థానంలో మాత్రమే పెండింగ్‌లో ఉందని గుర్తుచేశారు.

టీయూసీఐలో ఐఎఫ్టీయూ విలీన సభ 20న



గోడపత్రికలు విడుదల చేస్తున్న సూర్యం, పద్మ, ప్రవీణ్ తదితరులు

నల్లకుంట, న్యూస్‌టుడే: భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టీయూ) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ)లో విలీనం కానుంది. ఈ నెల 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రం వేదిక కానుందని ఐఎఫ్టీయూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కమిటీ అధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ తెలిపారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో సమావేశంలో ఆమె మాట్లాడారు. విలీన సభ గోడపత్రికలు విడుదల చేశారు.

విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహిదీపట్నానికి చెందిన ఆసిఫ్‌ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండె వ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకిలోని విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. అయితే నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3 ఉన్నట్టు చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షల్లో రుజువు కావడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

ఖైరతాబాద్

• ఖైరతాబాద్ • జూబ్లీహిల్స్

లిఫ్టు దారిలా.. ప్రయాణికులు వెళ్లేదెలా?

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: యూసుఫ్‌గూడలోని మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబరు 1530 వద్ద లిఫ్ట్‌లోకి వెళ్లే దారి అధ్వానంగా మారింది. ఇక్కడ మ్యాన్‌హోల్ భాగం దెబ్బతినడంతో లిఫ్ట్ ఎక్కడానికి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టిసారించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.



యూసుఫ్‌గూడ మెట్రోస్టేషన్ లిఫ్ట్‌కు వెళ్లే దారి

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ.10 నుంచి మ.1 గంట వరకు

ఖైరతాబాద్	80085 73345
జూబ్లీహిల్స్	80085 73352
బంజారాహిల్స్	80085 73348

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: ? బంజారాహిల్స్ రోడ్డు నం.4 నుంచి రోడ్డు నం.5కు వెళ్లే దారిలోని హైదర్ మంజిల్ ప్రదేశంలో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో చీకటిపడిన తరువాత రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది.

- నారాయణరావు దేశ్‌ముఖ్, సీనియర్ సిటిజన్, బంజారాహిల్స్

✓ సమస్యను మా దృష్టికి రాలేదు. సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - సుష్మ, మున్సిపల్ ఏఈ (వీధిదీపాల విభాగం), సర్కిల్-18

సంక్షిప్త సమాచారం

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించండి

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: నగరంలోని ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆటో యూనియన్ల నాయకులు జేటీసీ రమేష్‌ను కోరారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని కార్యాలయంలో యూనియన్ల నాయకులు కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. డ్రైవర్లకు ఎలక్ట్రికల్ ఆటోలు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు మీటర్ ఛార్జీలు పెంచాలని, నగరంలో అక్రమంగా నడుస్తున్న వాహనాలను నిషేధించాలని విన్నవించారు.

బకాయిలు విడుదల చేయండి: ఏబీవీపీ

నారాయణగూడ, న్యూస్‌టుడే: దాదాపు రూ. 8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెక్క బాలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తోందని, ఇప్పటివరకు పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. వెంటనే ఉపకారవేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గ్యార్వీ సందర్భంగా అన్నదానం

బోరబండ, న్యూస్‌టుడే: గ్యార్వీ సందర్భంగా మంగళవారం బోరబండ సైట్-1 కాలనీ చిల్లావద్ద మతపెద్దతో కలిసి కార్పొరేటర్ ఎం.డి.బాబాఫసియుద్దీన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం వందలాది మందికి అన్నదానం చేశారు.

డివిజన్‌లో విద్యుత్తు సమస్యలపై వినతి

బంజారాహిల్స్: వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో నెలకొన్న విద్యుత్తు సమస్యలను పరిష్కరించాలని టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీని కార్పొరేటర్ కవితారెడ్డి కోరారు. మంగళవారం మింట్ కాంపౌండ్‌లోని ఆయన కార్యాలయంలో ముషారఫ్ ఫారూఖీని కలిసిన కార్పొరేటర్ వినతి పత్రం అందించారు. వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. నూతన విద్యుత్తు స్తంభాలు ఏర్పాటుచేయాలని, బంచ్ కేబుల్‌కు అవసరమైన నిధులను విడుదల చేయాలని కోరారు.

'అమ్మవారి ఆలయం ధ్వంసమైనా సర్కారు మొద్దు నిద్ర'

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని అమ్మవారి ఆలయం ధ్వంసం వెనుక కుట్రకోణం దాగిఉందని భాజపా నాయకురాలు కొంపెల్ల మాధవీలత ఆరోపించారు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వ్యక్తి దేశంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. మంగళవారం బంజారాహిల్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిందితుడిని తీవ్రంగా శిక్షించాలన్నారు. ఇటువంటి దుశ్చర్యలను హిందూ సమాజం హర్షించదన్నారు. అమ్మవారి ఆలయం ధ్వంసమైతే సర్కారు మొద్దునిద్ర వీడకపోవడం దారుణమన్నారు. దేవాలయాలను దేవాదాయశాఖ పరిధి నుంచి తప్పించి స్వతంత్ర వ్యవస్థగా ఉంచాలన్నారు.

దశాబ్దాల ఉద్యానం.. అంతటా అధ్వానం

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: ఆహ్లాదం పంచాల్సిన ఉద్యానం.. అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా, మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రాముఖ్యత కలిగిన ప్రదేశంలో ఉన్నా.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకుండా నిరుపయోగమైంది. అసాంఘిక శక్తులకు అడ్డాగా, విషపురుగులకు నిలయంగా మారి ప్రజలను బెంబేలెత్తిస్తోంది. బంజారాహిల్స్ రోడ్డు నం.11లోని 'పంచవటి కాలనీ పార్కు' పేరిట ఉన్న ఉద్యానం అభివృద్ధికి నోచుకోవడం లేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మారుతున్నా.. హామీలు మాత్రం నెరవేరడం లేదు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

పంచవటి కాలనీ, ఉదయనగర్, గౌరీశంకర్ నగర్‌ల నడుమ దాదాపు మూడు వేల గజాల స్థలంలో ఈ ఉద్యానం అయిదారు బస్తీలు, పలు కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్రాంతంలో ఉద్యానానికి ఇంత పెద్ద స్థలం ఉండటం అరుదు. రెండు దశాబ్దాలకు పైగా అయినా.. నామమాత్రపు అభివృద్ధితో ఈ స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగాయి. చెత్త పేరుకుపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా అక్రమాలకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అర్ధరాత్రి వరకూ మందుబాబుల ఆగడాలు, గంజాయి సేవనం నిత్యకృత్యమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఈ పార్కు మీదుగా రాకపోకలు సాగించేందుకు ప్రజలు, మహిళలు జంకుతున్నారు. చిన్నారుల ఉల్లాసం కోసం ఏర్పాటుచేసిన క్రీడా పరికరాలు చోరీకి గురయ్యాయి. ఉద్యానశాఖ అధికారులు నాటిన మొక్కలతో పాటు పిచ్చి మొక్కలు గుబురుగా పెరగడంతో విషపురుగులకు నిలయమైంది. ఔషధ మొక్కలు పెంచి, ఉద్యానాన్ని అభివృద్ధి పరిస్తే పరిసరాల్లోని ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు సూచిస్తున్నారు.



దెబ్బతిన్న చిన్నారుల ఆట పరికరాలు



పార్కులో చెత్త, పిచ్చిమొక్కలు

అందరి సహకారంతో అభివృద్ధి చేస్తాం



ఉద్యానం అభివృద్ధి విషయంలో కొంత గందరగోళం వాస్తవమే. రూ 60 లక్షలతో పార్కును అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు ఉన్నాయి. పార్కు అభివద్ధికి అవసరమైన డిజైన్ రూపొందిస్తాం. ఓపెన్ జిమ్, చిన్నారుల మానసిక ఉల్లాసం, వయోవృద్ధుల విశ్రాంతి కోసం ఏర్పాట్లు, పాదబాట, ఫౌంటెయిన్, చక్కటి మొక్కలు, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి ఉద్యానాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం. ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లి అందరి సహకారంతో పార్కు అభివృద్ధికి కృషి చేస్తాం.

– మన్నె కవితారెడ్డి, కార్పొరేటర్, వెంకటేశ్వరకాలనీ డివిజన్

ఉపాధి కోర్సుల్లో మహిళలకు శిక్షణ

ఖైరతాబాద్, న్యూస్‌టుడే: మహిళలకు పలు ఉపాధి కోర్సుల్లో అభయ ఫౌండేషన్, పీజేఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఆయా ఫౌండేషన్ల ఛైర్మన్లు బాలచంద్ర, విజయారెడ్డి తెలిపారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని రెండు పడక గదుల నివాస సముదాయంలో ఫౌండేషన్ల ఆధ్వర్యంలో శిక్షణపై స్థానిక మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టైలరింగ్, బ్యూటీషియన్, పేపర్ ప్లేట్స్ తయారీ, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. శిక్షణ పొందిన వారు సొంతంగా వ్యాపారాలు చేసేందుకు అవసరమైన యంత్రాల కొనుగోలుకు ఈ ఫౌండేషన్లు సహకరిస్తాయని వివరించారు. యంత్రాల కొనుగోలుకు 70 శాతం ఫౌండేషన్ భరిస్తే 30 శాతం శిక్షణ పొందిన వారు భరించాల్సి ఉంటుందని వివరించారు. ఆసక్తి ఉన్న మహిళలు, పురుషులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు.



మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న బాలచంద్ర, చిత్రంలో విజయారెడ్డి

పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

ఫిలింనగర్, న్యూస్‌టుడే: ఫిల్మ్‌నగర్‌లో పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ఫిల్మ్‌నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కార్యదర్శి కాజ సూర్యనారాయణ మంగళవారం చీరల్ని పంపిణీ చేశారు. కొన్నేళ్లుగా పారిశుద్ధ్య కార్మికులకు ఏటా చీరలు పంపిణీ చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా పేదలకు చేయూత అందిస్తామని చెప్పారు.



వర్షమొస్తే వరద.. లేదంటే బురద

పంజాగుట్ట, న్యూస్‌టుడే: జీహెచ్ఎంసీ అధికారుల అసంపూర్తి పనులు కాలనీవాసులను ఇబ్బందుల పాల్జేస్తున్నాయి. పంజాగుట్ట ద్వారకాపురి కాలనీ నుంచి సంధ్య అపార్ట్‌మెంట్స్ వైపు వెళ్లే రోడ్డులో ఎప్పుడూ వరద నీరు లేదా బురద నిల్వ చేరుతోంది. ఈ మార్గంలో ప్రయాణించేవారు గత్యంతరం లేక వరద నీటి నుంచి వెళ్లాల్సి వస్తుంది. వరద తగ్గితే బురద పేరుకుపోతుంది. ద్వారకాపురి కాలనీలో ఇటీవల రోడ్డు పనులు పూర్తిచేసిన జీహెచ్ఎంసీ అధికారులు సంధ్యా అపార్ట్‌మెంట్ వైపు పనులను చాలా కాలంగా మొదలుపెట్టలేదు. దీంతో రోడ్డు ఎగుడు దిగుడుగా మారి చిన్నపాటి వర్షం పడినా రోజుల తరబడి వరద, బురద నిల్వ చేరుతుంది. తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు అధికారులను నేరుగా కలిసి ఫిర్యాదు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు సమర్పించినా స్పందన లేదు.



ద్వారకాపురికాలనీ నుంచి సంధ్య అపార్ట్‌మెంట్స్‌కు వెళ్లే రోడ్డులో నిల్వ చేరిన వరద నీరు

ఒకరికొకరు తోడుగా.. గమ్యం వైపుగా..



ఇద్దరూ దివ్యాంగులే. ఒకరిది ఇంధనంతో నడిచే నాలుగు చక్రాలు వాహనం, మరొకరిది శ్రమ శక్తితో వెళ్లే మూడు చక్రాల సైకిలు. ఇద్దరు వెళ్లాల్సిన గమ్యస్థానం ఒకటే అవడంతో ఇలా ప్రయాణిస్తూ హిమాయత్‌నగర్, ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్ కూడలి కనిపించారు.

జిల్లా జూనియర్స్ ఖోఖో జట్ల ఎంపిక నేడు

నారాయణగూడ, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లా జూనియర్స్ ఖోఖో (అమ్మాయిలు, అబ్బాయిలు) జట్ల ఎంపిక ఈ నెల 16న బుధవారం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి పోచప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు జింఖానా మైదానంలో ఈ ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపిక ట్రయల్స్‌లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రం, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ట్రయల్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అక్టోబరు చివరి వారంలో మహబూబ్‌నగర్‌లో జరిగే 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ ఖోఖో పోటీలకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాల కోసం 94406 99225 నంబరులో సంప్రదించాలన్నారు.

లేబుల్ లవ్ 6 వస్త్రోత్పత్తుల ప్రదర్శన ప్రారంభం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: ఆకృతి ఎలైట్ ఆధ్వర్యంలో లేబుల్ లవ్ 6 పేరుతో బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో మంగళవారం వస్త్రోత్పత్తుల ప్రదర్శన ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనలో దీపావళి పండగ నేపథ్యంలో డిజైనర్ దుస్తులు, సంప్రదాయ దుస్తులను ప్రత్యేకంగా ఏర్పాటుచేశారు. దాదాపు 50కి పైగా స్టాళ్లలో వీటిని ఏర్పాటుచేశారు. దుస్తులతోపాటు గృహాలంకరణ ఉత్పత్తులు, బంగారు ఆభరణాలు, సెమీ ప్రీషియస్ ఆభరణాలను ఇక్కడ అందుబాటులో ఉంచారు. నిర్వాహకురాలు శశినెహతా మాట్లాడుతూ పండగ నేపథ్యంలో మగువలకు అవసరమైన అన్ని రకాల ఉత్పత్తులను ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. విభిన్న ప్రాంతాలకు చెందిన వారికి అనుగుణంగా ఉండే దుస్తులను, ఉత్పత్తులను ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.



ప్రదర్శనలో ఆభరణాలు చూపుతున్న శశినెహతా

అధునాతన ఆర్‌డీఎన్ వైద్యచికిత్సతో సాంత్వన



కేర్ ఆస్పత్రి వైద్యుడు డా. పీఎల్ఎన్ కపర్ధి, రోగి, రోగి సహాయకురాలు, వైద్యసిబ్బంది

బంజారాహిల్స్ న్యూస్‌టుడే: బహుళ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న హైదరాబాద్ చిక్కడపల్లి ప్రాంతానికి చెందిన వృద్ధుడికి బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి రోగి ప్రాణాలను నిలబెట్టారు. అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్), మధుమేహం, తీవ్రమైన హృద్రోగ సమస్యలతో బాధపడుతున్న 74 ఏళ్ల వృద్ధుడికి అధునాతన ఆర్‌డీఎన్ (రెనల్ డినర్వేషన్ ట్రీట్‌మెంట్) వైద్యవిధానం ద్వారా చికిత్స అందించి సాంత్వన చేకూర్చారు. బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. అధిక రక్తపోటు, మధుమేహం, కరోనరీ ఆర్టరీ డిసీజ్ తదితర తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధ రోగి గతంలోనే కరోనరీ యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. అయినా ప్రమాదకర రక్తపోటు, ఇతర ఆరోగ్య సమస్యలతో ప్రాణాపాయస్థితిలో ఇటీవల బంజారాహిల్స్‌లోని కేర్ ఆస్పత్రిలో చేరారు. ఈ క్రమంలో రోగి నాన్-ఇస్కీమిక్ హైపర్‌టెన్సివ్ లెఫ్ట్ వెంట్రిక్యులర్ వైఫల్యం ప్రమాదం ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో కేర్ ఆస్పత్రి క్యాథ్‌ల్యాబ్ క్లినికల్ డైరెక్టర్, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డా. పీఎల్ఎన్ కపర్ధి నేతృత్వంలో రోగికి మూత్రపిండ ధమనులపై.. అధునాతన ఆర్‌డీఎన్ వైద్య విధానం ద్వారా 11 సైకిల్ అబ్లేషన్ చికిత్సను అందించారు. అనంతరం వారం రోజుల్లో రోగి రక్తపోటు మెరుగుపడింది. డా. పీఎల్ఎన్ కపర్ధి, డా. అజిత్‌సింగ్ మాట్లాడుతూ తీవ్ర హైపర్‌టెన్సివ్ అనారోగ్యంతో బాధపడుతున్న రోగుల జీవన నాణ్యతను మెరుగుపర్చడంలో ఈ విధానం ఉపయోగపడుతుందని చెప్పారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు



కింగ్‌కోఠిలో స్థానికులు, అధికారులతో మాట్లాడుతున్న మహాలక్ష్మీగౌడ్

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో నిర్లక్ష్యం తగదని హిమాయత్‌నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీగౌడ్ వివిధ శాఖల అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం డివిజన్ పరిధిలోని కింగ్‌కోఠి, పర్దాగేట్, షేర్ గేట్ ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, జలమండలి, శానిటైజేషన్, ఉద్యాన, వీధి దీపాలకు సంబంధించిన అధికారులతో విస్తృతంగా పర్యటించారు. తమ బస్తీలో సీసీ రోడ్డు వేయాలని, డ్రైనేజీ, సీవరేజ్ లైన్లు, కిందికి వచ్చిన చెట్ల కొమ్మలను నరికించాలని, వంగిపోయిన విద్యుత్తు స్తంభాలను సరి చేయాలని లేదా కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్‌కుమార్, సోహెల్ జాబ్రి, మన్సూర్ బిన్, ముజఫర్ బేగం, సోహెల్ అన్సారి, సాద్, నదీమ్, జేఆర్ సందీప్, కొండయ్య, హితేష్, జగదీష్, ఆదర్శ్, స్థానికులు అజ్మత్ అలీ ఖాన్ మెహదీఅలీ, కైసర్ అబూ, అబ్దుల్ రహీం, ఫారూఖ్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

ఆలయాల వద్ద చరవాణుల చోరీలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడిలో దైవదర్శనానికి వచ్చిన ఓ భక్తురాలి చరవాణి మాయమైన సంఘటన జూబ్లీహిల్స్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దాసరి చాందిని ఈ నెల 13న దసరా ఉత్సవాల నేపథ్యంలో దర్శనానికి వచ్చారు. దర్శనం అనంతరం తిరిగి వెళ్లే క్రమంలో తన చేతిసంచిలో చరవాణి పరిశీలించగా కనిపించలేదు. దీంతో ఆమె జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో వివిధ ఆలయాల వద్ద దాదాపు 17 చరవాణులు చోరీకి గురయ్యాయి. ఈ మేరకు బాధితులు జూబ్లీహిల్స్ ఠాణాలో వేర్వేరుగా ఫిర్యాదులు చేశారు. యూసుఫ్‌గూడలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద కారుకు వాహనపూజ చేయించడానికి వచ్చిన ఏఎస్సై డిల్లేశ్వరరావు కుటుంబ సభ్యులకు చెందిన రెండు చరవాణులు మాయమయ్యాయి. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చేతిసంచిలోని డబ్బు, నగలు మాయం

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: మెట్రో స్టేషన్‌లో తమ చేతి సంచులు స్కానింగ్‌కు ఇస్తే అందులోని నగదు, నగలు మాయమయ్యాయని ఓ మహిళ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్‌లోని నక్కలగుట్ట ప్రాంతానికి చెందిన శోభలత తన సోదరి హేమలత పింగళితో కలిసి ఈ నెల 10న బంజారాహిల్స్‌లోని ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రికి కంటి పరీక్షల నిమిత్తం వచ్చారు. అదే రోజు సాయంత్రం జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 5లో మెట్రో రైలు ఎక్కి ఎన్‌జీఆర్ఐ వద్ద దిగి అక్కడి నుంచి రాత్రి వరంగల్‌కు తిరిగి వెళ్లారు. అక్కడికి వెళ్లిన శోభలత చేతిసంచిని పరిశీలించగా అందులో ఉండాల్సిన రూ. 12 వేలు కనిపించలేదు. ఆమె సోదరి తన చేతిసంచి పరిశీలించగా అందులో ఉండాల్సిన దాదాపు రూ.40 వేల విలువైన బంగారు ఆభరణాలు కనిపించలేదు. మెట్రో స్టేషన్‌లో తాము తమ చేతిసంచులను సెక్యూరిటీ స్కానింగ్‌కు ఇచ్చామని, తమకు సెక్యూరిటీ సిబ్బందిపై అనుమానం ఉందటూ సోమవారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

అక్కా అంటూ.. అసభ్య సందేశాలు

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: అక్కా అంటూనే అసభ్య సందేశాలు పంపుతున్న ఓ యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడ నవోదయ కాలనీలో నివసించే ఓ యువతి (23)ని ఇంటికి సమీపంలో నివసించే ఓ దర్జీ కుమారుడు రిషి అక్కా అంటూ పిలిచేవాడు. ఇటీవలి కాలంలో ఆమె చరవాణికి అసభ్య సందేశాలు పంపడం ప్రారంభించాడు. దీంతో ఆమె శుక్రవారం జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు పిలిచి తొలుత కౌన్సెలింగ్ చేసి పెట్టీ కేసు నమోదు చేశారు. దీంతో కక్ష పెంచుకున్న రిషి మంగళవారం ఉదయం యువతి ఇంటి వద్దకు కత్తి తీసుకొని వెళ్లి బెదిరించాడు. దీంతో యువతి పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు రిషిపై కేసు నమోదు చేశారు. అతడు మత్తు పదార్థాలు వాడుతున్నట్లు ఆరోపణలు రావడంతో పరీక్షలు చేయిస్తామని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు చోట్ల నగదు, ఆభరణాల అపహరణ

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ఇంటి తాళాలు పగులగొట్టి ఆల్మారాలో నుంచి నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. రహ్మత్‌నగర్‌లోని ఎస్పీఆర్ హిల్స్‌లో నివాసం ఉండే శ్రీనివాస్ కారు డ్రైవర్. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇంటి సమీపంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించాడు. ఈ నెల 13న రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి విగ్రహం నిమజ్జనానికి వెళ్లాడు. ఈనెల 14న ఉదయం ఇంటితాళం పగులగొట్టి ఉండటంతో సమీపంలోని వారు శ్రీనివాస్‌కు ఫోన్‌చేసి విషయం చెప్పారు. వెంటనే ఇంటికి చేరుకుని చూడగా ఇంటి తాళాలు, అల్మారా పగులగొట్టి ఉన్నాయి. రూ.32 వేల నగదుతో పాటు బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

● అల్మారాలోని లాకర్‌లో భద్రపర్చిన 90 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. మధురానగర్ ప్రాంతంలో ఉప్పలయ్య, భవానీ వృద్ధ దంపతులు నివాసం ఉంటున్నారు. అనారోగ్యం కారణంగా భవానీ గతనెల 15న కుమార్తె ఇంటికి వెళ్లి ఈ నెల 14న తిరిగి వచ్చింది. అల్మారాలోని లాకర్‌లో చూడగా అందులో భద్రపర్చిన 70 గ్రాముల బంగారు గాజులు, 15 గ్రాముల నల్లపూసల గొలుసు, అయిదు గ్రాముల చెవికమ్మలు మాయమయ్యాయి. ఇంట్లో పనిమనిషిపై అనుమానం వ్యక్తంచేస్తూ.. ఉప్పలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధాన రహదారిపై తాగునీటి లీకేజీ

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: తాగునీటి సరఫరా జరిగినప్పుడల్లా లీకేజీ సమస్య తలెత్తడంతో నీరంతా రోడ్డుపై వృథాగా పోతోందని స్థానికులు వాపోయారు. బంజారాహిల్స్ రోడ్డు నం.10 ప్రధాన రహదారిలోని స్టార్ ఆస్పత్రి ఎగువ ప్రాంతంలో (ఇలాహే స్టోర్ ఎదురుగా) తాగునీటి లీకేజీ సమస్య తలెత్తింది. గత రెండు నెలలుగా ఈ ప్రదేశంలో నీటి సరఫరా జరిగిన ప్రతీసారి లీకేజీ కారణంగా నీరంతా రోడ్డుపై వృథాగా పోతోందని స్థానికులు చెబుతున్నారు. లీకేజీ కారణంగా పీడనం తగ్గిపోయి సరిపడా నీరు అందడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జలమండలి విభాగం స్థానిక అధికారులతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రదేశంలో వైట్‌టాప్ సీసీ రోడ్డు ఉందని, సమస్య పరిష్కరించాలంటే దాన్ని తవ్వాల్సి ఉందని జలమండలి అధికారి ఒకరు చెప్పారు. రోడ్డు కటింగ్‌కు అనుమతి లభిస్తే సమస్య పరిష్కారానికి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు.



బంజారాహిల్స్ రోడ్డు నం.10లో వృథాగా పోతున్న నీరు

వెలగని దీపాలు.. అంధకారంలో వీధులు

షేక్‌పేట, న్యూస్‌టుడే: కొన్ని నెలలుగా షేక్‌పేట ప్రాంతంలో వీధిదీపాలు వెలగటం లేదు. వాటిని పునరుద్ధరించాల్సిన జీహెచ్ఎంసీ విద్యుత్తు విభాగం అధికారులు విడిభాగాలు, పరికరాల కొరత పేరుతో మరమ్మతులకు చర్యలు తీసుకోవడంలేదు. దీంతో వీధులు, ప్రధాన రహదారులు అంధకారంలో మగ్గుతున్నాయి.

స్తంభాలతోనే సరి.. షేక్‌పేట ద్వారకానగర్ కాలనీలో రాయదుర్గం- షేక్‌పేట ప్రధాన రహదారిలో రెండు నెలల క్రితం సెంట్రల్ లైటింగ్ స్తంభాలు ఏర్పాటు చేసి దీపాలు బిగించకుండా వదిలేశారు. అదే వరుసలో సప్రానీ స్కూలు కూడలిలో ఓ మినీ మాస్ట్ స్తంభానిదీ అదే పరిస్థితి. రూ. లక్షలు వెచ్చించి స్తంభాలు ఏర్పాటు చేసిన అధికారులు దీపాలు బిగించి పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆ ప్రధాన రహదారిలో రాత్రయితే అంధకారం అలముకుంటోంది. అటుగా షేక్‌పేట, ఓయూ కాలనీ, మణికొండ ప్రాంతాలకు స్థానికులు, ఐటీ ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారు. చీకటిగా ఉండటంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.



షేక్‌పేట ద్వారకానగర్ కాలనీలో వీధి దీపాలు లేని స్తంభాలు

ఓయూ కాలనీలో సమస్య జటిలం..

షేక్‌పేట ఓయూ కాలనీలో ప్రధాన రహదారితో పాటు వీధుల్లోనూ స్ట్రీట్‌లైట్లు వెలగకుండా పోయాయి. రెండుమూడు నెలలుగా సమస్య ఇబ్బంది పెడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. షేక్‌పేట మారుతీనగర్, వివేకానందనగర్, వినోబానగర్, వినాయకనగర్ కాలనీల్లోనూ ఇదే పరిస్థితి. ప్రజలు మరమ్మతుల విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే.. విడిభాగాలు, ఎల్ఈడీ లైట్ల కొరత ఉందని ఒకసారి.. ల్యాడర్ (నిచ్చెన) అందుబాటులో లేదని మరోసారి చెబుతూ మరమ్మతులకు తాత్సారం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి మరమ్మతులు చేసి వెలుగులు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

రెండు రోజుల్లో పునరుద్ధరిస్తాం – సుష్మ, జీహెచ్ఎంసీ ఏఈ

విడిభాగాలు కొరత తీరింది. నిచ్చెన అందుబాటులోకి వచ్చింది. రెండు రోజుల్లోనే మరమ్మతులు చేసి వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.



(c) eenadu

కూకట్‌పల్లి

అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయించండి: ఎమ్మెల్యే


జడ్పీ అపూర్వ్ చౌహాన్‌తో మాట్లాడుతున్న కృష్ణారావు

కూకట్‌పల్లి: నియోజకవర్గం పరిధిలో పెండింగులో ఉన్న అభివృద్ధి పనులన్నీ సత్వరమే పూర్తిచేయించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం జడ్పీ అపూర్వ్ చౌహాన్‌ను కలిసి పెండింగులో ఉన్న పనులపై చర్చించారు. పార్కులు, శ్మశానవాటికలు, సామాజిక భవనాల నిర్మాణ పనులు చాలాకాలంగా పెండింగులో ఉన్నాయన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలన్నారు. ఎస్‌ఈ చిన్నారెడ్డి, కూకట్‌పల్లి ఈఈ గోవర్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి: అదనపు కలెక్టర్


మాట్లాడుతున్న రాధికాగుప్తా

మేడ్చల్ కలెక్టరేట్: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (గ్రూప్-1 మెయిన్స్) రాత పరీక్షలు జిల్లాలో నిర్వహిస్తున్నందున సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్వో హరిప్రియతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లో నియమ నిబంధనలతో అన్ని వసతులు కల్పించాలని కోరారు. పోలీసు భద్రత, నిరంతరం విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫౌంటెయిన్‌లో నాచు



కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ప్రధాన ద్వారం ముందు ఏర్పాటు చేసిన నీటి ఫౌంటెయిన్ ఇది. జంట సర్కిళ్ల కార్యాలయ సిబ్బంది, అధికారులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తుంటారు. కానీ, కార్యాలయం ఎదురుగా ఉన్న ఈ నీటి ఫౌంటెయిన్‌లో నెలలుగా నాచు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నా.. ఎవరికీ పట్టడం లేదు. దోమలు పెరగక ముందే నాచును తొలగించాల్సిన అవసరం ఉంది.

పట్టించుకోండి సార్లు



బోర్డులో ఊడిపోయిన అక్షరాలు, గోడకు ఏర్పడిన పగుళ్లు

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభమై.. దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయింది. కొత్తగా నిర్మించిన భవనం గోడలకు తాజాగా పగుళ్లు ఏర్పడ్డాయి. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. దీంతోపాటు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు ఏర్పాటు చేసిన నేమ్‌బోర్డు అక్షరాలు ఊడిపోయి కనిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా ఇలానే ఉన్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్షరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

మూత ప్రమాదకరం.. ఇదేం నిర్వాకం?



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్ ఆర్టీసీ బస్ భవనం ముందు వరద కాలువపై ఏర్పాటుచేసిన స్టీలు మూత మాయమైంది. దీంతో అధికారులు తాత్కాలికంగా దానిపై సిమెంట్ మూత ఏర్పాటు చేసి బారికేడ్ పెట్టి చేతులు దులుపుకున్నారు. ఇది బస్సుల రాకపోకలకు అంతరాయంగా మారి ప్రమాదాలకు ఆస్కారమిస్తుంది. స్టీలు మూత ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలని బస్సు డ్రైవర్లు, ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

వివరాలు తెలపాల్సింది.. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకే

కూకట్‌పల్లి, బాలానగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్: 8008573418
కేపీహెచ్‌బీకాలనీ: 8008573195, మూసాపేట: 8008573423, అల్లాపూర్: 9491124918

దీపాలకు మరమ్మతులు



కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కేపీహెచ్‌బీ ధర్మారెడ్డికాలనీ 'ఫేజ్-1'లో జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రికల్ సిబ్బంది దీపాలకు మరమ్మతులు నిర్వహించారు. ఎల్‌ఐజీ నివాసాల సముదాయాల్లో దీపాలు వెలగక చీకట్లు అలుముకుంటున్నాయి. వాహనాల్లో నుంచి పెట్రోల్ చోరీ చేస్తున్నట్లు నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీపాలకు మరమ్మతులు నిర్వహించాలని 'ఈనాడు' డీఈ స్వప్న దృష్టికి తీసుకెళ్లడంతో పలు దీపాలకు మరమ్మతులు చేయించారు.

పాడైపోయిన రోడ్డుకు..



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి వై జంక్షన్‌లో బాలానగర్‌కు వెళ్లే రహదారిలో కొంతమేర కోసుకుపోయి ప్రమాదకరంగా మారింది. దీంతో ఇటుగా రాకపోకలకు ఇబ్బంది కలుగుతూ వస్తుంది. ఈ సమస్యను కూకట్‌పల్లి సర్కిల్ అధికారుల దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా వారు సత్వరమే స్పందించి సీఆర్‌ఎంపీ సిబ్బందితో కోసుకుపోయిన రోడ్డుకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

అబ్దుల్ కలాం జయంతి



మూసాపేట, న్యూస్‌టుడే: దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మూసాపేట పంచశీలా స్కూల్‌లో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు.

సీఐకి అభినందనలు

బాలానగర్: బాలానగర్ కొత్త సీఐగా బాధ్యతలు తీసుకున్న టి.నరసింహరాజును మంగళవారం మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్‌ఆచార్య అభినందించారు. ఆయన్ని కలిసి శాలువా, పూలమాలతో సత్కరించారు.

సామూహిక సత్యన్నారాయణస్వామి వ్రతం రేపు

బాలానగర్: బాలానగర్ డివిజన్ ఫూల్‌భాగ్‌కాలనీలోని శివాలయంలో పౌర్ణమి సందర్భంగా ఈ నెల 17న సామూహిక సత్యన్నారాయణస్వామి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఈ.బి.సుధాకర్ తెలిపారు. ఉదయం 9గంటలకు ఈ వ్రతం ప్రారంభమవుతుందన్నారు. ఎటువంటి రుసుము లేదని, పూజా సామగ్రి సమకూరుస్తామని చెప్పారు.

పరిశుభ్రత లక్ష్యం.. కార్యాచరణ సిద్ధం

నేటి నుంచి ప్రత్యేక డ్రైవ్


బాలానగర్ ప్రధాన రహదారిలో పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: ఎంత కఠినంగా వ్యవహరించినా.. కేసులు పెట్టినా.. భవన నిర్మాణ వ్యర్థాల అక్రమ డంపింగ్ ఆగలేదు. చెత్తాచెదారం తొలగింపునకు సిబ్బందిని పెంచినా.. రోజుకు మూడుసార్లు ఎత్తే ఏర్పాట్లు చేసినా.. ఇప్పటికీ రోజుల కొద్దీ చెత్త దర్శనమిస్తూనే ఉంది. ఈ రెండింటి సమస్య ఒక ఎత్తైతే.. చెట్ల కొమ్మల గుట్టలు అపరిష్కృత సమస్యగా మారింది. ఇష్టానుసారం కొట్టిపడేసినా.. చెట్టుకు లెక్కకట్టి డబ్బులిస్తున్న టీజీఎస్‌పీడీసీఎల్ అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంది. దీన్ని నివారించేందుకు గ్రేటర్ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌కు కార్యాచరణ రూపొందించారు. కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ కసరత్తు గురించి తెలుసుకుందాం..

మొదటి ఫేజ్.. మూడు సర్కిళ్లు: కూకట్‌పల్లి జోన్ పరిధిలోని మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, అల్వాల్ సర్కిళ్లలో మొత్తం 22డివిజన్లు ఉన్నాయి. వీటిలో 350కి పైగా ప్రాంతాల్లో భవన నిర్మాణ వ్యర్థాలు, 200చోట్ల చెత్తాచెదారం, చెట్ల కొమ్మల గుట్టలు దర్శనమిస్తున్నాయి. భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్లకొమ్మలు, చెత్తను తొలగించేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్‌ను బుధవారం నుంచి ప్రారంభించనున్నారు. మొత్తం రెండు ఫేజుల్లో ఐదు సర్కిళ్లలోని 22 డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసేలా అధికారులు షెడ్యూల్ సిద్ధం చేశారు. మొదటి ఫేజ్‌లో మూసాపేట, కూకట్‌పల్లి, అల్వాల్ సర్కిళ్లలోని 14 వార్డుల్లో.. రెండో ఫేజ్‌లో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలోని 8వార్డుల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మొత్తం రెండు వారాల్లో ప్రత్యేక డ్రైవ్ పూర్తిచేసే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. మంగళవారం జడ్సీ అధికారులకు సూచనలు చేశారు. ఏ రోజుకారోజు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

22వ తేదీ వరకు పూర్తి: మొదటి ఫేజ్‌లో ఒక్కో వార్డుకు రెండు అదనంగా వాహనాలు, ఒక్కో వాహనంలో ముగ్గురు సిబ్బంది, పనిముట్లను కేటాయించారు.


దీన్‌దయాళ్‌నగర్ రోడ్డు పక్కన చెత్త, చెట్లకొమ్మలు

డివిజన్ల వారీగా ఏఈలను పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. వీరు రోజూ తమ పరిధిలో గుర్తించిన ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించాల్సి ఉంటుంది. ఆయాచోట్ల ఎన్ని టన్నుల వ్యర్థాలు తొలగించారన్న సమాచారం కూడా సాయంత్రం సర్కిళ్ల పారిశుద్ధ్య విభాగం అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే గుర్తించిన భవన నిర్మాణ వ్యర్థాలు, చెట్లకొమ్మలతో సహా అన్నింటిని తొలగిస్తారు. మొదటి ఫేజ్‌లో ఈ నెల 22వ తేదీ వరకు కార్యక్రమం జరగనుంది. రెండో ఫేజ్‌లో 23నుంచి 29వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని మూడేళ్లుగా నిర్వహిస్తున్నప్పటికీ.. మళ్లీ వ్యర్థాల గుట్టలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఈ సారైనా మళ్లీ వ్యర్థాలు డంపింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తుంది.

వాహనదారుల కష్టాలు చూడలేకపోతున్నా..

కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్-కనకదుర్గ ఆలయం రహదారి గోడు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే:


ఆలయం మార్గంలో గుంతలు

విషయం
కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్-కనకదుర్గ ఆలయం రహదారిలో గుంతలు

ఏంటీ సమస్య
రహదారిలో గుంతల ఏర్పడి వాహనదారుల రాకపోకలకు తీవ్ర విఘాతం కలుగుతోంది. **ఎప్పటి నుంచి :** సుమారు మూడేళ్లు

అధికారుల తీరిది
సమస్యను లోతుగా పరిశీలించకుండా ఎప్పటికప్పుడు మరమ్మతుల పేరిట మమ అనిపిస్తున్నారు. వర్షం వస్తే మట్టి పోయడంతో చిత్తడిగా మారుతోంది. అప్పుడప్పుడు కంకర పోస్తున్నారు. అది వాహనదారులు జారిపడే విధంగా ఉంటోంది. రహదారి అంతటా గుంతలే పడ్డాయి. ఎప్పుడో సీసీగా మార్చాలిన రహదారిని బీటీతో ప్యాచ్‌ల మాదిరి నింపడంతో ఎగుడుదిగుడుగా తయారైంది. రాత్రిళ్లు కనిపించక నడుంలు విరిగేలా గుంతలు ఉండటంతో ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు.

రోజుకు 5 నుంచి 10వేల మంది :
నా రహదారిపై రోజుకు 5నుంచి 10వేల మంది వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. గుంతలతో వారు పడుతున్న ఇబ్బందులు చూడలేకపోతున్నా. ఆలయం ముందే ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో రహదారిని సీసీ మారిస్తే ఇన్ని ఇబ్బందులుండవు. ఒకసారి ఉన్నతాధికారులు పరిశీలిస్తే సగటు వాహనదారుడు ఏ స్థాయిలో ఇబ్బంది పడుతున్నాడో నేరుగా చూసే పరిస్థితి ఉంటుంది.

ఇంత నిర్లక్ష్యమా : వర్షాలు ఆగినా పూర్తిస్థాయి మరమ్మతులు చేయడం లేదు. గుంతల్లో నిలిచిన నీటిని తొలగించకుండా అందులో మట్టి, బీటీ నింపుతున్నారు. మరుసటి రోజే అది లేసిపోతోంది. టెంపుల్ బస్టాప్ నుంచి వచ్చే వాహనదారులతో నా రహదారి కిటకిటలాడుతూ ఉంటుంది. అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ సమస్యను ఇక్కడిదాకా తీసుకొచ్చారు.

ఎండ, వాన దోబూచులాట.. నీటి మడుగులిచ్చట


విజ్ఞాన్‌పురికాలనీలో వాహనదారుల ఇబ్బందులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: వర్షం చిన్నదైనా.. పెద్దదైనా.. సమస్య మాత్రం తప్పనిసరన్నది తేలిపోయింది. మంగళవారం నియోజకవర్గం పరిధిలో ఎండా.. వానల దోబూచులాటల మధ్య.. కురిసిన చిన్నపాటి వర్షంతో రోడ్లు జలమయమయ్యాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో మరోసారి రాకపోకలకు అంతరాయం కలిగింది. జాతీయ రహదారిపై వై జంక్షన్.. బాలానగర్, మూసాపేట మెట్రోస్టేషన్లు, విజ్ఞాన్‌పురికాలనీలో వర్షపు నీటి మడుగులతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడంలో అధికారులు ప్రేక్షక పాత్రకు పరిమితం కావడం విమర్శలకు తావిస్తోంది.


వై జంక్షన్‌లో..

చెరువులో వ్యర్థం.. కోనేరు అపరిశుభ్రం


చెరువులో అమ్మవారి విగ్రహాలు, బతుకమ్మ వ్యర్థాలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: కూకట్‌పల్లి రంగధాముని చెరువు వ్యర్థాలతో అధ్వానంగా మారింది. బతుకమ్మ పండగ సందర్భంగా చివరిరోజు ఈ నెల 10న ఇక్కడ కట్టపై ముగింపు వేడుకలు నిర్వహించారు. భారీ బతుకమ్మలను క్రేన్ల సాయంతో నిమజ్జనం చేశారు. వీటిని తొలగించకపోవడంతోపాటు అమ్మవారి విగ్రహాలను కూడా నిమజ్జనం చేయగా. . వాటితో ఒకవైపు నిండిపోయింది. వీటిని పట్టించుకోవడం లేదు. కోనేరులో బతుకమ్మల వ్యర్థాలు తొలగించినా.. మురికితో ఏర్పడిన బురదను అలాగే వదిలేయడంతో పరిసర ప్రాంతాలు దుర్వాసనతో నిండిపోతున్నాయి. దీంతో ఇక్కడ పార్కు.. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వచ్చే వారికి ఇబ్బందికరంగా మారింది. వ్యర్థాలు తొలగించి కోనేరు శుభ్రం చేయాలని ప్రజలు కోరుతున్నారు.


మురుగుకూపంగా కోనేరు

పశువులకు టీకాల ప్రత్యేక డ్రైవ్


బోయిన్‌పల్లిలో పశు వైద్యురాలు సంధ్యారాణి

బాలానగర్, న్యూస్‌టుడే: ఓల్డ్‌బోయిన్‌పల్లి వార్డు కార్యాలయంలోని ప్రభుత్వ పశువుల వైద్యశాల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటువ్యాధి సోకకుండా టీకాల ప్రత్యేక డ్రైవ్‌ను మంగళవారం ప్రారంభించారు. వైద్యురాలు సంధ్యారాణి సిబ్బందితో కలిసి బోయిన్‌పల్లిలోని 55ఆవులు, 136గేదెలకు టీకాలు వేశారు. బోయిన్‌పల్లి, తిరుమలగిరి, సికింద్రాబాద్ మండలాల పరిధిలో ఉన్న ఆవులు, గేదెలన్నింటికీ ఉచితంగా టీకా వేయనున్నట్లు చెప్పారు.

ఓటరు కార్డుకు నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గుర్తింపు కార్డుకు వార్డు స్థాయిలో నమోదు చేసుకునేలా ఆయా పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో యువత అధికంగా ఉన్నప్పటికీ ఓటరు నమోదు శాతం పెరగటం లేదన్నారు. జిల్లా పరిధిలో నూతనంగా మేడ్చల్ నియోజకవర్గంలో 21 కేంద్రాలు, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్‌లో 10 పోలింగ్ కేంద్రాలు పెరిగినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 2,435 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం

ఈ-పాస్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 29

మేడ్చల్ కలెక్టరేట్: జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ఈ-పాస్ రిజిస్ట్రేషన్లు 29వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని ఆ శాఖ జిల్లా అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఈ-పాస్ వెబ్‌సైట్ https:///www.tgepass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా భాస్కర్

ఉప్పల్: ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా మోసెస్ భాస్కర్ సత్తుపల్లి నుంచి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సతీశ్ మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

రంగులు సరే.. నీటిధారల సంగతేంటి?

జేఎన్‌టీయూ-మలేషియన్ టౌన్‌షిప్ పైవంతెన కింద వాహనదారుల తిప్పలు

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: పలు పైవంతెనలను సుందరీకరించే క్రమంలో జీహెచ్‌ఎంసీ రంగులు, వివిధ ఆకృతులు, నిరుపయోగంగా ఉన్న ప్రదేశాల్లో ఆడుకోవడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే జేఎన్‌టీయూ-మలేషియన్ టౌన్‌షిప్, హైటెక్ సిటీ రైల్వేస్టేషన్, కైత్లాపూర్ పైవంతెనల పనులు కూడా మొదలు పెట్టారు. కానీ, వంతెనల పైన పారే వరద లీకేజీలను అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వంతెనల కింద రాకపోకలు సాగిస్తున్న జనం గురించి ఆలోచించకుండా గోడలకు రంగులు వేయడం ముఖ్యమా అని వాహనదారులు, కాలనీలవాసులు పెదవి విరుస్తున్నారు.

పెరిగిన లీకేజీలు

జేఎన్‌టీయూ-మలేషియన్ టౌన్‌షిప్ వంతెన అందుబాటులోకి వచ్చిన కొంతకాలం తర్వాత వంతెన రహదారులపై పారే వరదను మళ్లించేందుకు కింద రహదారి విభాగినిలోకి పైపులు ఏర్పాటుచేశారు. అనతికాలంలోనే అవి ధ్వంసమయ్యాయి. టౌన్‌షిప్ మార్గంలో పోచమ్మ గుడి దాటిన తర్వాత లీకేజీలు మొదలై రాజీవ్ రోటరీ వరకు 5 చోట్ల ధారల్లాగా కారుతున్నాయి. జేఎన్‌టీయూ మార్గంలో మాల్ నుంచి హోలీమేరీ కళాశాల వరకు 4చోట్ల వరద లీకవుతోంది. ధ్వంసమవుతోన్న లీకేజీల సంఖ్య పెరుగుతోంది. వంతెనపై చెత్తాచెదారంతో తూములు మూసుకుపోయాయి. ఈ ప్రభావంతో వర్షం ఆగిన మరుసటి రోజు కూడా పైనుంచి నీటి ధారలు వాహనదారులు, పాదచారులపై పడుతుండటంతో కొట్టుమిట్టాడుతున్నారు.


టౌన్‌షిప్ మార్గంలో వంతెన పైనుంచి కారుతున్న నీటి ధార


జేఎన్‌టీయూ మార్గంలో వంతెనపై నుంచి..

తడుస్తున్న దస్తులు, సెల్‌ఫోన్లు

ద్విచక్ర వాహనదారులు చొక్కా పైజేబుల్లో సెల్‌ఫోన్లు పెట్టుకున్నా, కార్యాలయాలకు సిద్ధమై వెళ్తున్న క్రమంలో నీటి ధారలు కారడంతో అవి తడుస్తున్నాయి. ధారల ప్రభావానికి రహదారిపై వరద రెండు రోజులూ పారుతోంది. వంతెనలకు రంగులు, ఆడుకోవడానికి ఏర్పాట్లు చేస్తే పదుల సంఖ్యలో వారికి ఉపయోగపడితే కొత్త పైపులు ఏర్పాటు చేయిస్తే వేల మంది వాహనదారులకు తిప్పలు తప్పుతాయి. కొత్తపైపులకు నిధులు కేటాయించాలని కాలనీలవాసులు కోరుతున్నారు.

జడ్సీ దృష్టికి తీసుకెళ్తాం: చిన్నారెడ్డి, ఎస్‌ఈ

గతంలోనే ప్రతిపాదనలు పంపాం. మరోసారి జడ్సీ దృష్టికి తీసుకెళ్లి కొత్త పైపులైన్ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటాం.

కష్టపడ్డారు.. కొలువు సాధించారు

- ప్రభుత్వ బడులకు 82 మంది కొత్త ఉపాధ్యాయుల నియామకం
- జిల్లా కలెక్టరేట్‌లో ఉత్తర్వుల అందజేత

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 109 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు ఖాళీలు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లావ్యాప్తంగా 82 మంది ప్రతిభ చాటి ఉద్యోగాలు సాధించారు. ఉపాధ్యాయులుగా నియమితులైన వారిలో రైతు, ఆటో డ్రైవర్లు, నిరుపేదల కుటుంబాలకు చెందిన వారే అధికం. ఎలాంటి కోచింగ్‌లకు వెళ్లకుండా కష్టపడి పట్టుదలతో ఉద్యోగం సాధించారనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ఇచ్చి పాఠశాలలు కేటాయించారు. కష్టపడితే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రత్యేక శిక్షణ లేకపోయినా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని సమాచారమే తమ విజయానికి నాంది అంటూ వారు 'న్యూస్‌టుడే'తో ఆనందాన్ని పంచుకున్నారు.


ఉత్తర్వుల పత్రాలు అందిస్తున్న డీఈవో విజయకుమారి, పరిశీలకురాలు ఉషారాణి

నాన్న, అన్నలు ఆటో డ్రైవర్లు:



– కేత ఉమాపద్మావతి, స్కూల్ అసిస్టెంట్, రావల్‌కోల్ జడ్పీ పాఠశాల, మేడ్చల్ మండలం

మాది మేడ్చల్ జిల్లాలోని షాపూర్. నాన్న రామకృష్ణ, అన్నలిద్దరు ఆటో డ్రైవర్లుగా పనులు చేసుకుంటున్నారు. వారు నన్ను బీఈడీ వరకు చదివించి పెళ్లి చేశారు. ఎంఏ ఇంగ్లిష్ వరకు చదువుకున్నాను. మా ఆయన ప్రైవేట్ స్కూల్ టీచర్, ఆయన ప్రోత్సాహం.. నాన్న, అన్నల కష్టం గుర్తుంచుకొని ఎలాంటి కోచింగ్ లేకుండా కష్టపడి చదివాను.

కోచింగ్ లేకుండా ఇంటి వద్దనే చదివాను:



యాంజాల జ్యోత్స్న, ఎంపీపీఎస్, కోనాయిపల్లి, మేడ్చల్ మండలం

మాది సంగారెడ్డి జిల్లా, కొల్చారం మండలం, రంగంపేట, అమ్మ నాన్నలు కిష్టయ్య-భూమమ్మ వ్యవసాయదారులు. బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశాను. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంటివద్దనే చదివాను. నాకు ఉపాధ్యాయ ఉద్యోగం రావటం వెనుక మా ఆయన ప్రోత్సాహం ఉంది. కష్టపడి ప్రణాళికతో చదివితే విజయం సాధించడం ఖాయం.

ఇష్టమైనవన్నీ కొన్ని రోజులు వదిలేశా:



గుట్టమీది నర్సింహ, అలియాబాద్ గ్రామం, శామీర్‌పేట మండలం

2017లో డీఎస్సీలో పాయింట్ 2లో మిస్సయ్యాను. కౌలుకు భూమి తీసుకుని సాగు చేసే పేద కుటుంబం మాది. కష్టపడి ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ పూర్తిచేశాను. కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు భారత్ బయోటెక్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేశాను. 2023 డీఎస్సీ ప్రకటించడంతో ఎలాగైనా ఉద్యోగం కొట్టాలనే పట్టుదలతో ఇష్టమైనవన్నీ వదిలేశాను. స్నేహితులకు దూరంగా ఉన్నాను. రోజుకు 16గంటలు పట్టుదలతో చదివి విజయం సాధించాను.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయం:



కేతావత్ ప్రశాంతి, చిలుకానగర్, ఉప్పల్, స్కూల్ అసిస్టెంట్, ఉద్దెమర్రి, మూడుచింతలపల్లి మండలం

మాది ఉప్పల్‌లోని చిలుకానగర్. నాన్న విశ్రాంత ఎస్సై నారాయణ. అమ్మ మణెమ్మ. అక్క ఉపాధ్యాయురాలు. వారి ప్రోత్సాహంతోనే ఎలాంటి కోచింగ్‌కు వెళ్లకుండా రోజుకు 5నుంచి 6 గంటలు చదివి విజయం సాధించాను.

నాన్న తాపీ మేస్త్రీ.. అమ్మ కూలీ పని చేస్తూ చదివించారు:



చిటాకుల రాజేశ్, స్కూల్ అసిస్టెంట్, కాప్రా మండలం

మాది కాప్రా మండలం. అమ్మ నాన్నలు నర్సయ్య-భాగ్యమ్మ ఇద్దరు నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, కూలీలు. కష్టపడి బీకాం కంప్యూటర్, బీఈడీ పూర్తిచేశాను. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఉస్మానియా యూనివర్సిటీ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో పాఠ్యాపుస్తకాలు చదివాను. నాకు ఉద్యోగం రావటంతో నా మిత్రుడి సహకారం ఎంతో ఉంది.

(c) eenadu

శేరిలింగంపల్లి

•శేరిలింగంపల్లి •పటాన్‌చెరు

పరిష్కార వేదికపై ఎల్ఆర్ఎస్‌కు మోక్షం

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: అమీన్‌పూర్ పురపాలక పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వారికి తక్షణ పరిష్కారం లభించేలా పరిష్కార వేదిక ప్రారంభించామని పట్టణ ప్రణాళిక విభాగం అధికారి పవన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం 2020 సంవత్సరానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చించారు. నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖలతో కలిసి 9 దరఖాస్తులను పరిష్కరించారు. వీటికి కమిషనర్ జ్యోతిరెడ్డి ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు. నిషేధపు జాబితాలో ఉన్న సర్వే నంబర్లకు సంబంధించిన ఇళ్ల స్థలాలవారీగా సబ్‌రిజిస్ట్రార్ నుంచి నిరభ్యంతర పత్రాలు తీసుకురావాలని పవన్ చెప్పారు. 12,348 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇందులో నిషేధిత జాబితాలో 6వేల పైచిలుకు దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. 1300 దరఖాస్తులు ప్రత్యక్ష విచారణ జరిపామని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ సమీక్ష



సమావేశంలో పాల్గొన్న నేతలు

పటాన్‌చెరు: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గాంధీభవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ రాష్ట్ర ఇంఛార్జి దీపాదాస్ మున్షి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, డీసీసీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మల, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీమ్, కాంగ్రెస్ నాయకుడు నీలం మధు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎన్నికలతోపాటు స్థానిక సంస్థల్లో సైతం సత్తా చాటాలని కోరారు. రానున్న రోజుల్లో డీసీసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశాలు నిర్వహించాల్సిన అవసరముందని నీలం మధు సూచించారు.

సీపీఎం ఏరియా కమిటీ ఎన్నిక

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: పటాన్‌చెరు ఐలా భవన్‌లో నిర్వహిస్తున్న సీపీఎం పటాన్‌చెరు ఏరియా ద్వితీయ మహాసభల్లో మంగళవారం కమిటీని ఎన్నుకున్నారు. పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శిగా నాగేశ్వరరావు, సభ్యులుగా పాండురంగారెడ్డి, వాజిద్‌అలీ, శ్రీనివాసరావు, జార్జ్, శాంతకుమార్, పెంటయ్య, విష్ణు, లలితలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు పొడిగించాలని, వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని తీర్మానాలు చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనం రూ.26 వేలివ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పేద రైతుల భూములకు తగిన పరిహారం చెల్లించాలని తీర్మానించారు.

ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే



కొండగట్టులో కేక్ కోస్తున్న ఎమ్మెల్యే గాంధీ

వివేకానందనగర్‌కాలనీ, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే గాంధీ మంగళవారం తన జన్మదిన సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జునస్వామి, వేములవాడ రాజరాజేశ్వరీదేవి, కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాలను దర్శించుకొని పూజలు చేశారు. కొండగట్టు ఆలయం ఆవరణలో కార్పొరేటర్లు, అభిమానులు, అనుచరులు తీసుకొచ్చిన కేకులు కోసి పంచిపెట్టారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేటర్లు నాగేందర్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాసరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో జాతీయ స్థాయిలో ప్రతిభ



పతకాలతో రిషికేష్

చందానగర్: ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో చందానగర్ క్రీడాకారుడు ప్రతిభ కనబరిచాడు. కోల్‌కతాలో జరిగిన అండర్-13 విభాగం బాలుర విభాగంలో రిషికేష్ విరాట్ ఓజాచరణ్ సింగిల్స్‌లో మంచి ఆటతీరుతో విజయాలు సాధించి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాడు. ఈ టోర్నీ ద్వారా జాతీయ స్థాయిలో 7 ర్యాంకుకు చేరుకున్నాడని పీజేఆర్ స్టేడియం కోచ్ మహేష్ తెలిపారు.

ఇక చెరువులు శుభ్రం

• సిద్ధమవుతున్న శుద్ధి ప్లాంట్లు

మాదాపూర్, న్యూస్‌టుడే: మాదాపూర్‌లోని దుర్గంచెరువు ఒకప్పుడు అధ్వానంగా ఉండేది.. పరిసర కాలనీల నుంచి వచ్చే మురుగు నేరుగా చెరువులో కలవడంతో మురికికూపంగా తయారైంది. భరించలేని దుర్వాసనతో ఇక్కడికి వచ్చే పర్యాటకులు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి. కాలుష్యం కారణంగా చేపలు మృత్యువాతపడ్డాయి. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ 19 ఏళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రం(ఎస్‌టీపీ) నిర్మించింది. అప్పటి అవసరాలకు తగ్గట్లుగా రోజూ 5 ఎంఎల్‌డీ నీటిని శుద్ధి చేసే సామర్థ్యం ఉన్న శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించింది. కాలక్రమేణా పరిసరాల్లో జనావాసాలు విపరీతంగా పెరిగి చెరువులోకి మురుగు ప్రవాహం రెండింతలు పెరిగింది. ఏడాది క్రితం 7ఎంఎల్‌డీ సామర్థ్యం ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ప్రారంభించారు. దీంతో మురుగునీటిని ఈ రెండు ప్లాంట్ల ద్వారా శుద్ధి చేసి చెరువులోకి వదులుతున్నారు. ఫలితంగా చెరువు పరిస్థితి మెరుగుపడింది.

మురుగునీరు మళ్లింపు పనులిలా..

చెరువు	వ్యయం	స్థితి
మొండికుంట	రూ.కోటి	పనులు పూర్తి
గోపీచెరువు	రూ.2కోట్లు	పూర్తి
ఖాజాగూడ పెద్దచెరువు	రూ.3కోట్లు	కొనసాగుతున్న పనులు
కుడికుంట	రూ. 40 లక్షలు	పూర్తి
విప్రో చెరువు	రూ. 1.8 కోట్లు	పూర్తి
గోసాయికుంట	రూ. 2 కోట్లు	పూర్తి



పటేల్‌చెరువు ఎస్టీపీ

ప్రారంభానికి సిద్ధం...

మియాపూర్ పటేల్‌చెరువు ఎస్‌టీపీ నిర్మాణం పూర్తైంది. ట్రయల్‌రన్ సైతం ప్రారంభించారు. త్వరలోనే అధికారికంగా ప్రారంభించనున్నారు. నల్లగండ్ల చెరువు, పాలపిట్ట పార్కులో ఎస్‌టీపీల పనులు 90శాతం పూర్తిచేశారు. మిగితా పనులు పూర్తి చేసి డిసెంబర్ మొదటి వారంలో ప్రారంభించనున్నారు.

కొత్త ఎస్‌టీపీలివే..

చెరువు	సామర్థ్యం (ఎంఎల్‌డీలో)	అంచనా వ్యయం (రూ.కోట్లలో)
మియాపూర్ పటేల్‌చెరువు	7	18
దుర్గంచెరువు	7	20
పాలపిట్టపార్క్	7	15
నల్లగండ్ల చెరువు	7	15

ప్రత్యేక పైపులైన్లు...

ఎస్‌టీపీలు నిర్మించే వీలులేని చిన్న చెరువుల్లోకి మురుగు రాకుండా దారి మళ్లించేందుకు ప్రత్యేక పైపులైను వేస్తున్నారు. భూగర్భంలో భారీ పైపులైన్లు వేసి మురుగు నీటిని దగ్గరలో ఉండే ఎస్‌టీపీలకు తరలిస్తున్నారు. సదరు ప్లాంట్‌లో శుద్ధి చేసిన నీటిని అక్కడ ఉన్న బడా చెరువుల్లోకి వదులుతున్నారు.

అత్యాధునిక పరిజ్ఞానంతో..

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మిగితా చెరువులకు సైతం కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, లింగంపల్లి, నల్లగండ్ల, గోపన్‌పల్లి, రాయదుర్గం ప్రాంతాల్లో జనావాసాలు పెరిగి మురికినీరు ఉత్పత్తి అంతకంతకు పెరిగింది. సదరు మురికినీరు కలిసి సమీపంలోని చెరువులు కాలుష్యకాసారాలుగా మారాయి. దుర్వాసన, దోమల కారణంగా చెరువుల వద్దకు వెళ్లేందుకు ఎవరూ ఇష్టపడని పరిస్థితి. మురికి నీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఎస్‌టీపీల నిర్మాణం చేపడుతున్నారు. మురుగు శుద్ధి చేశాకే చెరువులోకి పంపించేందుకు వీలుగా అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ఎస్‌టీపీలను నిర్మిస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శేరిలింగంపల్లి: 8008573411 మాదాపూర్: 8008573414
మియాపూర్- 7569067467 ఆల్విన్‌కాలనీ -9154945201
రాయదుర్గం - 9848990352,
పటాన్‌చెరు(రూ) - 8008573228
చందానగర్ - 8008555322

మియాపూర్, న్యూస్‌టుడే: ? మియాపూర్ జేపీనగర్ విశ్వనాథ్ గార్డెన్స్ వద్ద జరిగే ప్రాంతంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా ఉంటున్నాయి.
-రత్నరాజు,హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ

✓ సంత జరిగే గురువారం రోజు అక్కడ ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం. మిగతా రోజుల్లోనూ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.
- ప్రశాంత్ కుమార్, ట్రాఫిక్ సీఐ మియాపూర్

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: ? గచ్చిబౌలి వినాయక్‌నగర్ రోడ్డు గుంతలమయంగా మారింది. - సుబ్బారావు, వినాయక్‌నగర్

✓ గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకుంటాం.
- జగదీశ్వర్, ఏఈ శేరిలింగంపల్లి సర్కిల్, ఇంజినీరింగ్ విభాగం

కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నిహంత్‌నాయుడు, చిత్రంలో సతీష్‌రెడ్డి తదితరులు

మాదాపూర్, న్యూస్‌టుడే: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకుసాగాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. కలామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్స్‌లెన్స్ ఫౌండేషన్(కెఐవైఈఎఫ్) ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించారు. 'కలామ్స్ ఎయిరోస్పేస్ కన్వెన్షన్ 2కె24' పేరిట ఏర్పాటుచేసిన సదస్సుకు గవర్నర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. డీఆర్‌డీఓ మాజీ ఛైర్మన్ డా.జి.సతీష్‌రెడ్డి, కెఐవైఈఎఫ్ వ్యవస్థాపకులు నరేష్ ఇండియా పాల్గొన్నారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురికి కెఐవైఈఎఫ్ తరపున అవార్డులు అందజేశారు. కెఐవైఈఎఫ్ సంస్థ సీఎస్‌పీఎల్ ప్యూర్ ఫీల్డ్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఎండీ, ఫౌండర్ నిహంత్‌నాయుడు చిక్కాలకు 'ఎక్స్‌లెన్స్ ఇన్ అగ్రికల్చర్' అవార్డు ప్రకటించింది. కాకినాడ కేంద్రంగా పనిచేస్తున్న సీఎస్‌పీఎల్ పోషకవిలువలు గల పాల పుట్టగొడుగుల ఉత్పత్తిలో మంచి పేరు గడించింది. గవర్నర్ చేతుల మీదుగా నిహంత్‌నాయుడు అవార్డు అందుకున్నారు.

లేబుల్ లవ్ 6 వస్త్రోత్పత్తుల ప్రదర్శన ప్రారంభం



ప్రదర్శనలో ఆభరణాలు చూపుతున్న శశినెహతా

జూబ్లీహిల్స్: ఆకృతి ఎలైట్ ఆధ్వర్యంలో లేబుల్ లవ్ 6 పేరుతో బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో మంగళవారం వస్త్రోత్పత్తుల ప్రదర్శన ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనలో దీపావళి పండగ నేపథ్యంలో డిజైనర్ దుస్తులు, సంప్రదాయ దుస్తులను దాదాపు 50కిపైగా స్టాళ్లలో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకురాలు శశినెహతా తెలిపారు.

వంట చేయడానికి లింగ భేదం లేదు

పటాన్‌చెరు, న్యూస్‌టుడే: వంట చేయడం ఓ కళ అని పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అదనపు ఉపకులపతి డీఎస్ రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం గీతం ప్రాంగణంలో మాస్టర్ చెఫ్ పోటీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. చదువుతున్న సమయంలో వంట చేయడంపై అభిరుచి పెంచుకోవాలన్నారు. ఇందుకు స్త్రీ, పురుష భేదం ఉండదన్నారు. యాంత్రిక జీవన విధానంలో ప్రతి ఒక్కరూ వంటను ఆస్వాదించాలని తెలిపారు. కార్యక్రమంలో రెసిడెన్షియల్ డైరెక్టర్ డీవీవీఎస్ ఆర్ వర్మ తదితరులున్నారు.

పశువుల అక్రమ తరలింపు.. నలుగురిపై కేసు

పటాన్‌చెరు అర్బన్: పశువులను అక్రమంగా తరలిస్తున్న నలుగురిపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై అంబర్య వివరాల ప్రకారం.. సంగారెడ్డి నుంచి వస్తున్న లారీని ముత్తంగి సమీపంలో తనిఖీ చేయగా 3 ఆవులు, ఒక ఎద్దు, 4 దున్నపోతులు ఉన్నాయి. వాటిని ఊపిరాడని పరిస్థితుల్లో ఎటువంటి అనుమతులు లేకుండా జహీరాబాద్‌లో కబేళాకు విక్రయించేందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. అందులో ఒక ఆవు చనిపోయి ఉంది. పటాన్‌చెరుకు చెందిన నవీన్, షర్ఫోద్దీన్, సాబేర్, డ్రైవర్ సమీర్‌పై కేసు నమోదు చేశారు.

LOSS OF DOCUMENT
Arumalla Sudhakar Reddy, S/o. A. Nagi Reddy, had lost his two Original Link Sale Deeds bearing Doct. No. 3723/2016 and 3724/2016, both Dated 20-02-2016, registered at S.R.O. Sangareddy, while travelling from Beeramguda to Patancheru. If anyone found the aforesaid original documents, it may be kindly returned to me by contacting at 9014790525 and the person shall be suitably rewarded.

LOSS OF DOCUMENT
Kommareddy Rami Reddy, S/o. Venkateswara Reddy, had lost his two Original Link Sale Deeds bearing Doct. No. 3723/2016 and 3724/2016, both Dated 20-02-2016, registered at S.R.O. Sangareddy, while travelling from Beeramguda to Patancheru. If anyone found the aforesaid original documents, it may be kindly returned to me by contacting at 9014790525 and the person shall be suitably rewarded.

తవ్వేసి.. సగంలో వదిలేసి



హుడాకాలనీలో పైపులైన్ మరమ్మతులకు తీసిన గుంత

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించడంలో జాప్యం జరుగుతోంది. హఫీజ్‌పేట్ డివిజన్ హుడాకాలనీ నుంచి శాంతినగర్ మార్గంలో పైపులు పగిలి నీరు కలుషితం అవుతోంది. నెల క్రితం మరమ్మతుల్లో భాగంగా సిబ్బంది అక్కడ గుంత తీసి పనులను ఆపేసి వెళ్లిపోయారు. కనీసం తవ్విన చోట ప్రమాదాలకు ఆస్కారం లేకుండా బారికేడ్లనూ ఏర్పాటు చేయలేదు. వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, చందానగర్

కొత్త చట్టాల ప్రకారం నేర పరిశోధన చేయాలి



పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయంలో తనిఖీ చేస్తున్న ఎస్పీ రూపేష్‌కుమార్

పటాన్‌చెరు అర్బన్: నేర పరిశోధన చేసే సమయంలో నూతన చట్టాల ప్రకారం జాగ్రత్తలు తీసుకోవాలని మెరుగైన పద్ధతిలో చేయాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్‌కుమార్ తెలిపారు. పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. దస్త్రాలు తనిఖీ చేసిన ఆయన పరిశోధనలో ఉన్న కేసుల విషయంలో, గ్రేవ్ కేసుల్లో సీఐలకు సూచనలు చేశారు. మెరుగైన పరిశోధన త్వరితగతిన జరిగేలా ఎస్‌హెచ్‌ఓలకు గైడ్ చేయాలని డీఎస్పీ రవీందర్‌రెడ్డికి సూచించారు. పటాన్‌చెరు హైదరాబాద్ శివారులో ఉన్న నేపథ్యంలో ఐటీ ఉద్యోగులు, వలస కార్మికుల తాకిడితో అధిక ట్రాఫిక్ సమస్య ఉంటుందని, దీన్ని అధిగమించడానికి ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చేయాలని చెప్పారు. తరచూ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి అనుమానితులను అదుపులోకి తీసుకోవడం ద్వారా కొన్ని నేరాలను నియంత్రించవచ్చని చెప్పారు. గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ విక్రయాలు, గ్యాస్ అక్రమ రీఫిల్లింగ్, మాదక ద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని, జిల్లా సరిహద్దులు, జాతీయ రహదారులపై రెసల్యూషన్ కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. అపరిష్కృతంగా ఉన్న నాన్‌బెయిల్‌బుల్ కేసును చేధించడానికి సబ్-డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేయాలని సూచించారు. వివిధ రకాల మోసాలపై అవగాహన ప్రజల్లో కల్పించాలన్నారు. అదనపు ఎస్పీ సంజీవరావ్, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమారెడ్డి పాల్గొన్నారు.

రెచ్చిపోయిన సైబర్ నేరగాళ్లు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పటాన్‌చెరు డివిజన్‌కు చెందిన ఓ వ్యక్తికి ట్రేడింగ్ పేరిట వాట్సాప్‌లో సందేశం వచ్చింది. పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయని ఉండడంతో.. అది నమ్మి వారు సూచించిన విధంగా దఫదఫాలుగా రూ.21.35 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. ఎంతకీ తిరిగి చెల్లించకపోవడంతో తాను మోసపోయానని గ్రహించి తొలుత సైబర్ క్రైమ్ పోలీసులకు, అనంతరం పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

● మరోకేసులో పటాన్‌చెరు మండలం ముత్తంగి బృందావన్‌కాలనీకి చెందిన ప్రైవేటు ఉద్యోగిని ఫోన్‌లో రుణంపేరుతో సైబర్ నేరగాళ్లు సంప్రదించారు. రూ.7లక్షల రుణం పొందాలంటే జీఎస్‌టీ, ఈఎమ్ఐ ఇతర ఖర్చుల కింద ముందు చెల్లించాలని సూచించడంతో రూ.74033 వేలు ఆన్‌లైన్‌లోనే చెల్లించాడు. తర్వాత ఎటువంటి స్పందన లేకపోవడంతో సైబర్ క్రైమ్, పటాన్‌చెరు ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

● మరో ఘటనలో పెట్టుబడి పెట్టి టాస్క్‌లు పూర్తిచేస్తే లాభాలు వస్తాయని నమ్మించి ఓ ప్రైవేటు ఉద్యోగిని నుంచి రూ.8.39 లక్షలు సైబర్ నేరస్థులు దోచుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం ఇస్నాపూర్‌నకు చెందిన ఓ ప్రైవేటు ఉద్యోగినికి ఈనెల 9న పెట్టుబడి పెట్టి టాస్క్‌లు పూర్తిచేస్తే లాభాలు వస్తాయని ఓ సందేశం వచ్చింది. ఇది నమ్మి దఫదఫాలుగా రూ.8.39 లక్షలు పెట్టుబడి పెట్టారు. లాభాలివ్వాలని అడగడంతో ఎటువంటి స్పందన లేదు. సైబర్ క్రైమ్ సెల్‌లో, పటాన్‌చెరు ఠాణాలో ఫిర్యాదు చేశారు.

సంస్కృతి, సంప్రదాయాల రక్షణలో తారాబాయి భోంస్లే పాత్ర కీలకం



నీల్‌కంఠ్ ఓక్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ప్రియా గజ్దర్

రాయదుర్గం, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, హైందవ ధర్మ పరిరక్షణలో వీర వనిత తారాబాయి భోంస్లే పాత్ర కీలకమని రచయిత, పురాతన పరిశోధకుడు, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ అడ్జంక్ట్ ఫ్యాకల్టీ నీలేశ్ నీల్‌కంఠ్ ఓక్ అన్నారు. రాయదుర్గం హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ (హెచ్‌కేసీ)లోని కోరం సమావేశ మందిరంలో ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) ఆధ్వర్యంలో ధర్మ కథానాయికలు: భారతీయ ఇతిహాసాల్లో రాజీపడని మహిళల స్ఫూర్తి అనే అంశంపై మంగళవారం నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడారు. తారాబాయి భోంస్లే 27 ఏళ్లపాటు మొగలులతో సుదీర్ఘ సాహసోపేత యుద్ధం సాగించి హైందవ ధర్మాన్ని సజీవంగా నిలిపారన్నది చారిత్రక సత్యమన్నారు. అనేక యుద్ధాల్లో ఔరంగజేబు సైన్యాన్ని ఓడించి మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించారని తెలిపారు. భారత చరిత్రలో స్త్రీమూర్తుల అనేక పోరాటలు దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప చేశాయని చెప్పారు. రామాయణానికి 14వేల సంవత్సరాలుకాగా, మహాభారతానికి ఏడు వేల ఏళ్లు, రుగ్వేదం 21వేల సంవత్సరాల నాటిదని పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయని చెప్పారు.

విద్యార్థులకు చరిత్రను కథల రూపంలో ఆసక్తిదాయకంగా చెప్పాలని సూచించారు. కొత్త జాతీయ విద్యా విధానం ద్వారా సరైన చరిత్రను విద్యార్థులకు అందించాలన్నారు. ఒకే సబ్జెక్ట్‌కు సంబంధించిన విభిన్న వర్షన్స్‌ను విద్యార్థులు తెలుసుకునేలా చూడాలన్నారు. ఎఫ్ఎల్ఓ హైదరాబాద్ విభాగం ఛైర్‌పర్సన్ ప్రియా గజ్దర్ మాట్లాడుతూ.. భారత చరిత్రలో వనితలు పోషించిన కీలక భూమికను తెలపాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

చనిపోతున్నానంటూ లేఖ రాసి వెళ్లిన యువకుడు

మియాపూర్: తనకు వ్యాపారంలో సపోర్ట్ లేనందున.. ఫ్యామిలీని సైతం సరిగ్గా చూసుకోలేకపోతున్నానని.. తాను చనిపోతున్నానని తన కోసం వెతకవద్దని లేఖ రాసి ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. మియాపూర్ ఎస్సై మాణిక్యం తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రుకు చెందిన కె.లక్ష్మీనారాయణ(34) నిజాంపేట రోడ్డులో భార్యా, కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. మియాపూర్ మయూరినగర్‌లో లాండ్రీ సర్వీసెస్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. సోమవారం ఉదయం సర్వీస్ సెంటర్‌కని భార్యకు చెప్పి బయటకు వెళ్లాడు. ఉదయం 10:30 గంటల సమయంలో భార్య ఫోన్ చేయగా.. స్విచ్ఛాఫ్ రావడంతో పని వారిని విచారించగా బయటకు వెళ్లినట్లు చెప్పారు. ఇంట్లో 'తాను చనిపోతున్నానని, తనకోసం వెతకొద్దు' అంటూ రాసి ఉన్న లేఖ భార్య గుర్తించింది. ఈ మేరకు మంగళవారం మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉర్దూలో పాఠ్యపుస్తకాల రూపకల్పనకు శ్రీకారం

● ఉర్దూ వర్సిటీకి బాధ్యతలు అప్పగించిన యూజీసీ



మాట్లాడుతున్న ప్రొ. బీజే రావు

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: ఉర్దూ భాషలో పాఠ్యపుస్తకాల రూపకల్పన చేసే పనులకు గచ్చిబౌలిలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ శ్రీకారం చుట్టింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు చెందిన భారతీయ భాషా సమితి (బీబీఎస్) ఉర్దూ ప్రాజెక్టును వర్సిటీకి అప్పగించింది. ఇందులో భాగంగా మంగళవారం క్యాంపస్‌లో వివిధ నగరాల నుంచి విచ్చేసిన 60 మంది పుస్తక రచయితలతో కార్యశాల ఏర్పాటుచేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ బీజే రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యశాలను ప్రారంభించి మాట్లాడారు. జ్ఞానంతో కూడిన భాషగా ఉర్దూను అభివృద్ధి చేసేందుకు మౌలానా ఆజాద్ విశ్వవిద్యాలయం కృషి అభినందనీయమన్నారు. ఇంజినీరింగ్ పాఠ్యపుస్తకాలను ఉర్దూ భాషలోకి అనువాదం చేయడంలో వర్సిటీ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఉర్దూ మధురమైన భాష అని, మాతృభాషలో ఉన్నత విద్యను అభ్యసించే వారి కోసం పాఠ్యపుస్తకాలు తయారు చేసేందుకు వివిధ భాషల రచయితలు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉర్దూ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్, ఉస్మానియా వర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ సులేమాన్ సిద్ధికి, ప్రొఫెసర్లు ఇంతియాజ్ హస్నైన్, ఎం.కె.ఎం.జాఫర్, డా.ముస్తఫా అలీ తదితరులు పాల్గొన్నారు.

కలాంకు నివాళి



మాజీ రాష్ట్రపతి కలాం జయంతి సందర్భంగా పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఆయన విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి -పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే

ఇంజెక్షన్‌తో ఇబ్బంది కలిగిందంటూ ఫిర్యాదు

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: ఇంజెక్షన్ చేయించుకుంటే శస్త్రచిత్స చేయించుకునే స్థితికి వచ్చిందని ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు పటాన్‌చెరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల వివరాల ప్రకారం.. పటాన్‌చెరు జేపీకాలనీకి చెందిన సౌమ్య అనే మహిళ గత నెల 19న ముత్తంగికి వెళ్లింది. జ్వరం, ఒళ్లు నొప్పులతో స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు ఇంజెక్షన్ చేశారు. మరునాటి నుంచి ఇంజెక్షన్ చేసినచోట నొప్పిగా ఉండి గడ్డ వచ్చి నడవలేకపోయింది. బాధితురాలిని ఆసుపత్రికి వెళ్లి అడిగితే ఐస్ పెడితే తగ్గుతుందని చెప్పారు. తగ్గలేదని మళ్లీ వెళ్తే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. దీనితో సౌమ్యను పటాన్‌చెరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి పటాన్‌చెరు ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఇంజెక్షన్‌చేసి నా భార్యకు శస్త్రచికిత్స చేసేవరకూ తీసుకువచ్చిన ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని ఆమె భర్త కిరణ్‌కుమార్ పటాన్‌చెరు ఠాణాలో ఫిర్యాదు చేశాడు. సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరగా వైద్యం తీసుకున్న వివరాలన్ని అందిస్తే డీఎంహెచ్‌ఓకు లేఖరాసి విచారణలో వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డెలివరీ బాయ్ అదృశ్యం

రామచంద్రాపురం రూరల్, న్యూస్‌టుడే: విధులకు వెళ్లిన ఓ డెలివరీ బాయ్ అదృశ్యమయ్యాడు. రామచంద్రాపురం సీఐ జగన్నాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. రామచంద్రాపురం డివిజన్ శ్రీనివాస్‌నగర్‌లో ఉంటున్న వీరబత్తిన మధు అమెజాన్‌లో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఉదయం బాచుపల్లిలో డ్యూటీ ఉందంటూ వెళ్లి తిరిగి రాలేదు. అమెజాన్ కంపెనీలో విచారణ చేయగా సోమవారం డ్యూటీకి రాలేదని చెప్పారు. భార్య సమీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

కడుపు నొప్పితో కూలీ మృతి

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఓ కూలీ మృతి చెందాడు. పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా మామిడిగూడేనికి చెందిన మధు(27) ఇస్నాపూర్ లక్ష్మీగణపతి ధర్మకాంట వద్ద కూలీగా పనిచేస్తున్నాడు. ఈనెల 14న కాంట యజమాని తిరుపతికి ఫోన్‌చేసి కడుపునొప్పి వస్తుందని చెప్పాడు. అతన్ని పటాన్‌చెరు ప్రభుత్వాసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇంతకుముందు అతనికి కడుపునొప్పి, మూర్ఛవ్యాధి వచ్చేదని అతని బంధువు సమ్మయ్య ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి దుర్మరణం

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి చెందాడు. చందానగర్ ఎస్సై సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన కిషోర్(25) పాపిరెడ్డి కాలనీకి చెందిన కమలనాథం నందకిషోర్ అనే గుత్తేదారు వద్ద కార్మికుడిగా పనిచేస్తున్నాడు. చందానగర్‌లో ఇతర కార్మికులతోపాటు కిషోర్ ఉంటున్నాడు. ఈనెల 14న రాత్రి మద్యం తాగి డబ్బులివ్వాలని గుత్తేదారును కోరాడు. మద్యం మత్తులో ఉన్నందునా.. ఉదయం వస్తే ఇస్తానని చెప్పాడు. తర్వాత కిషోర్ గదికి వెళ్లగా.. అన్నం తినాలని తోటివారు చెప్పారు. తర్వాత తింటానని.. బయట పడుకుంటానని చెప్పాడు. అర్ధరాత్రి రెండో అంతస్తు నుంచి ప్రహరీ సందులో పడి మృతి చెందాడు. ఉదయం కింద అంతస్తులో ఉన్నవారు గుర్తించారు. పైనఅంతస్తులో పడుకొని మద్యం మత్తులో దొర్లిపడి ఉండొచ్చని భావిస్తున్నారు.



దసరా, దీపావళి శుభాకాంక్షలతో
వాసిరెడ్డి స్వగృహఫుడ్స్
బీరంగూడ, అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ దగ్గర
అన్ని శుభకార్యములకు క్యాటరింగ్ చేయబడును
స్వచ్ఛమైన నేతితో తయారుచేసిన అన్నిరకముల పిండివంటలు మా వద్ద లభించును.
స్వీట్స్ బల్క్ ఆర్డర్స్ స్వీకరించబడును
92462 13050
83748 75733
రుచికరమైన పచ్చళ్ళు, కారప్పొడులు లభించును.



ప్రథమ వర్ధంతి
మంచితనానికి మారుపేరుగా నిలిచి, అందరి మన్ననలు పొంది, దైవసన్నిధికి చేరిన మీ మధురస్మృతులు మా మదిలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ...
మీ జ్ఞాపకాలతో... శోకతప్త హృదయాలతో..
తండ్రి: దార్గుపల్లి కిష్టయ్య
భార్య: డి. భాగ్యలక్ష్మి
కూతుళ్ళు - అల్లుళ్ళు: కె. దివ్య - కె. రణధీర్, యం. గాయత్రి - యం. వివేకానంద, డి. హర్షవర్ధిని, డి. శీలాప్రణీత, డి. గీతిక
మనుమళ్ళు: కె. హర్ష, యం. కృత్విక్
మరియు కుటుంబ సభ్యులు
శ్రీ దార్గుపల్లి యాదగిరి
జననం: 10-07-1974 మరణం: 17-10-2023
కార్యస్థలం: ది. 16-10-2024న H.No. 4-21, గౌలిదొడ్డి, గండిపేట (మం), నార్సింగి మున్సిపాలిటి, రంగారెడ్డి జిల్లా, Hyd-32 నందు జరుగును. Ph: 9346340007

(c) eenadu

కుత్బుల్లాపూర్

అబ్దుల్ కలాం సేవలు మరువలేనివి


కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న నేతలు

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని గాజులరామారంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాజులరామారం రోడ్డులోని కలాం విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రపతిగా దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. భారతరత్న పురస్కారాన్ని అందుకున్న అత్యున్నత వ్యక్తిని దేశం ఎప్పటికీ మర్చిపోదన్నారు. పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే


శంకుస్థాపనలో వివేకానంద్, శ్రీశైలం యాదవ్, కమిషనర్ శ్రీహరి తదితరులు

కొంపల్లి (పేట్‌బషీరాబాద్): శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.2.26 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లలో నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కమిషనర్ కె.శ్రీహరి, కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, కవీందర్ యాదవ్, పూజారి లక్ష్మణ్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: 18 ఏళ్లు నిండినవారు ఓటరు గుర్తింపు కార్డుకు వార్డు స్థాయిలో నమోదు చేసుకునేలా ఆయా పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో యువత అధికంగా ఉన్నప్పటికీ ఓటరు నమోదు శాతం పెరగటం లేదన్నారు. జిల్లా పరిధిలో నూతనంగా మేడ్చల్ నియోజకవర్గంలో 21 కేంద్రాలు, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్‌లో 10 పోలింగ్ కేంద్రాలు పెరిగినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 2,435 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి,

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

దుండిగల్: **సమయం:** ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు. **ప్రాంతాలు:** మల్లంపేట గ్రామం, డ్రీమ్ వ్యాలీ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, ఆకాష్ లేఅవుట్, ఏపీఆర్ విల్లాస్, జీఎల్‌సీ భవన్ విల్లాస్, హైరైజ్ విల్లాస్, బాలాజీ ఎన్‌క్లేవ్, ఖాజీపల్లి రోడ్డు, ప్రణీత్‌జెమ్స్, ఆంధ్ర బ్యాంక్ వెనుక ప్రాంతం

గుత్తేదారు స్వార్థం.. మురుగు కాలువ ధ్వంసం

● అమ్మవారి ఆలయంలోకి చేరుతున్న వరద


శివాలయనగర్‌లో టిప్పర్లు వెళ్లడంతో ఛిద్రమైన మురుగు కాలువ


వాన నీరు దిగువకు వెళ్లే అవకాశం లేక పోచమ్మ గుడిలోకి చేరిన వరద

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: ఇల్లు పీకి పందిరేయడమంటే ఇదేనేమో. శ్మశాన వాటికలోకి మట్టి తరలించడానికి సిమెంటు రోడ్డు ఉన్నప్పటికీ.. గుత్తేదారు మట్టి తరలించే తన టిప్పర్ల కోసం అడ్డదారిని ఎంపిక చేసుకున్నాడు. పోచమ్మగుడి వెనుక ఉన్న మట్టి రోడ్డు మీదుగా టిప్పర్లతో శ్మశాన వాటికలోకి మట్టి తొలించడంతో డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు ధ్వంసమయ్యాయి. సోమవారం కురిసిన వర్షానికి వరద దిగువకు వెళ్లే అవకాశం లేకపోవడంతో పక్కనే ఉన్న పోచమ్మ గుడిలోకి చేరడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాజీవ్‌గాంధీనగర్ ముస్లిం శ్మశాన వాటికను అభివృద్ధి చేయడానికి ఇటీవల జీహెచ్ఎంసీ రూ.40 లక్షలు మంజూరు చేసింది. సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు టెండర్లు నిర్వహించి పనిని గుత్తేదారునకు అప్పగించారు. సూరారం సీఆర్ఎంపీ(సమగ్ర రహదారుల నిర్వహణ కార్యక్రమం) రహదారి నుంచి స్కందానగర్ వెళ్లే ప్రధాన సిమెంటు రోడ్డు మీదుగా శ్మశాన వాటికలోకి మట్టి తరలించడానికి అవకాశం ఉంది. కానీ ఈ రోడ్డు మీదుగా టిప్పర్లు వెళ్లడానికి వీలు కాదంటూ శివాలయనగర్ పోచమ్మ దేవాలయం వెనుక ఉన్న మట్టి రోడ్డును ఎంపిక చేసుకున్నాడు. ఇటీవల కురిసిన వర్షాలకు ఈ రహదారి చిత్తడిగా మారింది. దీనికితోడు భారీ మట్టి లోడుతో టిప్పర్లు ఈ రహదారి మీదుగా శ్మశాన వాటికకు వెళ్తుండడంతో మట్టి కుంగిపోయి గుంతలు ఏర్పడ్డాయి. టిప్పర్ల బరువుకు మురుగు కాలువ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైంది. మురుగుతోపాటు వాన నీరు దిగువకు వెళ్లే అవకాశం లేకపోవడంతో పోచమ్మ గుడిలోకి చేరిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సంబంధిత గుత్తేదారుతో వాటిని పునరుద్ధరింపజేస్తాం : శిరీష, సర్కిల్ డీఈ

ధ్వంసమైన మురుగు కాలువను సంబంధిత గుత్తేదారుతో పునరుద్ధరింపజేస్తాం. శ్మశాన వాటికకు వెళ్లడానికి సిమెంటు రోడ్డు ఉన్నప్పటికీ గుత్తేదారు పోచమ్మ గుడి వెనుక ఉన్న మట్టి రోడ్డును ఎందుకు ఎంపిక చేసుకున్నాడో విచారించి చర్యలు తీసుకుంటాం. ఛిద్రమైన రహదారితోపాటు మ్యాన్‌హోళ్లను పునరుద్ధరించాకనే మట్టి తరలించేలా చర్యలు తీసుకుంటాం.

మేమున్నాం.. మీకు తోడుగా..

కుత్బుల్లాపూర్ - 80085 73403, దుండిగల్ - 80085 73410
షాపూర్‌నగర్: 8008573404, పేట్‌బషీరాబాద్: 8008573405
నిజాంపేట: 8008573423, జీడిమెట్ల: 8008574405

పేట్‌బషీరాబాద్, దుండిగల్, షాపూర్‌నగర్, న్యూస్‌టుడే:

? స్ప్రింగ్‌ఫీల్ కాలనీలో పలు చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. అంధకారం నెలకొంటోంది. **- ఆనంద్‌రెడ్డి, స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ**

✓ వెలగని దీపాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. - రఘుపతిరెడ్డి, డీఈ, కుత్బుల్లాపూర్ సర్కిల్

? జీడిమెట్ల గ్రామం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ గల్లీలోని పోచమ్మ ఆలయం వద్ద నియంత్రిక ఏర్పాటు చేయడానికి దిమ్మె ఏర్పాటు చేశారు. కానీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదు. **- కాలే నగేశ్, జీడిమెట్ల గ్రామం**

✓ ఎల్సీల సమస్య వల్ల ఏర్పాటు చేయలేకపోయాం. వారం రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- జ్ఞానేశ్వర్, ఏఈ, పేట్‌బషీరాబాద్ సెక్షన్**

? మల్లంపేట ఆటో స్టాండ్ సమీపంలో నెల రోజులుగా మ్యాన్‌హోల్ నుంచి మురుగు రోడ్డుపై పారుతుంది. పాఠశాలకు ఆనుకొని, గృహ సముదాయాల మధ్య మురుగు నిలవడంతో విద్యార్థులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. **- హన్మంతరావు స్థానికుడు**

✓ పారిశుద్ధ్య సిబ్బందితో మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం. **- సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్ పురపాలిక.**

? గాజులరామారం డివిజన్ బాలాజీలేఅవుట్‌లోని ఉద్యానంలో వాకింగ్ ట్రాక్ నిర్మించారు. నిర్వహణను గాలికొదిలేశారు. ఉద్యానంలో పిచ్చిమొక్కలు పెరిగాయి. అందులోకి వెళ్లడానికి వీలులేకుండా తయారైంది. **- గోవర్ధన్‌రెడ్డి, గాజులరామారం**

✓ ఉద్యానంలో వాకింగ్‌ట్రాక్, ఇతర అభివృద్ధి పనులకు నిధులు అవసరం. పిచ్చిమొక్కలు తొలగింపజేస్తాం. **-కల్యాణ్, ఏఈ, గాజులరామారం**

? గాజులరామారం ప్రధాన రహదారిలోని ప్రభుత్వ ఆసుపత్రి కూడలిలో తాగునీరు లీకేజీ అవుతోంది. వారం రోజులుగా మంచినీరు వృధా అవుతోంది. **- ఎం.వి.మల్లేష్, శ్రీనివాసనగర్ కాలనీ**

✓ సీఆర్ఎంపీ రోడ్డులో తవ్వకాలకు అనుమతి ఇవ్వడం లేదు. రాత్రి పనులు చేయాలని సంబంధిత అధికారులు చెబుతున్నారు. త్వరలో రాత్రి రోడ్డును తవ్వి లీకేజీకి మరమ్మతులు చేయిస్తాం. **-రవి, జలమండలి డీజీఎం**

చెత్త వేసి.. ఇబ్బందులు కలిగించి



గాజులరామారం డివిజన్ మహదేవపురంలో ప్రధాన రహదారిపై చెత్త వేస్తున్నారు. రెండు వైపులా సర్వీస్ రోడ్లు ఉన్నాయి. కొందరు ఇతర ప్రాంతాల నుంచి ట్రాక్టర్లలతో చెత్త తీసుకువచ్చి ప్రధాన రహదారి, సర్వీస్‌రోడ్డు మధ్య వేస్తున్నారు. దుర్గంధం వెలువడుతోంది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, షాపూర్‌నగర్

ఇలాగుంటే.. వెళ్లేదెలా..?



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని ప్రాణవాయు పార్కులో ఐదు కిలోమీటర్ల వరకు నడక దారి నిర్మించారు. ఆ మార్గంలో రెండు వైపులా పిచ్చిమొక్కలు పెరిగాయి. ఎదురుగా ఎవరైనా వస్తే పక్కకు జరిగే వీలులేదు. – న్యూస్‌టుడే, షాపూర్‌నగర్

వర్షమొస్తే.. వెతలే!



వర్షమొస్తే బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లోని జయదీపికా ఎస్టేట్ కాలనీ ముంపునకు గురవుతుంది. బీవీఆర్ ఐటీ కాలనీ, బాచుపల్లి ప్రధాన రహదారి మధ్య ఉన్న ఈ కాలనీ లోతట్టు ప్రాంతం. కాలనీలో వందకుపైగా అపార్ట్‌మెంట్ సముదాయాలున్నాయి. కొద్దిపాటి వాన కురిసినా.. వీధులు ముంపు బారిన పడతాయి. రెండు మూడు రోజుల వరకు బురద ఉంటుంది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – న్యూస్‌టుడే, నిజాంపేట

చిట్టీల వ్యాపారం.. రూ. కోట్లలో మోసం

జీడిమెట్ల,న్యూస్‌టుడే: నాలుగు దశాబ్దాలపాటు అందరితో సన్నిహితంగా ఉన్నాడు. చిట్టీల వ్యాపారం చేస్తూ రూ. కోట్లలో లావాదేవీలు నిర్వహించాడు. అదను చూసి డబ్బులు చెల్లించకుండా పరారయ్యాడో వ్యాపారి. విషయం తెలిసిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వ్యాపారి చింతల్ శ్రీసాయినగర్‌లో నలభై ఏళ్ల నుంచి నివాసముండేవాడు. స్థానికంగా మంచి పరిచయాలు ఉండడంతో చిట్టీల వ్యాపారం మొదలుపెట్టాడు. రూ.లక్ష నుంచి రూ.50 లక్షల వరకు చిట్టీలను నిర్వహించేవాడు. అతని వద్ద కూలీలు, చిరు వ్యాపారులు ఎక్కువగా చిట్టీలు వేసేవారు. కొంత కాలంగా చిట్టీ పాట పాడిన వారికి డబ్బులు ఇవ్వకుండా.. ఎక్కువ వడ్డీ ఇస్తానని చెప్పేవాడు. అతని మాటలు నమ్మిన వారు డబ్బులు అతని వద్దే ఉంచేవారు. మూడు నెలలుగా బాధితులు డబ్బులు కావాలని అతడిపై ఒత్తిడి చేశారు. రేపు, మాపు అంటూ రోజులు గడిపేవాడు. అందరూ ఒత్తిడి చేయడంతో దసరా పండగ తర్వాత ఇస్తానని నమ్మించాడు. బాధితులు పండగ మరుసటి రోజు ఇంటికి వెళ్తే తాళం ఉంది. మంగళవారం కూడా ఇంటికి తాళం వేసి ఉంది. ఫోన్లు చేస్తే స్పందన లేకపోవడంతో బాధితులు జీడిమెట్ల పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచన మేరకు సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. సరైన ఆధారాలు లేవని, పూర్తి ఆధారాలతో రావాలని తిప్పి పంపించినట్లు సమాచారం. బాధితులు చాలా ఎక్కువగా ఉంటారని, సుమారు రూ.30 కోట్ల వరకు మోసం చేసినట్లు స్థానికులు తెలిపారు.

పుల్లినం ఏరోస్పేస్‌తో ఎంఎల్ఆర్ఐటీ ఒప్పందం


పుల్లినం ఏరోస్పేస్ ప్రతినిధితో ఒప్పందం చేసుకుంటున్న కళాశాల ప్రతినిధి

దుండిగల్, న్యూస్‌టుడే: దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో మంగళవారం పుల్లినం ఏరోస్పేస్‌తో సదరు కళాశాల ఒప్పందం చేసుకుంది. కళాశాలలో చదువుతున్న ఏరోనాటికల్ విభాగం విద్యార్థులకు ఈ ఒప్పందం ఎంతో ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. పుల్లినం ఏరోస్పేస్ ఫౌండర్ కరుణాకరన్, కోఫౌండర్ శ్యాంప్రసాద్, కళాశాల ఏరోనాటికల్ విభాగాధిపతి సత్యనారాయణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

నిర్వహణ కరవు.. ఇంకుడుగుంతలు కనుమరుగు


చెత్తాచెదారంతో కూడుకుపోయిన ..

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: ఇంకుడు గుంతల నిర్వహణపై సర్కిల్ అధికారులకు చిత్తశుద్ధి లోపించింది. జంట సర్కిళ్ల కార్యాలయాల పరిధిలోని కాలనీలు, బస్తీల్లో ప్రజల భాగస్వామ్యంతో గతంలో 1500 లకుపైగా ఇంకుడు గుంతలను నిర్మించారు. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలోని ఉద్యానంలో రూ. లక్షకుపైగా వెచ్చించి మూడు చోట్ల భారీ ఇంకుడు గుంతలను తవ్వించారు. వాటిలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పూడికను ఎప్పటికప్పుడు తొలగించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. కానీ సర్కిల్ కార్యాలయం ఆవరణలోని ఇంకుడు గుంతల నిర్వహణపై చిత్తశుద్ధి కొరవడింది. మూడింటిలో రెండు ఇంకుడు గుంతలు కనుమరుగయ్యాయి. మూడోది కూడా చెత్తాచెదారం, మట్టితో కూడుకుపోయింది. కార్యాలయం ఆవరణలోని ఇంకుడు గుంతల పరిస్థితి ఇలా ఉంటే.. బస్తీలు, కాలనీల్లోని వాటిని ఎవరు పట్టించుకుంటారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా జూనియర్స్ ఖోఖో జట్ల ఎంపిక నేడు

నారాయణగూడ, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లా జూనియర్స్ ఖోఖో (అమ్మాయిలు, అబ్బాయిలు) జట్ల ఎంపిక ఈ నెల 16న బుధవారం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి పోచప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు జింఖానా మైదానంలో ఈ ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపిక ట్రయల్స్‌లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రం, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ట్రయల్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అక్టోబరు చివరి వారంలో మహబూబ్‌నగర్‌లో జరిగే 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ ఖోఖో పోటీలకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాలకు 94406 99225 నంబరులో సంప్రదించాలన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నేత

దుండిగల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం కుత్బుల్లాపూర్ బి- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా శుభాకాంక్షలు తెలిపారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన


పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, డీఈ శిరీష

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: సూరారం డివిజన్ పరిధి టీఎస్ఐఐసీ కాలనీలో రూ.2 కోట్లతో చేపట్టిన వేదుకల భవనం (ఫంక్షన్‌హాలు) నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, గాజులరామారం సర్కిల్ డీఈ శిరీష పరిశీలించారు. ఇప్పటికే రూ.కోటి విడుదల కావడంతో రెండు అంతస్తుల భవనం పనులు చేపడుతున్నారు. ఆరు నెలల్లో పనులను పూర్తిగా చేయించేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. కాలనీ అధ్యక్షుడు సురేష్‌బాబు, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

జలమండలిలో స్వచ్ఛతకు తూట్లు

● పారిశుద్ధ్యం పట్టని యంత్రాంగం


కుత్బుల్లాపూర్ జలమండలి డివిజన్ కార్యాలయం వెనుక పేరుకుపోయిన వ్యర్థాలు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లోనే పారిశుద్ధ్యం పడకేస్తోంది. 'స్వచ్ఛ సర్వేక్షణ్' కార్యక్రమంలో భాగంగా వార్డులవారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ.. పరిసరాల శుభ్రతను ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇళ్లలో వెలువడే తడి, పొడి చెత్తను వేరు చేసి ఇంటింటికి వచ్చే 'స్వచ్ఛ ఆటో టిపర్ల' నిర్వాహకులకు ఇవ్వాలని చెబుతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త, వ్యర్థాలు పారవేస్తే రూ.5000 వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. కానీ జలమండలి కార్యాలయంలో మాత్రం స్వచ్ఛత పాటించకపోవడం విమర్శలకు తావిస్తోంది. సంబంధిత కార్యాలయంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక సిబ్బందిని నియమించినా.. కార్యాలయం ఆవరణలో నెలల తరబడి వ్యర్థాలు పేరుకుపోతున్నాయి.

జన్యు సంబంధిత పరిశోధనలను ప్రోత్సహించాలి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మల్టీడ్రగ్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్ల వంటి సమస్యలు, సవాళ్లను అధికమించేందుకు జన్యు సంబంధిత పరిశోధనలను ప్రోత్సహించాలని హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ) డైరెక్టర్ డా.వినయ్ కె.నందికూరి అన్నారు. సజ్జ హార్ట్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవాన్ని మంగళవారం అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.వినయ్ కె.నందికూరి హాజరైన మాట్లాడుతూ.. వైద్య రంగంలో మెరుగైన ఫలితాల కోసం దేశంలో పరిశోధనలను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డా.లోకేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రుల ఎండీ డా.గోపీచంద్ మన్నం, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.ప్రభాకరన్ దొరైరాజ్, ఆదిత్య కొప్పుల తదితరులతో పాటు ప్రముఖ వైద్య నిపుణులు, వైద్య విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చోరీ


తరగతి గదిలో పారేసిన స్విచ్ బోర్డు

జీడిమెట్ల, న్యూస్‌టుడే: కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సుమారు 20 గదుల్లోని వైర్లను ఆగంతుకులు ఎత్తుకెళ్లారు. ఉపాధ్యాయులు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు నెలల క్రితం కూడా వైర్లు చోరీకి గురయ్యాయి. వైర్లను ఏర్పాటు చేయడానికి సుమారు రూ.లక్ష వరకు అవుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విజయ డయాగ్నస్టిక్స్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహదీపట్నానికి చెందిన అసిఫ్‌ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండె వ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకిలోని విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. అయితే నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3 ఉన్నట్టు చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షలో రుజువు కావడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

అమెజాన్ సంస్థకు మొట్టికాయలు

ఈనాడు, హైదరాబాద్: డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా కమిషన్ జరిమానా విధించింది. నగరానికి చెందిన బి.మల్లేష్ ప్రతివాద సంస్థ వేదిక ద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేశారు. చెప్పిన సమయానికి ల్యాప్‌టాప్ డెలివరీ చేయకపోగా దానికి బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. దీంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించి సంబంధిత సాక్ష్యాలను సమర్పించారు. విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు..

ఈనాడు, హైదరాబాద్: అసహజ చికిత్సలతో వినియోగదారుని ఇబ్బంది పెట్టిన కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. రూ.50వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. పహాడీషరీఫ్‌కు చెందిన ఎం.సంధ్య స్లిమ్ ట్రీట్‌మెంట్ కోసం ప్రతివాద సంస్థను 2022 అక్టోబరులో సంప్రదించారు. 20 కేజీల బరువు తగ్గించేందుకు రూ.60వేలు ఫీజు అవుతుందని చెప్పగా 'సేవ్‌ఇన్' యాప్ ద్వారా రూ.50వేలు రుణం తీసుకొని ఫిర్యాదీ ఫీజు చెల్లించారు. అయితే అసహజ చికిత్సలతో అనారోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. విచారించిన కమిషన్ ఈ మేరకు తీర్పు వెలువరించింది.

టీవీఎస్ మోటార్ కంపెనీకి..

ఈనాడు, హైదరాబాద్: తయారీ లోపం ఉన్న వాహనం, నాసిరకం విద్యుత్తు ఛార్జర్‌ను విక్రయించడంతోపాటు సేవాలోపానికి పాల్పడిన టీవీఎస్ మోటార్ కంపెనీకి హైదరాబాద్-2 వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. ఫలక్‌నుమాకు చెందిన రమావత్ వీణ ఫిర్యాదును విచారించిన కమిషన్..ఆమె చెల్లించిన రూ.1,25,331 రీఫండ్‌తోపాటు రూ.25వేలు పరిహారం చెల్లించాలని సంస్థను ఆదేశించింది. 45 రోజుల్లో మొత్తం డబ్బు చెల్లించాలని లేనిచో 12 శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

వైఫల్యాలను అధిగమిస్తేనే విజయాలు సొంతం



మాట్లాడుతున్న డా.హిప్పో పద్మాకమలాకర్

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్పో పద్మాకమలాకర్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డులోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాలులో క్లబ్ ఆధ్వర్యంలో 'యువత-సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. యువత ఉన్నతంగా ఆలోచించి.. ఆ ఆలోచనలను ఆచరణలో పెడితే గొప్పగా రాణిస్తారన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడంలో కొంత వెనుకబడి ఉందన్నారు. జీవన ప్రయాణంలో కష్టాలు, వైఫల్యాలు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రఘు, కృష్ణవేణి, స్వరూపారాణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా మహమ్మద్ జాకీర్

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా చింతల్‌కు చెందిన న్యాయవాది మహమ్మద్ జాకీర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పీసీసీ లీగల్ సెల్ ఛైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ గాంధీ భవన్‌లో ఆయనకు నియామకపత్రం అందజేశారు.

ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు: పీడీఎస్‌యూ

నల్లకుంట,న్యూస్‌టుడే: విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుం బకాయిలు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి యూనిటీ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ హెచ్చరించారు. గత భారాస ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మంగళవారం వారొక ప్రకటనలో విమర్శించారు. మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీఎంబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సోమవారం నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయని గుర్తుచేశారు. సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ఈ-పాస్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 29

మేడ్చల్ కలెక్టరేట్,న్యూస్‌టుడే: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ఈ-పాస్ రిజిస్ట్రేషన్లు 29వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని ఆశాఖ జిల్లా అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఇ-పాస్ వెబ్‌సైట్ https:///www.tgepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

పర్యవేక్షణ లోపం.. పరికరాలు నిరుపయోగం

అలంకారప్రాయంగా ఓపెన్ జిమ్‌లు


మల్లంపేట ఆకాష్ లేఅవుట్‌లోని వృథాగా ఓపెన్ జిమ్

దుండిగల్, న్యూస్‌టుడే: ఆరోగ్య పురపాలిక నినాదంతో ఆహ్లాదకరమైన ప్రదేశాల్లో ఉచితంగా ఓపెన్ జిమ్‌లను మూడేళ్ల క్రితం దుండిగల్ పురపాలిక ఏర్పాటు చేసింది. పురపాలిక పరిధిలోని 5 ప్రాంతాల్లో రూ.40 లక్షలతో వాటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం జిమ్‌లలో ఏర్పాటుచేసిన పరికరాలు పనిచేయడం లేదు. దీంతో ఓపెన్ జిమ్‌లు అలంకారప్రాయంగా మారాయి.

అందుబాటులోకి తేవాలి..

నగర ప్రజల జీవన శైలిలో మార్పుల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వైద్య నిపుణులు పేర్కొన్నారు. సరైన వ్యాయామం లేకపోవడంతో యువతీయువకులు ఒత్తిడికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో నెల నెలా రుసుం చెల్లించి ప్రైవేటు జిమ్‌లకు వెళుతున్నారు. దీంతో పురపాలిక పరిధిలోని మల్లంపేట ఆకాష్ లేఅవుట్ లో రూ.10 లక్షలు.. పోచమ్మ ఆలయం వద్ద రూ.5 లక్షలు.. డి.పోచంపల్లి 9వ వార్డులోని గాయత్రి కాలనీలో రూ.5 లక్షలు.. దుండిగల్ వార్డు కార్యాలయం ఆవరణలో రూ.10 లక్షలు.. చర్చి గాగిల్లాపూర్‌లోని 28వ వార్డులో రూ.10 లక్షలతో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌లకు విశేష ఆదరణ లభించింది. వాటిలో రోవర్, స్కై-వాకర్, ఎయిర్ వాకర్, స్టాండింగ్ అండ్ సీటర్ ట్విస్టర్, చెస్ట్ ప్రెషర్, షోల్డర్ బిల్డర్, లెగ్ ప్రెస్, స్విచ్ ఆఫ్ బోర్డు పరికరాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటిలోని పరికరాలు దాదాపు పనిచేయడం లేదు. కొన్ని విరిగిపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి పరికరాలకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. బహదూర్‌పల్లి, బౌరంపేటలోనూ ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని యువత కోరుతోంది. జిమ్‌లలో శిక్షకులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం

– సత్యనారాయణ, కమిషనర్, దుండిగల్ పురపాలిక

జిమ్‌లలోని పరికరాలకు మరమ్మతులు చేయించేందుకు రూ.5 లక్షలు కేటాయించాం. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి మరమ్మతులు చేయిస్తాం.

సికింద్రాబాద్

• సికింద్రాబాద్ • కంటోన్మెంట్ • సనత్‌నగర్

ఎర్రగడ్డ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: (ఇవి మంగళవారం నాటివి.. కిలోకు రూపాయల్లో) టమాట 47, నల్ల వంకాయ 35, పొడుగు వంకాయ 28, బెండ 35, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 35, క్యాప్సికం 65, పచ్చికాకర 38, సందిబీర 38, క్యాబేజి 23, క్యారెట్ 45, దొండ 35, గుండుబీన్స్ 85, గింజ చిక్కుడు 65, గోకరకాయ 40, కీర 23, దోస 40, బీట్‌రూట్ 25, ఉల్లి 40, ఆలు 37, చామ 37, మొరంగడ్డ 35, కంద 65, గోబీ 23, సొర 17, పొట్లకాయ 23, అరటి 9, మునగ 4, మామిడి 105, ముల్లంగి 5, ఒక్కపొరక 55, పేరుశనగ 50, నిమ్మకాయలు(డజన్) 45, అల్లం(కొహిర్) 160, అల్లం(తెల్లది) 160, వెల్లుల్లి 320.

అల్వాల్, న్యూస్‌టుడే: టమాట 47, వంగ 35, బెండ 35, పచ్చిమిర్చి 40, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 23, క్యారెట్ 45, దొండ 40, ఆలు 37, ఉల్లి 34, సొర 17, పొట్ల 23, బీన్స్ 85, గోరుచిక్కుడు 40, చిక్కుడు 65, దోస 40, బీర 45, కాకర 38, చామగడ్డ 37, కీర 35, క్యాప్సికం 65, బీట్‌రూట్ 25, కందగడ్డ 65.

ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు: పీడీఎస్‌యూ

నల్లకుంట, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుము బకాయిలు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి యూనియన్ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మంగళవారం వారొక ప్రకటనలో విమర్శించారు. మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సోమవారం నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయని గుర్తు చేశారు. కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

నిమజ్జనానికి తరలిన అమ్మవారి విగ్రహాలు



తార్నాక చింతల్‌లో యువసేన యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

లాలాపేట, న్యూస్‌టుడే: దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తార్నాక డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలు సోమవారం రాత్రి నిమజ్జనానికి తరలి వెళ్లాయి. డప్పు చప్పుళ్ల మధ్య కళాకారులు, యువకుల డ్యాన్సులతో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. తార్నాక చింతల్‌లో యువసేన యూత్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాజాపా నాయకుడు బండ చంద్రారెడ్డి పాల్గొని అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. దివ్య, మల్లేశ్వరి, రేఖ, అలేఖ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



నివాళులర్పిస్తున్న శ్రీలతాశోభన్‌రెడ్డి

లాలాపేట, న్యూస్‌టుడే: మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం తార్నాకలోని ఉపమేయర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపమేయర్ శ్రీలతాశోభన్‌రెడ్డి కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, నాయకులు పవన్‌కళ్యాణ్, భాస్కర్, రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

'కుడా'లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

బషీర్‌బాగ్: కులీకుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థ(కుడా)లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని 'కుడా' ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ శంషాద్ ఖాద్రీ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు

నిరుపయోగంగా కుమ్మరిబస్తీ కమ్యూనిటీ హాల్



అమీర్‌పేట, న్యూస్‌టుడే: బస్తీ వాసుల ప్రయోజనం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి వారి ఆయుధ్య కుందట నిర్మించిన అమీర్‌పేట కుమ్మరిబస్తీ కమ్యూనిటీహాల్ శిథిలావస్థకు చేరువవుతోంది. ప్రస్తుతం ఇది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. బస్తీలో కుండలు తయారు చేసే వారితో పాటు ఇతర వర్గాల వారు సైతం ప్రజలు అధిక సంఖ్యలోనే నివసిస్తున్నారు. వీరి సామాజిక అవసరాల కోసం కమ్యూనిటీహాల్ నిర్మించేందుకు 20 గజాల స్థలాన్ని కేటాయించారు. నిర్మాణాన్ని చేపట్టిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం విడతల వారీగా రెండతస్తుల్లో హాల్‌ను నిర్మించింది. అందుకు రూ.20లక్షల వరకు ఖర్చు చేసింది. సామాజిక భవనం బస్తీ చివరన ఉంది. అక్కడికి వెళ్లేందుకు సరైన దారి కూడా లేదు. దీంతో ప్రస్తుతం అక్కడ చెత్తాచెదారం, పనికిరాని సామాగ్రి నిల్వ చేస్తున్నారు.

బస్తీ దవాఖాన ప్రతిపాదన బుట్టదాఖలు

స్థలాభావంతో ఆయిదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న కమ్యూనిటీహాల్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ బస్తీ వాసులతో కలిసి మాజీ కార్పొరేటర్ శేషుకుమారి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జిల్లా వైద్యాధికారి డా.వెంకట్ గతంలో కమ్యూనిటీహాల్‌ను సందర్శించారు. బస్తీ దవాఖానాగా హాల్‌ను తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని అధికారులు చెప్పినప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

పోటీ ప్రపంచంలో విద్యకు ప్రాధాన్యం



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎనలేని ప్రాధాన్యం ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పేదింటి నుంచి మొదలు దేశ రాష్ట్రపతి పిల్లల వరకు అందరికి అవసరమయ్యేది చదువు మాత్రమేనని తెలిపారు. మంగళవారం అంబర్‌పేట సీపీఎల్ ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో భారత్ సేవాశ్రమ స్వామిజీల ముసిక్వరానంద, వెంకటేశ్వరానంద ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువుల్లో రాణించాలంటే తెలుగుతో పాటు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలని సూచించారు. డిప్యూటీ డీఈఓ విజయలక్ష్మి, స్థానిక నేతలు ఆనంద్‌గౌడ్, అజయ్, నాగభూషణం, రవీందర్‌గౌడ్, యశ్వంత్, భిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జలమండలిలో కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్

బాగ్‌లింగంపల్లి: జలమండలిలో నగర జనాభాకు అనుగుణంగా కార్మికులు, ఉద్యోగుల సంఖ్యను పెంచాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జలమండలి ఎండీ అశోక్‌ను కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ కార్యాలయంలో మాట్లాడుతూ.. రోజు రోజుకు మహానగరం విస్తరిస్తోందని, అందుకు అనుగుణంగా సేవలు అందించేందుకు వాటర్ బోర్డు చర్యలు చేపట్టాలన్నారు. యూనియన్ సలహాదారు మహ్మద్ షకీల్, ఉపాధ్యక్షుడు కొమురయ్య, కార్యవర్గ సభ్యులు అంజయ్య, సత్యనారాయణ, శంకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం..మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

సికింద్రాబాద్	:	8008573368
కంటోన్మెంట్	:	8008573361
సనత్‌నగర్	:	8008573356

సనత్‌నగర్, న్యూస్‌టుడే:

? సనత్‌నగర్‌లోని సెయింట్ థెరెసా ఆసుపత్రికి వెళ్లే దారిలో మోకాలి లోతు నీరు చేరింది. –మెహవిష్, సెయింట్ థెరెసా పాఠశాల విద్యార్థిని

✓ ట్యాంకర్‌తో నీటిని తోడి తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇక్కడి పైప్‌లైన్ పనులకు నిధులు మంజూరైన వెంటనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. –సందీప్, ఏఈ, జీహెచ్ఎంసీ

'రాడార్ కేంద్రం ఏర్పాటుతో వేలాది చెట్లు నేలమట్టం కానున్నాయి'



బేగంపేట, న్యూస్‌టుడే: దామగుండంలో వీఎఫ్ఎల్ రాడార్ కేంద్రానికి మూడు వేల ఎకరాల అటవీ స్థలం కేటాయించడంతో పర్యావరణం, జీవ వైవిధ్యంతో పాటు మానవాళికి ఎంతో హాని కలుగుతుందని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బేగంపేటలోని తన కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. రాడార్ కేంద్రం ఏర్పాటుతో వేలాది చెట్లు నేలమట్టం కానున్నాయని పేర్కొన్నారు. ఒక్కో చెట్టును పెంచాలంటే ఏళ్ల తరబడి కంటికి రెప్పలా సంరక్షించాల్సి ఉంటుందన్నారు. భారాస ప్రభుత్వ హయాంలో హరిత హారం ద్వారా లక్షలాది మొక్కలునాటి పచ్చదనంతో పాటు హరితశాతాన్ని పెంపొందించిన విషయం గుర్తు చేశారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టులు హర్షించదగినవే అయినప్పటికీ ప్రాజెక్టుల మాటున మానవాళి మనుగడను ప్రశ్నార్థకం చేస్తే అంతకంటే మూర్ఖత్వం మరొకటి ఉండదన్నారు. పర్యావరణానికి, ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయం గురించి ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలని కోరారు. దామగుండం ప్రాజెక్టుతో జీవ వైవిధ్యం దెబ్బతింటుందని, వ్యవసాయంపై ఆధారపడిన గిరిజనులు ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

'సమగ్ర కుల గణనను స్వాగతిస్తున్నాం'



మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న గౌడ, కల్లుగీత సంఘాల నేతలు

బాగ్‌లింగంపల్లి: కుల గణన చేపట్టడంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ కీలక భూమిక పోషించారని తెలంగాణ గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బి.బాలరాజుగౌడ్, కన్వీనర్ ఎ. వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సత్కరించారు. అనంతరం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణనకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గౌడ ఐక్య సాధన సమితిరాష్ట్ర అధ్యక్షుడు ఎ.నారాయణగౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, టీపీసీసీ కార్యదర్శి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'అర్చకుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోంది'



రవీంద్రాచార్యులు

సనత్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్చక, ఉద్యోగుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయ, ధర్మాదాయశాఖ అర్చక, ఉద్యోగుల ఐకాస కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు అన్నారు. మంగళవారం సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవస్థాన ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవాదాయశాఖ మంత్రిగా కొండా సురేఖ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఆ శాఖలో ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేస్తూ విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. దేవాదాయశాఖలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ ముందుకు పోతున్నారన్నారు. అర్చర, ఉద్యోగులకు లబ్ధి చేకూరేలా వెల్ఫేర్ బోర్డు ద్వారా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మంత్రికి దక్కుతుందన్నారు. బోనాలు, బతుకమ్మ, దసరా నవరాత్రుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని వసతులు కల్పించి ఉత్సవాలను విజయవంతం అయ్యేందుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు అర్చక, ఉద్యోగ ఐకాస ప్రతినిధులు పాల్గొన్నారు.

కుమ్మరిగూడలోని దేవాలయంలో మొదలైన పూజలు



ఆలయ కమాన్ వద్ద కార్పొరేటర్లు, తదితరులు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని దేవాలయంలో ఈనెల 14న దుండగుడు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఆ దేవాలయంలో మంగళవారం పూజలు మొదలయ్యాయి. బస్తీ ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ కొంతం దీపికతో కలిసి మంగళవారం ఉదయం సంప్రోక్షణ చేయించారు. వేదపండితుల సూచనల మేరకు దేవాలయంలో కలశస్థాపన చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్‌డీఎంఏ మాజీ ఉపాధ్యక్షుడు మర్రి శశిధర్‌రెడ్డి, కార్పొరేటర్లు కొంతం దీపిక, రాజ్యలక్ష్మి, సునిత, గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాలయ్య, మాజీ కార్పొరేటర్ వసంతయాదవ్ తదితరులు అమ్మవారి దేవాలయాన్ని సందర్శించారు.

ఇంటెలిజెన్స్ వైఫల్యం: మర్రి శశిధర్‌రెడ్డి

రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వర్గాల వైఫల్యం కారణంగానే కుమ్మరిగూడలోని అమ్మవారి విగ్రహం ధ్వంసం లాంటి ఘటనలు జరుగుతున్నాయని మర్రిశశిధర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాతే ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు.

విషమంగా నిందితుడి పరిస్థితి

అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసి పట్టుబడిన నిందితుడి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిందితుడు ఇంకా స్పృహలోకి రాలేదని, తలలో రక్తస్రావం జరిగినట్లుగా వైద్యులు గుర్తించారని తెలిసింది.

పోలీసుల కట్టుదిట్టమైన భద్రత...

దేవాలయం వద్ద మార్కెట్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. నగర కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాల మేరకు నార్త్ జోన్ డీసీపీ పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో పోలీసులు గస్తీని ఏర్పాటు చేశారు. ఆలయానికి బయట వ్యక్తులు ఎవరూ రాకుండా ఉండేలా పికెట్లను ఏర్పాటు చేశారు. ఉత్తర మండలానికి చెందిన పలువురు ఇన్‌స్పెక్టర్లతో పాటు మహంకాళి ఏసీపీ సర్దార్‌సింగ్ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

బకాయిలు విడుదల చేయండి: ఏబీవీపీ

నారాయణగూడ, న్యూస్‌టుడే: దాదాపు రూ.8 వేల కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ చెక్క బాలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తోందని, ఇప్పటివరకు పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. వెంటనే ఉపకారవేతనాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మహిళా సాధికారతకు సహకారం: తలసాని



శ్రీనివాస్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న బతుకమ్మ ఉత్సవ కమిటీ ప్రతినిధులు

సనత్‌నగర్, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో మహిళా సాధికారతకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల జెక్‌కాలనీలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలు విజయవంతమైన నేపథ్యంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు తలసానిని మారేడుపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా జెక్‌కాలనీలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుతున్నారని కమిటీ ప్రతినిధులను అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ, బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చింతిరెడ్డి ప్రభు, ప్రతినిధులు హైమావతి, భాగ్యలత తదితరులు ఉన్నారు.

ఇన్‌స్టాలో వీడియోలకు లైక్‌లు కొట్టాలని..

రూ.20.35 లక్షల స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: నమ్మించి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్‌కాల్ చేసి ఓ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతున్నామని చెప్పాడు. ఇన్‌స్టాగ్రామ్ వీడియోలపై అవగాహన పెంచడంతో పాటు క్లిక్ త్రూ రేట్‌ను పెంచడంలో తమ కంపెనీ ప్రత్యేకత అన్నాడు. చేయాల్సిందల్లా వీడియోలను లైక్ చేయాలని. . స్క్రీన్‌షాట్‌లను తీసి, తమకు పంపితే చాలు ఒక్కో లైక్‌కు రూ.150 చొప్పున సంపాదించే అవకాశం ఉందన్నాడు. నమ్మిన బాధితుడు అవతలి వ్యక్తి చెప్పినట్లు క్రిప్టో కరెన్సీలో బాధితుడు పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేశాడు. చివరకు బాధితుడికి వెబ్‌సైట్ లింక్ పంపించారు. అందులో బాధితుడు పెట్టిన రూ.20.35 లక్షలకు పెద్ద ఎత్తున లాభం వచ్చినట్లు కనిపిస్తోంది. కానీ ఉపసంహరించుకునే అవకాశం లేకుండా చేశారు. మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహదీపట్నానికి చెందిన అసిఫ్‌ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండె వ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకిలోని విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. అయితే నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3 ఉన్నట్టు చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షలో రుజువు కావడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

అమెజాన్ సంస్థకు మొట్టికాయలు

ఈనాడు, హైదరాబాద్: డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా కమిషన్ జరిమానా విధించింది. నగరానికి చెందిన బి.మల్లేష్ ప్రతివాద సంస్థ వేదిక ద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేశారు. చెప్పిన సమయానికి ల్యాప్‌టాప్ డెలివరీ చేయకపోగా దానికి బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. దీంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించి సంబంధిత సాక్ష్యాలను సమర్పించారు. విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

డెలివరీ సేవల్లో లోపంపై తపాలాశాఖకు..

ఈనాడు, హైదరాబాద్: దుస్తుల డెలివరీ చేయకుండా ఇబ్బందిపెట్టిన తపాలాశాఖకు హైదరాబాద్ వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. బషీర్‌బాగ్‌కు చెందిన సుప్రియ గ్రోవర్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. డెలివరీ చేయని దుస్తులకు అయిన మొత్తం రూ.1,01,325, 12శాతం వడ్డీతో రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు చెల్లించాలని తపాలాశాఖ, అబిడ్స్ జీపీవోను ఆదేశించింది.

గృహజ్యోతికి కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకోండి

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నివసించే అర్హులైన ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం ఫలాలు అందించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ నాయకుడు తేలుకుంట సతీష్‌గుప్తా అన్నారు. మంగళవారం ఆయన మారేడుపల్లి ఏడీఈ విజయ్‌కుమార్, ఏఈ శ్రీధర్‌లతో భేటీ అయ్యారు. అయిదో వార్డు పరిధిలో గృహజ్యోతి పథకం అమలు తీరుతెన్నులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సతీశ్‌గుప్తా మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రైలు ప్రయాణికురాలి బ్యాగు అపహరణ

రెజిమెంటల్‌బజార్: రైల్లో నగరానికి వస్తున్న ప్రయాణికురాలి బ్యాగు చోరీకి గురైంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. హిమాయత్‌నగర్‌లో ఉండే లక్ష్మి ప్రైవేట్ పాఠశాల్లో ఉపాధ్యాయిని. ఆమె తన భర్తతో కలిసి హజారత్ నిజాముద్దీన్ రైల్వేస్టేషన్ నుంచి ఈనెల 14న దురంతో ఎక్స్‌ప్రెస్ రైల్లో నగరానికి బయలుదేరింది. కొంతసేపటి తర్వాత తన బ్యాగు చూసుకోగా కనిపించలేదు. అందులో 13 గ్రాములు బంగారు నగలు, ట్యాబ్ ఉంది. మంగళవారం రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం జీఆర్పీ పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు.

చరవాణి చోరీ.. రూ.లక్ష బదిలీ

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: రైల్లో చోరీకి గురైన ప్రయాణికుడి చరవాణి నుంచి రూ.లక్ష నగదు బదిలీ కావడాన్ని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. తెనాలికి చెందిన సత్తయ్య ఆసుపత్రిలో ఉన్న తన కుమారుడి వద్దకు వెళ్లేందుకు ఈనెల 9న పల్నాడు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో గుంటూరు నుంచి సికింద్రాబాద్‌కు వచ్చాడు. రైలు దిగే సమయంలో తన జేబులోని చరవాణి చోరీకి గురైనట్లు గుర్తించాడు. ఇబ్రహీంపట్నంలో ఆసుపత్రిలో ఉన్న కుమారుడి వద్దకు వెళ్లి మరుసటి రోజు కొత్త సిమ్‌కార్డును తీసుకున్నాడు. తన ఫోన్‌పే నుంచి రూ.1,00,500 నగదు బదిలీ జరిగినట్లుగా గుర్తించాడు. బాధితుడు ఈ సంఘటనపై జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.


వైఫల్యాలను అధిగమిస్తే విజయాలు సొంతం



మాట్లాడుతున్న డా.హిప్నో పద్మాకమలాకర్

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా.హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డులోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాలులో క్లబ్ ఆధ్వర్యంలో 'యువత-సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. యువత ఉన్నతంగా ఆలోచించి.. ఆ ఆలోచనలను ఆచరణలో పెడితే గొప్పగా రాణిస్తారన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడంలో కొంత వెనుకబడి ఉందన్నారు. జీవన ప్రయాణంలో కష్టాలు, వైఫల్యాలు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రఘు, కృష్ణవేణి, స్వరూపారాణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లి డీఈ బాధ్యతలు స్వీకరణ



గోపాల్‌రావును సన్మానిస్తున్న కార్యాలయ అధికారులు

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ బోయిన్‌పల్లి డీఈగా గోపాల్‌రావు బాధ్యతలు స్వీకరించారు. ఆ శాఖ తాజాగా చేసిన బదిలీల్లో ఇక్కడ డీఈగా విధులు నిర్వర్తించిన బిక్షపతి సైబర్ సిటీకి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో రంగారెడ్డి సర్కిల్ మాస్టర్ ప్లాన్ డీఈగా విధులు నిర్వహిస్తున్న గోపాలరావు బోయిన్‌పల్లికి బదిలీపై వచ్చారు.

బతుకమ్మకుంట స్థలం స్వాధీనం చేసుకోవాలని వినతి



విద్యానగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంటలోని ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రమిచ్చారు. కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి కుంటకు సంబంధించిన స్థలం వివరాలను సమర్పించారు. గత నెలలో కమిషనర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి సర్కారు జాగా వివరాలను సేకరించారు. త్వరలో స్వాధీనం చేసుకుని కుంట నిర్మాణం చేపట్టి వచ్చే ఏడాది బతుకమ్మ పండగను స్థానిక మహిళలు ఇక్కడ నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని వీహెచ్ కోరారు.

జన్యు సంబంధ పరిశోధనలు ప్రోత్సహించాలి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మల్టీడ్రగ్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్ల వంటి సమస్యలు, సవాళ్లను అధికమించేందుకు జన్యు సంబంధిత పరిశోధనలను ప్రోత్సహించాలని హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ(సీసీఎంబీ) డైరెక్టర్ డా.వినయ్ కె.నందికూరి అన్నారు. సజ్జా హార్ట్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవాన్ని మంగళవారం అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.వినయ్ కె.నందికూరి హాజరైన మాట్లాడుతూ.. వైద్య రంగంలో మెరుగైన ఫలితాల కోసం దేశంలో పరిశోధనలను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డా.లోకేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రుల ఎండీ డా.గోపీచంద్ మన్నం, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.ప్రభాకరన్ దొరైరాజ్, ఆదిత్య కొప్పుల తదితరులతో పాటు ప్రముఖ వైద్య నిపుణులు, వైద్య విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు పాల్గొన్నారు.

ఆక్రమణలకు గురవుతున్న పాదబాటలు

వ్యాపార కేంద్రాలుగా మారుతున్న వైనం



బీకేగూడ-ఎస్సార్‌నగర్ ప్రధాన రహదారిలో..

సంజీవరెడ్డినగర్, న్యూస్‌టుడే: ప్రధాన రహదారుల్లో పాదబాటలు యథేచ్ఛగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఒకప్పుడు అంతగా రద్దీలేని రోడ్లు ప్రస్తుతం వాణిజ్య కేంద్రాలుగా మారిపోతున్నాయి. ప్రధాన రహదారుల్లోని ఫుట్‌పాత్‌లను అక్కడి ఇంటి యజమానులు అద్దెలకు ఇచ్చి నెలకు వేల రూపాయలు సంపాదిస్తున్నారు. బీకేగూడ-ఎస్సార్‌నగర్ ప్రధాన రహదారి, బల్కంపేట నుంచి కేఎల్ఎన్‌వై ఉద్యానం వైపు వెళ్లే అరపై అడుగుల రహదారి, ఇఎస్ఐ వైపు వెళ్లే రోడ్డు, బల్కంపేట పైవంతెన నుంచి సత్యం థియేటర్ వరకు ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురై వ్యాపార కేంద్రాలుగా మారిపోయాయి.

చెట్లు, స్తంభాలే హద్దులు..

ప్రధాన రహదారుల పక్కన ఉండే చెట్లు, స్తంభాలే హద్దులుగా ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుంటున్నారు. ఒకప్పుడు ఇవి రోడ్డుకు దూరంగా ఉండేవి. ఇప్పుడు వాటిని అనుసరించి ఇళ్లను నిర్మించేస్తున్నారు. సంజీవరెడ్డినగర్, బీకేగూడ, బల్కంపేట ప్రాంతాల్లో హాస్టళ్లు, వివిధ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, వ్యాపార కేంద్రాలు ఎన్నో వచ్చాయి. దీంతో ఈ ప్రాంతాల్లోని రహదారులు చిరు వ్యాపారాలతో నిండిపోతున్నాయి. ప్రధాన రహదారుల పక్కన బహుళ అంతస్తుల భవనాలు ఎన్నో కొత్తగా నిర్మిస్తున్నారు. వీటికి సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ఫుట్‌పాత్‌లపైనే వాహనాలను నిలుపుతున్నారు. దీంతో పాదచారులు రోడ్లపైనే నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రధాన రహదారుల్లో పాదబాటలు ఆక్రమణకు గురికాకుండా చూడాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

జిల్లా జూనియర్స్ ఖోఖో జట్ల ఎంపిక నేడు

నారాయణగూడ, న్యూస్‌టుడే: హైదరాబాద్ జిల్లా జూనియర్స్ ఖోఖో (అమ్మాయిలు, అబ్బాయిలు) జట్ల ఎంపిక ఈ నెల 16న బుధవారం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి పోచప్ప ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు జింఖానా మైదానంలో ఈ ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపిక ట్రయల్స్‌లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధ్రువపత్రం, విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని సూచించారు. ట్రయల్స్ పోటీలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అక్టోబరు చివరి వారంలో మహబూబ్‌నగర్‌లో జరిగే 43వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్స్ ఖోఖో పోటీలకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాల కోసం 94406 99225 నంబరులో సంప్రదించాలన్నారు.



(c) eenadu

మల్కాజిగిరి

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (మంగళవారం నాటివి..కిలో రూ.లో) టమాటా 47, వంగ 35, బెండ 35, పచ్చిమిర్చి 40, కాలీఫ్లవర్ 23, క్యాబేజీ 23, క్యారెట్ 45, దొండ 40, ఆలు 37, ఉల్లి 34, సొర 17, పొట్ల 23, బీన్స్ 85, గోరు చిక్కుడు 40, చిక్కుడు 65, దోస 40, బీర 45, కాకర 38, చామగడ్డ 37, కీర 35, క్యాప్సికం 65, బీట్‌రూట్ 25, కందగడ్డ 65, మునగ 80, ముల్లంగి 6(ఒకటి).

రామకృష్ణాపురంలో..

డిఫెన్స్‌కాలనీ: టమాటా కిలో రూ.47, వంగ 35, బెండ 35, పచ్చిమిర్చి 40, కాకర 38, బీర 38, క్యాబేజీ 23, బీన్స్ 85, క్యారెట్ 45, దొండ 40, చిక్కుడు 65, క్యాప్సికం 65, ఆలు 37, కీర 23, దోస 40, చామగడ్డ 37, అరటి 9, బీట్‌రూట్ 25, సొర 17, గోకర 40, చిలకడదుంప 36, మామిడి 100, మునగ 80.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి సాయం

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: తూర్పుఆనంద్‌బాగ్ డివిజన్ పీవీఎన్ కాలనీలో నివసించే శ్రీనివాస్‌గౌడ్ మధుమేహ వ్యాధితో బాధపడుతున్నాడు. వైద్యులను సంప్రదించగా శస్త్ర చికిత్స చేయాలని సూచించారు. సహాయం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.60వేలు మంజూరుచేశారు. ఈ మొత్తాన్ని శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి చెక్కు రూపంలో బాధితుడి భార్యకు అందజేశారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

సీఐకి సత్కారం



సత్యనారాయణను సన్మానిస్తున్న భాజపా నాయకులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: దసరా నవరాత్రోత్సవాలతో పాటు గౌతంనగర్ రైల్వేగేటు సమీపంలోని దుర్గాభవాని ఆలయం వద్ద రావణదహన కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడానికి సహాయ సహకారాలు అందించిన మల్కాజిగిరి సీఐ సత్యనారాయణకు భాజపా నాయకులు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస ముదిరాజ్, ఘన, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

పైపులైన్లు వేశారు.. రోడ్లను విస్మరించారు

నెలల తరబడి ఇబ్బందులు పడుతున్న స్థానికులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: గౌతంనగర్ డివిజన్ పరిధి సాయినగర్‌లో సుమారు రూ.40 లక్షల అంచనా వ్యయంతో డ్రైనేజీ పైప్‌లైను నిర్మాణం నిమిత్తం ఎనిమిది నెలల క్రితం తవ్వకాలు జరిపిన జీహెచ్‌ఎంసీ అధికారులు.. మూడు రోజుల క్రితం పనులు పూర్తి చేశారు. దీంతో స్థానికులు కొంత మేర ఊరట చెందినా.. రోడ్డు నిర్మాణ పనులకు ఇంకా నిధులు మంజూరు కాలేదని తెలుసుకుని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.



సాయిబాబా ఆలయం ఎదుట..



పాలీక్లినిక్ మార్గంలో..

పైప్‌లైన్లు మార్చి... సాయినగర్ వాసులు ఎగువ ప్రాంతమైన గౌతంనగర్, రైల్వే ఖాళీ స్థలం, దయానందనగర్ నుంచి వచ్చే వరద నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికుల ఇబ్బందులు తొలగించేందుకు ఆలయ ముఖద్వారం, ఆలయ కల్యాణ మండపం ఎదుట మార్గాల్లో ఒక అడుగు పైప్‌లైను స్థానంలో 2 అడుగుల పైప్‌లైను ఏర్పాటుకు తవ్వకాలు జరిపారు. సగం పనులు పూర్తి చేసిన గుత్తేదారు జీహెచ్‌ఎంసీ నుంచి బిల్లులు సకాలంలో మంజూరు కాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపివేశారు. దీంతో స్థానికులతో పాటు ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో డ్రైనేజీ పనులు పూర్తి చేశారు. రహదారి పనులు మాత్రం చేపట్టలేదు.

తీవ్ర ఇబ్బందులు: –అశోక్, సాయినగర్



కాలనీలోని అసంపూర్తి రోడ్డు పనులతో స్థానికంగా నివాసం ఉండే వారితో పాటు ఆలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేము ఇళ్లల్లో నుంచి బయటకు రాలేకపోతున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని కాలనీలో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.

పనులు పూర్తి చేస్తాం:



–లక్ష్మణ్, ఈఈ, జీహెచ్‌ఎంసీ

తప్పకుండా రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. ఈ విషయంలో స్థానికులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదు. ఇప్పటికే ఆలయానికి వెళ్లే ప్రధాన మార్గంలో రోడ్డు పనులు ప్రారంభించాం. అంతర్గత మార్గాల్లోనూ పూర్తి చేస్తాం.

మేమున్నాం.. మీకు తోడుగా..	మల్కాజిగిరి:80085 73378, అల్వాల్: 93911 06395 వినాయక్‌నగర్: 98498 60095, మౌలాలి: 80089 02818 గౌతంనగర్: 93475 56399 డిఫెన్స్‌కాలనీ: 84990 06641

మల్కాజిగిరి, డిఫెన్స్ కాలనీ, గౌతంనగర్, అల్వాల్, న్యూస్‌టుడే:

? మల్కాజిగిరి డివిజన్ విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ 10ఎ, రహదారిలో విద్యుత్ నియంత్రికకు, స్విచ్‌బాక్స్‌కు రక్షణ కంచె లేక పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. – పి.రామచంద్రమూర్తి, కాలనీవాసి

✓ సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – ప్రసాదరావు, మల్కాజిగిరి ఏడీఈ

? నేరేడ్‌మెట్ డివిజన్ పరిధి రేణుకానగర్, మధురానగర్‌లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రి సమయాల్లో బయటకు వెళ్లలేకపోతున్నాం. – నీరజ, రేణుక నగర్

✓ పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –మారుతి, వెటర్నరీ అధికారి

? గౌతంనగర్ డివిజన్ వాణీనగర్ ఒకటో వీధిలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. –నర్సింహ, వాణీనగర్

✓ వీధి కుక్కలను పట్టుకుని శస్త్ర చికిత్స నిమిత్తం తరలిస్తాం. – రాజు, ఉపకమిషనర్, మల్కాజిగిరి

? హైటెన్షన్ మార్గం సమీపంలోని బీఆర్‌నగర్‌లో మూడు నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదు. మరమ్మతులకు సంబంధించి సంబంధిత ఉద్యోగికి ఫిర్యాదు చేసినా స్పందించడం లేదు. –శ్రీనివాస్‌రెడ్డి, స్థానికుడు

✓ కారణాలు తెలుసుకొని బాధ్యుడిపై చర్యలు తీసుకొని వీధిదీపాలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటా. – రఘుపతిరెడ్డి, డీఈ, వీధిదీపాలు

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ఇ-పాస్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 29

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ఇ-పాస్ రిజిస్ట్రేషన్లు 29వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని ఆశాఖ జిల్లా అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఇ-పాస్ వెబ్ సైట్ https://www.tgepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

మౌలాలిలో భాజపా ర్యాలీ



ఓల్డ్‌సఫిల్‌గూడ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్ తదితరులు

మౌలాలి, న్యూస్‌టుడే: కొన్ని రోజులుగా హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం మౌలాలి డివిజన్‌లో భాజపా నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్ గున్నాల సునీత హాజరయ్యారు. దేశంలో హిందువులకు రక్షణ కరవైందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. దేవాలయాలకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. భాజపా నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, సాయిబాబా, మల్లారెడ్డి పాల్గొన్నారు.

విజయ వినాయకుడి వార్షిక బ్రహ్మోత్సవం



వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి

గౌతంనగర్, న్యూస్‌టుడే: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణీనగర్ విజయ వినాయక ఆలయం వేద పండితుల మంత్రఝురితో మార్మోగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా వేద పండితులు కందాల రమేష్‌శర్మ నేతృత్వంలో అర్చక బృందం మంగళవారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, సహస్ర మోదక గణపతి హవనము, స్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, మంగళహారతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ఈవో వెంకన్న ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆంజనేయస్వామికి పూజలు

మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలోని ప్రసన్నాంజనేయుడిని, మారుతీనగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామికి వైభవంగా పూజలు నిర్వహించారు. ఆనంద్‌బాగ్‌లోని లలితా పరమేశ్వరి దేవాలయంలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామికి భక్తులు అభిషేకాలు, అర్చనలు చేశారు.

డిఫెన్స్‌కాలనీ: దేవీనగర్ రామాలయంలో కొలువైన ఆంజనేయస్వామికి విశేష పూజలు జరిగాయి. పంచామృత అభిషేకం, తమలపాకులతో సహస్రనామార్చన, వడమాల నివేదన తదితర పూజలు నిర్వహించారు.



విజయ వినాయకుడు



ఆనంద్‌బాగ్‌లోని ప్రసన్నాంజనేయుడు



దేవీనగర్‌లోని అంజనీపుత్రుడు

మట్టి రోడ్లు.. ప్రజలకు పాట్లు



అల్వాల్, న్యూస్‌టుడే: మచ్చబొల్లారంలోని రుక్మిణి సత్యం ఎన్‌క్లేవ్‌లో పలు వీధుల్లో రోడ్ల నిర్మాణం ప్రతిపాదన ముందుకు కదలడం లేదు. ఫలితంగా కాలనీ ఆవిర్భావం నుంచి ఉన్న మట్టి రోడ్లతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దశాబ్దాల క్రితం లేఅవుట్ వేసిన వ్యక్తి తాత్కాలికంగా మొరంతో రోడ్లు నిర్మించారు. వర్షాలకు మట్టికొట్టుకుపోయి గుంతలమయంగా మారాయి.

కలాం స్ఫూర్తి పురస్కారాల ప్రదానం

గాంధీనగర్: అబ్దుల్ కలాం యువతకు మార్గదర్శి అని ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. మంగళవారం త్యాగరాయ గానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. పలువురు ప్రముఖులకు కలాం స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేశారు.


సాయిబాబా కుటుంబానికి మైనంపల్లి పరామర్శ



సాయిబాబా కుటుంబీకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

మౌలాలి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో ఇటీవల మరణించిన ప్రొ.సాయిబాబా కుటుంబ సభ్యులను మంగళవారం మౌలాలిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చారు. సాయిబాబా మృతిపట్ల సంతాపం వెలిబుచ్చారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, నాయకులు సతీష్‌కుమార్, నిరంజన్, శ్రీనివాస్, వినోద్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

వృద్ధుడి అదృశ్యం



లక్ష్మణ్‌రావు

నేరేడ్‌మెట్: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. సీఐ సందీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం నేరేడ్‌మెట్ పీబీ కాలనీలో ఉంటున్న పసుపులేటి లక్ష్మణ్‌రావు(78) ఈనెల 12న ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చెరువుకు రక్ష.. ఆక్రమణలకు అడ్డుకట్ట



రామకృష్ణాపురం చెరువు పరిరక్షణలో భాగంగా హెచ్‌ఎండీఏ అధికారులు చుట్టూ కంచె నిర్మాణ పనులు ప్రారంభించారు. చెరువు వద్ద తూర్పు భాగంలో సిమెంట్ కాంక్రీట్‌తో ఇనుప కంచె నిర్మాణం పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. –న్యూస్‌టుడే, నేరేడ్‌మెట్

ఇన్‌స్టాలో వీడియోలకు లైక్‌లు కొట్టాలని.. రూ.20.35 లక్షల స్వాహా

నారాయణగూడ, న్యూస్‌టుడే: నమ్మించి నగదు దోచేశారంటూ బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ ఠాణాలో మంగళవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌కు చెందిన ప్రైవేటు ఉద్యోగికి గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్‌కాల్ చేసి ఓ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతున్నామని చెప్పాడు. ఇన్‌స్టాగ్రామ్ వీడియోలపై అవగాహన పెంచడంతో పాటు క్లిక్ త్రూ రేట్‌ను పెంచడంలో తమ కంపెనీ ప్రత్యేకత అన్నాడు. చేయాల్సిందల్లా వీడియోలను లైక్ చేయాలని.. స్క్రీన్‌షాట్‌లను తీసి, తమకు పంపితే చాలు ఒక్కో లైక్‌కు రూ.150 చొప్పున సంపాదించే అవకాశం ఉందన్నాడు. నమ్మిన బాధితుడు క్రిప్టో కరెన్సీలో పెద్ద మొత్తంలో డబ్బు బదిలీ చేశాడు. చివరకు బాధితుడికి వెబ్‌సైట్ లింక్ పంపించారు. అందులో బాధితుడు పెట్టిన రూ.20.35 లక్షలకు పెద్ద ఎత్తున లాభం వచ్చినట్లు కనిపిస్తోంది. కానీ ఉపసంహరించుకునే అవకాశం లేకుండా చేశారు. మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించారు.

ముంచెత్తిన వాన.. రోడ్లన్నీ జలమయం

ఇబ్బందులు పడిన వాహనదారులు

గౌతంనగర్, న్యూస్‌టుడే: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో మంగళవారం పలుచోట్ల ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో పలు కాలనీలు, రోడ్లు జలమయమయ్యాయి. ఉదయం వేళల్లో కార్యాలయాలు, విద్యా సంస్థలకు వెళ్లే స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గౌతంనగర్ డివిజన్ హనుమాన్‌పేట, జ్యోతీనగర్, మిర్జాలగూడ, వెంకటాద్రినగర్, చిన్మయ్ మార్గ్, మల్లికార్జున్‌నగర్ రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఎగువ ప్రాంతమైన హిల్‌టాప్‌కాలనీ, జేఎల్‌ఎన్‌ఎస్‌నగర్‌ల నుంచి వచ్చే వరద నీరంతా తమ ఇళ్లల్లోకి చేరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.



వెంకటాద్రినగర్‌లోని ఓ ఇంటి ఆవరణలో నిలిచిన నీరు



మిర్జాలగూడలో రహదారిపై మురుగు



చిన్మయ్‌మార్గ్‌లో వరద

చిన్న చిన్న గుంతలనూ పూడ్చకపోవడంతో..

ఇప్పటికే పలు రహదారులు అస్తవ్యస్తంగా మారాయని సకాలంలో గుంతలను పూడ్చడంలో యంత్రాంగం విఫలమవుతోంది. వర్షాలకు వాహనాలు రాకపోకలు సాగించడంతో అవి పెద్ద పెద్ద గోతులుగా మారుతున్నాయి. చిన్న చిన్న గుంతలు పడినప్పుడు వెంటనే పూడ్చితే ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు స్థానికులకు, వాహనదారులకు ఇబ్బందులు ఉండవు. అధికారులు అంచనాలు వేసి పంపడం.. వాటికి సకాలంలో నిధులు మంజూరు కాకపోవడంతో రహదారుల మరమ్మతులకు నోచుకోక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.

విజయ డయాగ్నోస్టిక్స్ సెంటర్‌కు జరిమానా

ఈనాడు, హైదరాబాద్: వైద్య నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విజయ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు హైదరాబాద్ జిల్లా వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. మెహదీపట్నానికి చెందిన అసిఫ్‌ఖాన్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. అతనికి రూ.50వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. గడువు తీరినా డబ్బు చెల్లించకపోతే 12శాతం వడ్డీతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. గుండె వ్యాధితో బాధపడుతున్న ఫిర్యాదీ 2023 సెప్టెంబరులో టోలిచౌకిలోని విజయ డయాగ్నస్టిక్ సెంటర్‌లో రక్తపరీక్ష చేయించుకున్నారు. అయితే నిర్ధారణ ఫలితాల్లో హిమోగ్లోబిన్ శాతం 10కి బదులుగా 16.3 ఉన్నట్టు చూపించినట్టు రెండో నిర్ధారణ పరీక్షలో రుజువు కావడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు. తప్పుడు ఫలితాలతో తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కమిషన్ తీర్పు వెలువరించింది.

అమెజాన్ సంస్థకు మొట్టికాయలు

డెలివరీ సేవల్లో సేవాలోపానికి అమెజాన్ సెల్లర్స్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు రంగారెడ్డి జిల్లా కమిషన్ జరిమానా విధించింది. నగరానికి చెందిన బి.మల్లేష్ ప్రతివాద సంస్థ వేదిక ద్వారా 2022 నవంబరులో లెనోవో ఐడియా ప్యాడ్ గేమింగ్ 3 ఇంటెల్ కోర్ ఐ5 ల్యాప్‌టాప్‌ను కొనుగోలు చేశారు. చెప్పిన సమయానికి ల్యాప్‌టాప్ డెలివరీ చేయకపోగా దానికి బదులుగా లాండ్రీబ్యాగ్‌ను డెలివరీ చేశారు. దీంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించి సంబంధిత సాక్ష్యాలను సమర్పించారు. విచారించిన కమిషన్.. ల్యాప్‌టాప్ కోసం వసూలు చేసిన రూ.56,990, 9శాతం వడ్డీతో కలిపి రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

డెలివరీ సేవల్లో లోపం.. తపాలాశాఖకు..

దుస్తుల డెలివరీ చేయకుండా ఇబ్బంది పెట్టిన తపాలాశాఖకు హైదరాబాద్ వినియోగదారుల కమిషన్-2 జరిమానా విధించింది. బషీర్‌బాగ్‌కు చెందిన సుప్రియ గ్రోవర్ ఫిర్యాదును విచారించిన కమిషన్.. డెలివరీ చేయని దుస్తులకు అయిన మొత్తం రూ.1,01,325, 12శాతం వడ్డీతో రీఫండ్ చేయడంతో పాటు రూ.20వేలు పరిహారం, రూ.5వేలు కేసు ఖర్చులు చెల్లించాలని తపాలాశాఖ, అబిడ్స్ జీపీవోను ఆదేశించింది.

కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు..

అసహజ చికిత్సలతో వినియోగదారుని ఇబ్బంది పెట్టిన కలర్స్ హెల్త్‌కేర్ సంస్థకు రంగారెడ్డి జిల్లా వినియోగదారుల కమిషన్ జరిమానా విధించింది. రూ.50వేలు పరిహారం, రూ.10వేలు కేసు ఖర్చులు 45 రోజుల్లో చెల్లించాలని ఆదేశించింది. పహాడీషరీఫ్‌కు చెందిన ఎం.సంధ్య స్లిమ్ ట్రీట్‌మెంట్ కోసం ప్రతివాద సంస్థను 2022 అక్టోబరులో సంప్రదించారు. 20 కేజీల బరువు తగ్గించేందుకు రూ.60వేలు ఫీజు అవుతుందని చెప్పగా 'సేవ్‌ఇన్' యాప్ ద్వారా రూ.50వేలు రుణం తీసుకొని ఫిర్యాదీ ఫీజు చెల్లించారు. అయితే అసహజ చికిత్సలతో అనారోగ్యం పూర్తిగా దెబ్బతినడంతో ఫిర్యాదీ కమిషన్‌ను ఆశ్రయించారు.

టీవీఎస్ మోటార్ కంపెనీకి..

ఈనాడు, హైదరాబాద్: తయారీ లోపం ఉన్న వాహనం, నాసిరకం విద్యుత్తు ఛార్జర్‌ను విక్రయించడంతో పాటు సేవాలోపానికి పాల్పడిన టీవీఎస్ మోటార్ కంపెనీకి హైదరాబాద్-2 వినియోగదారుల కమిషన్ మొట్టికాయలు వేసింది. ఫలక్‌నుమాకు చెందిన రమావత్ వీణ ఫిర్యాదును విచారించిన కమిషన్..ఆమె చెల్లించిన రూ.1,25,331 రీఫండ్ చేయడంతో పాటు రూ.25వేలు పరిహారం చెల్లించాలని ప్రతివాద సంస్థను ఆదేశించింది.

సంక్షిప్త సమాచారం

ఎస్సీ వర్గీకరణ నిలిపేయాలని డిమాండ్

రాంనగర్: ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల మధ్య విభేదాలు సృష్టించాలని కొన్ని రాజకీయ పార్టీల కుట్రలు చేస్తున్నాయని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (ఎస్సీ-వీపీఎస్) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఛైర్మన్ రాజు ఆరోపించారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ భవన్‌లో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

రైళ్ల శుభ్రత ప్రయాణికుల బాధ్యత

కాచిగూడ, న్యూస్‌టుడే: రైళ్లు, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం ప్రయాణికుల బాధ్యతని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ (డీఆర్ఎం) లోకేష్ విష్ణోయ్ అన్నారు. వ్యర్థాలు వేయకుండా పారిశుద్ధ్యానికి సహకరించాలని కోరారు. మంగళవారం స్వచ్ఛతా పఖ్వాడా ప్రచార ముగింపు కార్యక్రమంలో భాగంగా 'తల్లి పేరుతో ఒక మొక్క' (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని చేపట్టారు.

శ్రవణానందంగా 'అలనాటి ఆణిముత్యాలు'

గాంధీనగర్: శాస్త్రీయ సంగీతం, లలితగీతాలు మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ప్రముఖ హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. మంగళవారం సాంస్కృతిక సంస్థ కళాధరి ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో అలనాటి ఆణిముత్యాలు పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరిలో ఆయన మాట్లాడారు. గాయకులు ఎంపిక చేసుకున్న ఏకగళ, యుగళ గీతాలను ఆలపించారు.

'జలమండలిలో కార్మికుల సంఖ్య పెంచాలి'

బాగ్‌లింగంపల్లి: జలమండలిలో నగర జనాభాకు అనుగుణంగా కార్మికులు, ఉద్యోగుల సంఖ్యను పెంచాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జలమండలి ఎండీ అశోక్‌ను కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.

మధురంగా ద్విభాషా సినీసంగీత విభావరి

గాంధీనగర్: సుజారమణ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో మంగళవారం సహజగాయని సుజాత నిర్వహణలో పంటచేలో పాలకంకి నవ్వింది పేరుతో నిర్వహించిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి అలరించింది. అనంతరం జరిగిన సమావేశంలో ఘంటసాల వెంకటేశ్వరరావుకు కళా సేవారత్న, గాయని నిషిజారమణికి స్వరమాధురి పురస్కారాలను ముఖ్యఅతిథి వంశీరామరాజు ప్రదానం చేశారు.

'కుడా'లో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలి

బషీర్‌బాగ్: కులీఖుతుబ్ షా నగరాభివృద్ధి సంస్థ(కుడా)లో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని 'కుడా' ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సయ్యద్ శంషాద్ ఖాద్రీ డిమాండ్ చేశారు. మంగళవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

'మాతృదేవోభవ' నినాదాన్ని విస్తృతం చేసేందుకు కృషి

బషీర్‌బాగ్: తల్లిని గౌరవించడం ద్వారానే సమాజాన్ని ప్రేమించొచ్చనే సందేశాన్ని ఇస్తూ కొన్నేళ్లుగా 'మాతృదేవోభవ' నినాదాన్ని విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నామని మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేబీ శ్రీధర్, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఎస్ఎన్ ఉదయలక్ష్మీలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌ను కలిసి సంస్థ కార్యక్రమాలను వివరించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

'కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి'

అబిడ్స్: ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, యూనియన్లను అనుమతిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.హన్మంతు ముదిరాజ్ కోరారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాలు అందజేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

అల్వాల్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మచ్చ బొల్లారానికి చెందిన వంశీకి రూ.20,500 సీఎం సహాయనిధి మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, హనుమాన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ'లో పరిశోధనలకు డాక్టరేట్



వర్గల్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా.. రాష్ట్రంలో ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధిపై రంగారెడ్డి జిల్లా పరిధిలో చేసిన పరిశోధనలకుగాను డా.ఎ.కె.చందనకు ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. మల్కాజిగిరి పరిధిలో నివసించే ఆమె వర్గల్‌లోని మహాత్మా జ్యోతిబాపులే వెనుకబడిన తరగతుల డిగ్రీ కళాశాలలో రాజనీతిశాస్త్రం అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భాస్కరరావు, అధ్యాపకులు ఆమెను అభినందించారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నియోజకవర్గ అధ్యక్షుడిగా కృష్ణ

అల్వాల్: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మల్కాజిగిరి నియోజకవర్గ అధ్యక్షుడిగా పుట్నాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మచ్చ బొల్లారంలోని రుక్మిణి ఎన్‌క్లేవ్- తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో కృష్ణ మాట్లాడారు. ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఫోరం కార్యదర్శి సురేందర్‌రెడ్డి, శోభన్, ఉదయ్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

(c) eenadu

ముషీరాబాద్

• ముషీరాబాద్ • అంబర్‌పేట

బతుకమ్మకుంట స్థలం స్వాధీనం చేసుకోవాలని వినతి



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న వి.హనుమంతరావు

విద్యానగర్: బతుకమ్మకుంటలోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఏఐసీసీ కార్యదర్శి వి.హనుమంతరావు మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతి పత్రమిచ్చారు. కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి కుంటకు సంబంధించిన స్థలం వివరాలను అందజేశారు. గత నెలలో కమిషనర్ ఈ ప్రాంతాన్ని సందర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. త్వరలో స్వాధీనం చేసుకుని కుంట నిర్మాణం చేపట్టి వచ్చే ఏడాది బతుకమ్మ పండగను మహిళలు ఇక్కడ నిర్వహించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ కార్పొరేటర్ నారాయణస్వామి ఆయన వెంట ఉన్నారు.

ఫీజు బకాయిలు చెల్లించకుంటే ఆందోళనలు: పీడీఎస్‌యూ

నల్లకుంట, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉపకార వేతనాలు, బోధన రుసుం బకాయిలు వెంటనే విడుదల చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి యూనిటీ (పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ హెచ్చరించారు. గత భారాస ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని మంగళవారం వారొక ప్రకటనలో విమర్శించారు. మూడేళ్లుగా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ఫీజు రీఎంబర్స్‌మెంట్ రాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు సోమవారం నుంచి బంద్‌కు పిలుపునిచ్చాయని గుర్తు చేశారు. కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

రైళ్ల పరిశుభ్రత ప్రయాణికుల బాధ్యత



మొక్క నాటి నీళ్లు పోస్తున్న డీఆర్‌ఎం లోకేష్ విష్ణోయ్

కాచిగూడ, న్యూస్‌టుడే: రైళ్లు, రైల్వే స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం ప్రయాణికుల బాధ్యతని దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ (డీఆర్‌ఎం) లోకేష్ విష్ణోయ్ అన్నారు. వ్యర్థాలు వేయకుండా పారిశుద్ధ్యానికి సహకరించాలని కోరారు. మంగళవారం స్వచ్ఛతా పఖ్వాడా ప్రచార ముగింపు కార్యక్రమంలో భాగంగా 'తల్లి పేరుతో ఒక మొక్క' (ఏక్ పేడ్ మాకే నామ్) కార్యక్రమాన్ని చేపట్టారు. రైల్వే స్టేషన్లు, క్వార్టర్లు, పరిసరాల్లో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

భారాస డివిజన్ అధ్యక్షుడిగా శంకర్ ముదిరాజ్



రాంనగర్: రాంనగర్ డివిజన్ భారాస అధ్యక్షుడిగా బాకారం వాసి శంకర్ ముదిరాజ్‌ను నియమిస్తున్నట్లు మంగళవారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రకటించారు.

వానొస్తే.. మునుగుతున్న రహదారి

● వరద, మురుగు కలిసి కుంటను తలపిస్తున్న వైనం ● శాఖల మధ్య సమన్వయ లేమితో పరిష్కారంలో జాప్యం

ముషీరాబాద్, న్యూస్‌టుడే: ముషీరాబాద్ ప్రధాన రహదారి.. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ రద్దీ మార్గంలోని రాజా డీలక్స్ చౌరస్తా సమీపంలో జలమండలి డ్రైనేజీ మ్యాన్‌హోల్ నుంచి తరచూ మురుగు పొంగిపొర్లుతోంది. ఎగువ



రహదారిని మంగళవారం పరిశీలిస్తున్న అధికారులు



సాగర్‌లాల్ ఆస్పత్రికి వెళ్లే దారిలో నిలిచిన నీరు

ప్రాంతంలోని శ్రీకృష్ణకాలనీలోనూ ఇదే తీరుతో దిగువనున్న రాజా డీలక్స్ చౌరస్తా వైపు మురుగు పోటెత్తుతోంది. ఫలితంగా దారంతా చిత్తడిగా మారి వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఈ మురుగంతా దిగువన సాగర్‌లాల్ ఆస్పత్రికి వెళ్లే మూలమలుపు వద్ద భారీగా నిలుస్తోంది. మరోవైపు ఇటీవల వర్షాలకు వరద ఉద్ధృతి కారణంగా రోడ్డుపై తారు కొట్టుకుపోయి గుంతలు పడ్డాయి. జీహెచ్‌ఎంసీ తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినా .. పదేపదే వర్షాలతో తిరిగి గుంతలు ఏర్పడుతున్నాయి. వర్షం కురిసిన సమయంలోనైతే వరద, మురుగు నీరు కలిసి ఇక్కడి రోడ్డుపై కుంటలా మారడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే వారి వెతలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. ఈ విషయమై ఫిర్యాదు చేసినా అధికారులు నామమాత్రపు మరమ్మతులతో సరిపెడుతున్నారని, శాశ్వత పరిష్కారం చేయడంలేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రివేళ ప్రమాదాలు...

రాజా డీలక్స్ చౌరస్తాలో నెలకొన్న మురుగు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఆ ప్రాంతంలో నూతన సీవరేజ్ పైప్‌లైన్ నిర్మాణం అవసరం. ఇందుకోసం రోడ్డును తవ్వి పైప్‌లైన్ వేయాల్సి ఉందని జలమండలి అధికారులు పేర్కొంటున్నారు. తవ్వేందుకు జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల అనుమతి లభించకపోవడంతో పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు సమాచారం. ఆయా విభాగాల అధికారుల మధ్య సమన్వయ లేమితో తాము అవస్థలు పడాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గుంతల్లో నీరు నిలిచి రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణం సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..	
ముషీరాబాద్	8008573400
రాంనగర్	8008573395
అంబర్‌పేట	8008573390
నల్లకుంట	8008573389

ముషీరాబాద్, న్యూస్‌టుడే

? గాంధీనగర్ డివిజన్ జనప్రియ అపార్ట్‌మెంట్ సమీపంలో వీధి దీపాలు కొన్ని రోజులుగా వెలగడం లేదు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కొరవడింది. -వెంకట్రావు, స్థానికుడు

✓ మరమ్మతులు చేయిస్తాం.-అనూష, వీధి దీపాల నిర్వహణ ఏఈ

'సమగ్ర కుల గణనను స్వాగతిస్తున్నాం'



మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న గౌడ, కల్లుగీత సంఘాల నేతలు

బాగ్‌లింగంపల్లి: కుల గణన చేపట్టడంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కీలక భూమిక పోషించారని తెలంగాణ గౌడ, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఛైర్మన్ బి.బాలరాజుగౌడ్, కన్వీనర్ ఎ.వెంకన్నగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసి సత్కరించారు. అనంతరం చిక్కడపల్లిలోని సంఘం కార్యాలయంలో వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణనకు శ్రీకారం చుట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గౌడ ఐక్య సాధన సమితిరాష్ట్ర అధ్యక్షుడు ఎ.నారాయణగౌడ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గయ్యగౌడ్, టీపీసీసీ కార్యదర్శి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఆలయంలోకి రాళ్లు విసిరిన యువకుడు

అంబర్‌పేట, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న యువకుడు అంబర్‌పేట మహంకాళి ఆలయంలోకి రాళ్లను విసరడం ఉద్రిక్తతకు దారితీసింది. అతడిని స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ కథనం ప్రకారం... దోబీగల్లీకి చెందిన మహేష్ (22) సోమవారం అర్ధరాత్రి మహంకాళి ఆలయం వద్దకు వచ్చాడు. గుడి ముందు బొడ్రాయి దగ్గర కొబ్బరి కాయ కొట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. అక్కడ పడుకున్న కాపలాదారును లేపి ఆలయం తలుపులు తీయాలని కోరాడు. నిరాకరించడంతో గొడవకు దిగి.. మద్యం మత్తులో ఉన్న మహేష్ రోడ్డుపైనున్న కంకర రాళ్లను ఆలయంలోకి విసిరాడు. సమాచారం అందుకున్న ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు వచ్చి నిందితుడిని పోలీసులకు అప్పగించారు. అప్రమత్తమైన పోలీసులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. కాచిగూడ ఏసీపీ రవీందర్, ఇన్‌స్పెక్టర్ అశోక్, సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

మనసు నియంత్రణతో ప్రశాంత జీవనం: గరికిపాటి

విద్యానగర్, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక చింతనతో ఉండి .... స్వార్థం, ఆవేశ, అహం విడనాడితే మనం నిర్వహించే విధుల్లో విజయం సాధిస్తామని మహాసహస్రావధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు పేర్కొన్నారు. మనసును నియంత్రణ (అదుపు)లో ఉంచుకోగలిగితే ప్రశాంతమైన జీవనం పొందవచ్చునని చెప్పారు. మంగళవారం శివం రోడ్డులోని శ్రీ షిర్డీసాయి బాబా సంస్థాన్‌లో 'యోగ వాసిష్ఠం'(గురుతత్వం) అంశంపై ప్రసంగించారు. సమాజంపై తోటి వారిపై ప్రేమాభిమానాలు కల్గి ఉన్నప్పుడు మనం అందరం సమానమైనవాళ్లమన్న భావన వస్తుందన్నారు. సంస్థాన్ కార్యవర్గ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

కలాం స్ఫూర్తి పురస్కారాల ప్రదానం



పురస్కార గ్రహీతలతో ఎమ్మెల్సీ మధుసూదనాచారి

గాంధీనగర్: అబ్దుల్ కలాం యువతకు మార్గదర్శి అని ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి అన్నారు. మంగళవారం త్యాగరాయగానసభలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన పలువురు ప్రముఖులకు కలాం స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ప్రముఖులు ఎన్.శ్రీనివాసచార్యులు, నరసింహశర్మ, జి.సత్యనారాయణ, విజయశ్రీ, నరసింహులుగౌడ్, అనంతరామకృష్ణశర్మ, మంజుల, కుమారస్వామి, మాధురి, మురళీమోహన్ పాల్గొన్నారు.

శ్రవణానందంగా 'అలనాటి ఆణిముత్యాలు'



గాయకులతో సన్మాన గ్రహీతలు శంకరనారాయణ, వైఎస్ఆర్ శాస్త్రి, నిర్వాహకులు

గాంధీనగర్: శాస్త్రీయ సంగీతం, లలితగీతాలు మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని ప్రముఖ హాస్యావధాని శంకరనారాయణ అన్నారు. మంగళవారం సాంస్కృతిక సంస్థ కళాధరి ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో అలనాటి ఆణిముత్యాలు పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరిలో ఆయన మాట్లాడారు. గాయకులు ఎంపిక చేసుకున్న ఏకగళ, యుగళ గీతాలను శ్రవణానందంగా ఆలపించారు. ఈ సందర్భంగా శంకరనారాయణతో పాటు ప్రముఖ గాయకుడు వైఎస్ఆర్ శాస్త్రిని సన్మానించారు. సీఎస్ మోహన్‌రావు, వీపీ లక్ష్మీ, ఎస్‌వీ రామారావు, వీఏ లక్ష్మీ, కనకదుర్గ, ప్రభాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రేక్షకరంజకంగా చింతామణి, భవానీశంకరుల ప్రణయ సన్నివేశం

గాంధీనగర్: ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్య నాటకోత్సవాలలో భాగంగా మంగళవారం కళా వెంకటదీక్షితులు కళావేదికలో రెండోరోజు ప్రదర్శించిన చింతామణి, భవానీశంకరుల ప్రణయ సన్నివేశం ప్రేక్షకరంజకంగా సాగింది. ఎన్.చంద్రబాబునాయుడు దర్శకత్వం వహించిన నాటకంలో చింతామణిగా చాగంటి సాయిలక్ష్మి, భవానిశంకరుడిగా పి.సాయివెంకట్‌లు పాత్రోచితంగా నటించి ప్రదర్శనను రక్తికట్టించారు. అనంతరం కళాకారులను సన్మానించారు. ఓలేటి పార్వతీశం, సత్యనారాయణ, లోకం కృష్ణయ్య, పూజిత, మది నస్రీన్, లక్ష్మీనారాయణ, దైవజ్ఞశర్మ పాల్గొన్నారు.

పోటీ ప్రపంచంలో విద్యకు ఎంతో ప్రాధాన్యం



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో భారత్ సేవాశ్రమ్ స్వామీజీలు మునీశ్వరానంద, వెంకటేశ్వరానంద

అంబర్‌పేట, న్యూస్‌టుడే: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు ఎనలేని ప్రాధాన్యం ఉందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. పేదింటి నుంచి మొదలు దేశ రాష్ట్రపతి పిల్లల వరకు అందరికి అవసరమైంది చదువు మాత్రమేనని తెలిపారు. మంగళవారం అంబర్‌పేట సీపీఎల్ ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో భారత్ సేవాశ్రమ్ స్వామీజీలు మునీశ్వరానంద, వెంకటేశ్వరానంద ఆధ్వర్యంలో విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చదువులో రాణించాలంటే తెలుగుతో పాటు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలని సూచించారు. డిప్యూటీ డీఈఓ విజయలక్ష్మి, స్థానిక నేతలు ఆనంద్‌గౌడ్, అజయ్, నాగభూషణంచారి, రవీందర్‌గౌడ్, యశ్వంత్, భిక్షపతి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

అరవింద్‌నగర్ కాలనీలో డ్రైనేజీ పనుల ప్రారంభం



కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

రాంనగర్, న్యూస్‌టుడే: కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని అరవింద్‌నగర్ కాలనీలో దశాబ్దాల నుంచి ప్రజలు డ్రైనేజీ సమస్యతో బాధపడుతున్నారని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. మంగళవారం రూ.40లక్షలతో చేపట్టే పైపులైన్ పనులను స్థానిక కార్పొరేటర్ రచనశ్రీతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. బడ్జెట్ పెద్దది కావడంతో సమస్య పరిష్కారానికి కొంత సమయం పట్టిందన్నారు. పనులు పూర్తయితే సమస్యకు చెక్ పడినట్లేనని అన్నారు. నాయకులు వి. శ్యాంయాదవ్, ప్రభాకర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మధురంగా ద్విభాషా సినీ సంగీత విభావరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సుజారమణ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో మంగళవారం సహజగాయని సుజాత నిర్వహణలో పంటచేలో పాలకంకి నవ్వింది పేరుతో నిర్వహించిన తెలుగు, హిందీ సినీసంగీత విభావరి అలరించింది. గాయకులు తెలుగు, హిందీ చిత్రాల్లోని గీతాలను మధురంగా ఆలపించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఘంటసాల వెంకటేశ్వరరావుకు కళా సేవారత్న, గాయని నిషిజారమణికి స్వరమాధురి పురస్కారాలను ముఖ్యఅతిథి వంశీరామరాజు ప్రదానం చేశారు. నిర్వహణ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు పీవీ రమణారావు, సుజారమణ, ప్రముఖులు నాయుడు, చింతలపాటి మూర్తి, నాగరాజారావు, కిషోర్‌కుమార్, శ్రీరాణి, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన ర్యాలీ

కాచిగూడ, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలతో అనర్థాలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం కాచిగూడ రైల్వే స్టేషన్లో ర్యాలీ నిర్వహించారు. యాంటీ నార్కోటిక్స్ విభాగం డీఎస్పీ భిక్షపతి, ఇన్‌స్పెక్టర్ సామ్యానాయక్, రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, విద్యార్థులు పాల్గొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్లకార్డులతో ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

వైఫల్యాలను అధిగమిస్తే విజయాలు సొంతం



మాట్లాడుతున్న డా.హిప్నో పద్మాకమలాకర్

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని నవభారత లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డా. హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. మంగళవారం అశోక్‌నగర్ క్రాస్‌రోడ్డులోని మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ కాన్ఫరెన్స్ హాలులో క్లబ్ ఆధ్వర్యంలో 'యువత-సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. యువత ఉన్నతంగా ఆలోచించి.. ఆ ఆలోచనలను ఆచరణలో పెడితే గొప్పగా రాణిస్తారన్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడంలో కొంత వెనుకబడి ఉందన్నారు. జీవన ప్రయాణంలో కష్టాలు, వైఫల్యాలు ఎదురవుతాయని, వాటిని అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రఘు, కృష్ణవేణి, స్వరూపారాణి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా దుర్గామాత నిమజ్జనోత్సవాలు

ముషీరాబాద్: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన మాతా విగ్రహాల నిమజ్జనోత్సవాలు కోలాహలంగా కొనసాగుతున్నాయి. భరత్‌నగర్, గంగపుత్రకాలనీ, కమలానెహ్రూనగర్‌ల నుంచి విగ్రహాలను భారీ ఊరేగింపులతో సోమవారం రాత్రి హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. రంగురంగుల విద్యుత్తు దీపాల వెలుగుల్లో యువత నృత్యాలతో సందడి చేశారు.

బాగ్‌అంబర్‌పేటలో భాజపా సభ్యత్వ నమోదు

విద్యానగర్: విద్యావంతులు, యువత, మహిళలు భాజపా సభ్యత్వం తీసుకొనేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నట్టు మాజీ కార్పొరేటర్, ఆ పార్టీ నేత అడపా చంద్రమౌళి పేర్కొన్నారు. మంగళవారం సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, ఝుం ఝుం మసీద్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

పైపులైన్ మరమ్మతుల పరిశీలన

విద్యానగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్ ఝుంఝుం మసీద్, గంగాబౌలి బస్తీల్లో కొన్ని నెలలుగా ఉన్న తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ బి.పద్మ చెప్పారు. మంగళవారం కార్పొరేటర్ ఆ ప్రాంతంలో పైపులైన్ల మరమ్మతు పనులను పర్యవేక్షించి మాట్లాడారు. జలమండలి అధికారులు డివిజన్‌లో తాగు నీటి సమస్య ఉన్న ఇతర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి సరఫరాలో సమస్యలు పరిష్కరించండి

గాంధీనగర్: డివిజన్‌లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని జలమండలి అధికారులను కార్పొరేటర్ పావని కోరారు. మంగళవారం జలమండలి ఎండీ అశోక్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కొన్ని బస్తీల్లో కలుషిత నీటి సరఫరాతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అవసరమైన ప్రాంతాల్లో నూతనపైపులైన్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ నిలిపేయాలని డిమాండ్

రాంనగర్: ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల మధ్య విభేదాలు సృష్టించాలని కొన్ని రాజకీయ పార్టీల కుట్రలు చేస్తున్నాయని వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి (ఎస్సీ-వీవీపీఎస్) హైదరాబాద్, రంగారెడ్డి, మెడ్చల్ జిల్లాల ఛైర్మన్ రాజు ఆరోపించారు. మంగళవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ భవన్‌లో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. వర్గీకరణ ప్రక్రియను నిలిపివేయాలనే డిమాండ్‌తో నవంబరులో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

అందరికీ ఆదర్శనీయుడు అబ్దుల్ కలాం

నల్లకుంట: భారత మాజీ అధ్యక్షుడు, దివంగత అబ్దుల్ కలాం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయుడని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ కట్టెల సుభాష్ అన్నారు. కలాం జయంతి సందర్భంగా మంగళవారం నల్లకుంటలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పార్టీ నేతలు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గాంధీనగర్: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం స్ఫూర్తిదాయకమని వాణిజ్యపన్నుల శాఖ విశ్రాంత అదనపు కమిషనర్ వై.సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్డులోని ఎస్ఆర్ శంకరన్ ఐఏఎస్ అకాడమీలో నిర్వహించిన కలాం జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. అకాడమీ ప్రిన్సిపల్ సురేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

PUBLIC NOTICE

On behalf of my client, Smt. Racha Jana Bai, wife of Shri Racha Gowreesham (Retd.Employee), R/o. Udayanagar, Zamistanpur, Hyderabad – 500020, this public notice is issued.

My client's daughter by name, **Smt. S Siva jyothi (Advocate)**, wife of Sri S Sai Prasad (Advocate), presently resident of Sai Brindavan residency, Bagh Amberpet, Hyderabad has fraudulently and mischievously had got executed a general power of attorney and registered the same as document no.374/Book-IV/2006 dated 6.11.2006. Though over the sale 18 years, she had filed several cases involving my client and her husband, the existence of this GPA referred above has not been mentioned, and my client was not aware of it since the GPA was got executed without information or knowledge to my client by misleading and mis-representing to her. My client having come to know of the same in December 2023, due to a transfer affected by the said Smt. S Siva jyothi in respect of the property situated Puttaparthi, Sri Satya Sai District, My client had taken immediate steps to cancel the said power of attorney and had executed and registered a deed of **cancellation bearing no 207/Book-IV/2024 dated 12.9.2024 at SRO Chikkadpally**, Hyderabad. The same is also being notified to the Smt. Siva jyothi.

General public and Institutions are hereby cautioned and put on notice not to deal with the said Smt. Siva jyothi in respect of my client's properties (both movable & immovable) or on the basis of the GPA referred above, which is already cancelled. Anyone doing so would be doing at their own risk, cost and such transaction would not be binding on my client.

SRIKANTH HARIHARAN, Advocate
1-1-336/35, Vivek Nagar, Chikkadpally,
Hyderabad – 500020.
Ph:27671620 / 9949236816

జలమండలిలో కార్మికుల సంఖ్య పెంచాలని డిమాండ్

బాగ్‌లింగంపల్లి: జలమండలిలో నగర జనాభాకు అనుగుణంగా కార్మికులు, ఉద్యోగుల సంఖ్యను పెంచాలని, వారి డిమాండ్లను పరిష్కరించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షుడు, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎండీ అశోక్‌ను కార్యాలయంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని బీఆర్‌టీయూ కార్యాలయంలో మాట్లాడుతూ.. రోజురోజుకు మహానగరం విస్తరిస్తోందని, అందుకు అనుగుణంగా సేవలు అందించేందుకు వాటర్‌బోర్డు చర్యలు చేపట్టాలన్నారు. యూనియన్ సలహాదారు మహ్మద్ షకీల్, ఉపాధ్యక్షుడు కొమురయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న గృహిణి ఆత్మహత్య

కాచిగూడ: అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న గృహిణి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, ఎస్సై నరేష్ కథనం ప్రకారం...పక్షవాతంతో బాధపడుతున్న ఫాజియాబేగం (37) మూడు నెలల క్రితం నెహ్రూనగర్‌లోని అన్న ఇంటికి వచ్చింది. అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళనకు గురవుతోంది. ఈ క్రమంలో మంగళవారం భవనం మొదటి అంతస్తు నుంచి దూకడంతో అక్కడికక్కడే మృతి చెందింది.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ: రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప, హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య కథనం ప్రకారం... 35-40 ఏళ్ల వయస్సు కల్గిన వ్యక్తి ఫలక్‌నుమా-ఉందానగర్ స్టేషన్ల మధ్య పట్టాలను దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మృతి చెందాడు.

ఉద్యోగ విధులకు వెళ్లిన యువతి అదృశ్యం

కాచిగూడ: ఉద్యోగ విధులకు ఇంటి నుంచి వెళ్లిన యువతి అదృశ్యమైన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్, అడ్మిన్ ఎస్సై చంద్రకుమార్ కథనం ప్రకారం... నింబోలిఅడ్డలో ఉండే యువతి (17) కోఠిలోని దుకాణంలో పనిచేస్తుంది. సోమవారం ఇంటి నుంచి విధులకు వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. మంగళవారం తండ్రి ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేశారు.

అడుగడుగునా గుంతలు..

రాకపోకలకు వెతలు

అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో గుంతలమయంగా ఉన్న రహదారులు ఇటీవల కురుస్తున్న వర్షాలకు మరింత అధ్వానంగా మారాయి. వాహనదారులే కాదు.. పాదచారులూ రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళ ఈ సమస్య తీవ్రంగా ఉంది. యంత్రాంగం తక్షణమే తాత్కాలిక మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు.



ఛే నంబరు చౌరస్తాలో..



తిలక్‌నగర్ బస్టాప్ సమీపంలో..



నల్లకుంట పాత రామాలయం దారిలో..



చిక్కడపల్లి శ్రీరాంనగర్ బస్తీకి వెళ్లే మార్గంలో..

IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD

E.P.No. 144 OF 2023
IN
ABR/CF/No. 506 OF 2021

Between:-
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., ..Decree Holder
And
Mrs.M.Varalakshmi & Others., Judgment Debtors.

To
JDR.No.4:- Mr.G.Prabhakar, S/o. G.Shankar, R/o. H.No.1-5-49, 50 &51, Behind Musheerabad Police Station, Musheerabad, Hyderabad.
JDR.No.5:- Mrs.G.Anitha, W/o. G.Prabhakar, R/o. H.No.1-5-49, 50 &51, Behind Musheerabad Police Station, Musheerabad, Hyderabad.
...JDR. No. 4&5

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned property is brought for Sale to realize the Decree Debt of **Rs.56,10,518/-**. Auction is going to be held on **28.10.2024** at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE PROPERTY JOINTLY BELONGING TO JDR No.4 Mr.G.PRABHAKAR ALONG WITH HIS WIEE AND JDR.No.5 MRS. G.ANITHA, VIDE DOCUMENT NO.3035/2004, DT:15.10.2004 REGISTERED IN THE SUB-REGISTRAR OFFICE: CHIKKADPALLY

All that the House bearing Municipal No.1-5-38, 1-5-49, 1-5-50 & 1-5-51 (New Nos.1182, 1198 & 1201 St.No.11) total admeasuring 291.00 Sq.Yds or 243.27 Sq.Mtrs with a built up area of 100 Sq.Fts, Situated at Musheerabad, Hyderabad and bounded as follows: **North:** Neighbour's H.Nos. 1-5-34 & 35, **South:** Neighbour's Property, **East:** 40-00" Wide Road, **West:** Passage & Road

SCHEDULE PROPERTY JOINTLY BELONGING TO JDR No.4 Mr.G.PRABHAKAR ALONG WITH HIS WIFE AND JDR.No.5 MRS. G.ANITHA, VIDE D0CUMENT NO.1284/2005, DT:20.04.2005 REGISTERED IN THE SUB-REGISTRAR OFFICE: CHIKKADPALLY

All that the House bearing Municipal No.1-5-49, 1-5-50 & 1-5-51 total admeasuring 276.00 Sq. Yds or 231 Sq.Mtrs with a buit up area of 100 Sq.Fts, Situated at Musheerabad, Hyderabad and bounded as follows: **North:** Road, **South:** Passage & Portion of House, **East:** Neighbour's H.No.1-5-34 & 35, **West:** Road & Property.

The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

(BY ORDER OF THE COURT)

R.CHAKRADHAR, Advocate
H.No.6-1-295/1, II Floor, Near N.T.R. Statue, Padmarao Nagar, Secunderabad.

Hyderabad
Date: 15.10.2024

(c) eenadu


మాట్లాడుతున్న రాధికాగుప్తా. చిత్రంలో డీఆర్వో హరిప్రియ

పరీక్ష కేంద్రాల్లో వసతులు కల్పించాలి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో నిర్వహిస్తున్నందున సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్వో హరిప్రియతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. పరీక్ష కేంద్రాల్లో నియమ నిబంధనలతో అన్ని వసతులు కల్పించాలని కోరారు. పోలీసుల భద్రత, నిరంతరం విద్యుత్, తాగునీరు తదితర ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉప్పల్

●ఉప్పల్ ●మేడ్చల్

వైభవంగా అమ్మవారి కల్యాణం


రేణుకాఎల్లమ్మ తల్లి

శామీర్‌పేట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, పార్టీ నాయకుడు నక్కప్రభాకర్‌గౌడ్, త్రిశక్తి పీఠం పీఠాధిపతి శ్రీశక్త్యానందగిరి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బి.నర్సింహులు యాదవ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మహ్మద్ ముజీబుద్దీన్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఉ. 10 నుంచి మ. 1 గంట మధ్య

(8008573370 ఉప్పల్) (80085 73372 కాప్రా), (80085 73288 బోడుప్పల్), (98485 99881 ఘట్‌కేసర్), (80960 04937 నాగారం),

మేడ్చల్ రూరల్, కాప్రా, కీసర, నాగారం, మేడ్చల్, నాచారం, న్యూస్‌టుడే:

? మేడ్చల్ మండలం శ్రీరంగవరంలో రహదారుల పక్కన చెత్తను తొలగించడం లేదు. – రమేష్, స్థానికుడు

✓ సిబ్బందిని పంపి చెత్తను శుభ్రం చేయిస్తాం. – రమణారెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి

? శివసాయినగర్, డీమార్ట్ సరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోయాయి. – పద్మారెడ్డి, శివసాయినగర్

✓ రెండు రోజుల్లో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – సుదర్శన్, పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి,

? కాప్రాలోని 199 సర్వే నంబరులోని ప్రభుత్వ స్థలాలు కబ్జా అవుతున్నాయి. – గగన్, జమ్మిగడ్డ

✓ గతంలో వెలసిన గుడిసెలను తొలగించాం. ఆక్రమణలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటాం. – సుచరిత, తహసీల్దార్, కాప్రా

? కీసరలోని శాఖ గ్రంథాలయం ఎదురుగా చుట్టూ పక్కల ఇళ్లలో నుంచి చెత్తను తెచ్చి వేస్తున్నారు. – శ్రీనివాస్, అంబేడ్కర్‌నగర్ కాలనీ

✓ ఇళ్లలో చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. – మహేందర్, సానిటేషన్ ఇన్‌ఛార్జి కీసర

? నాగారం పట్టణ పరిధి నేతాజీనగర్ కాలనీని ఆనుకొని ఉన్న స్థలంలో పాత సామగ్రి, వ్యర్థాలను పడేస్తున్నారు. – సంతోష్, నేతాజీనగర్

✓ త్వరలో ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయిస్తాం. – రామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నాగారంపుర

? నాగారం పుర పరిధి రాంపల్లి మహంకాళి గుడి వెనుక స్థలంలో చెత్త చెదారం పెరిగి దోమల బెడద తీవ్రంగా ఉంది. – రాజేందర్, రాంపల్లి

✓ త్వరలో నివారణ చర్యలు చేపడుతాం. – రామిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్, నాగారంపుర.

? మేడ్చల్ పట్టణం వివేకానంద విగ్రహం నుంచి గ్రంథాలయం వెళ్లే దారిలో మ్యాన్‌హోల్ నుంచి మురుగు రోడ్డుపై పారుతోంది. – శ్రీనివాస్, మేడ్చల్.

✓ కాలువలు శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తాం. – నాగిరెడ్డి, కమిషనర్ మేడ్చల్ మున్సిపాలిటీ.

? నాచారం వరదనాలా సమీపంలోని కార్తికేయనగర్, ఇందిరానగర్, ఎర్రకుంట, శ్రీరామ్ నగర్ కాలనీల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. – అరుణదేవి, నాచారం

✓ దోమల నియంత్రణకు ఫాగింగ్ చేపడుతాం. – రమేష్, ఎంటమాలజీ ఏఈ, కాప్రా

కష్టపడ్డారు.. కొలువు సాధించారు

● ప్రభుత్వ బడులకు 82 మంది కొత్త ఉపాధ్యాయుల నియామకం ● జిల్లా కలెక్టరేట్‌లో ఉత్తర్వుల అందజేత

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 109 మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల పోస్టులకు ఖాళీలు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లావ్యాప్తంగా 82 మంది ప్రతిభ చాటి ఉద్యోగాలు సాధించారు. ఉపాధ్యాయులుగా నియమితులైన వారిలో రైతు, ఆటో డ్రైవర్లు, నిరు పేదల కుటుంబాలకు చెందిన వారే అధికం. ఎలాంటి కోచింగ్‌లకు వెళ్లకుండా కష్టపడి పట్టుదలతో ఉద్యోగం సాధించారనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ ఇచ్చి పాఠశాలలు కేటాయించారు. కష్టపడితే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రత్యేక శిక్షణ లేకపోయినా ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని సమాచారమే తమ విజయానికి నాంది అంటూ వారు 'న్యూస్‌టుడే'తో ఆనందాన్ని పంచుకున్నారు.


ఉత్తర్వుల పత్రాలు అందిస్తున్న డీఈవో విజయకుమారి, పరిశీలకురాలు ఉషారాణి

నాన్న, అన్నలు ఆటో డ్రైవర్లు:



– కేత ఉమాపద్మావతి, స్కూల్ అసిస్టెంట్, రావల్‌కోల్ జడ్పీ పాఠశాల, మేడ్చల్ మండలం

మాది మేడ్చల్ జిల్లాలోని షాపూర్. నాన్న రామకృష్ణ, అన్నలిద్దరు ఆటో డ్రైవర్లుగా పనులు చేస్తుంటున్నారు. వారు నన్ను బీఈడీ వరకు చదివించి పెళ్లి చేశారు. ఎంఏ ఇంగ్లిష్ వరకు చదువుకున్నాను. మా ఆయన ప్రైవేట్ స్కూల్ టీచర్, ఆయన ప్రోత్సాహం.. నాన్న, అన్నల కష్టం గుర్తుంచుకొని ఎలాంటి కోచింగ్ లేకుండా కష్టపడి చదివాను.

కోచింగ్ లేకుండా ఇంటి వద్దనే చదివా:



యాంజాల జ్యోత్స్న, ఎంపీపీఎస్, కోనాయిపల్లి, మేడ్చల్ మండలం

మాది సంగారెడ్డి జిల్లా, కొల్చారం మండలం, రంగంపేట, అమ్మ నాన్నలు కిష్టయ్య-భూమమ్మ వ్యవసాయదారులు. బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశాను. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఇంటివద్దనే చదివాను. నాకు ఉపాధ్యాయ ఉద్యోగం రావటం వెనుక మా ఆయన ప్రోత్సాహం ఉంది. కష్టపడి ప్రణాళికతో చదివితే విజయం సాధించడం ఖాయం.

ఇష్టమైనవన్నీ కొన్ని రోజులు వదిలేశా:



గుట్టమీది నర్సింహ, అలియాబాద్ గ్రామం, శామీర్‌పేట మండలం

2017లో డీఎస్సీలో పాయింట్ 2లో మిస్స య్యాను. కౌలుకు భూమి తీసుకుని సాగు చేసే పేద కుటుంబం మాది. కష్టపడి ఎంఏ ఇంగ్లిష్, బీఈడీ పూర్తిచేశాను. కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు భారత్ బయోటెక్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేశాను. 2023 డీఎస్సీ ప్రకటించడంతో ఎలాగైనా ఉద్యోగం కొట్టాలనే పట్టుదలతో ఇష్టమైనవన్నీ వదిలేశాను. స్నేహితులకు దూరంగా ఉన్నాను. రోజుకు 16గంటలు పట్టుదలతో చదివి విజయం సాధించాను.

కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయం:



కేతావత్ ప్రశాంతి, చిలుకానగర్, ఉప్పల్, స్కూల్ అసిస్టెంట్, ఉద్దెమర్రి, మూడు చింతలపల్లి మండలం

మాది ఉప్పల్‌లోని చిలుకానగర్. నాన్న విశ్రాంత ఎస్సై నారాయణ. అమ్మ మణెమ్మ. అక్క ఉపాధ్యాయురాలు. వారి ప్రోత్సాహంతోనే ఎలాంటి కోచింగ్‌కు వెళ్లకుండా రోజుకు 5నుంచి 6 గంటలు చదివి విజయం సాధించాను.

నాన్న తాపీ మేస్త్రీ.. అమ్మ కూలీ పని చేస్తూ చదివించారు:



చిటాకుల రాజేశ్, స్కూల్ అసిస్టెంట్, కాప్రా మండలం

మాది కాప్రా మండలం. అమ్మ నాన్నలు సర్వయ్య-భాగ్యమ్మ ఇద్దరు నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీ, కూలీలు. కష్టపడి బీకాం కంప్యూటర్, బీఈడీ పూర్తిచేశాను. ఎలాంటి కోచింగ్ లేకుండానే ఉస్మానియా యూనివర్సిటీ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో పాఠ్యపుస్తకాలు చదివాను. నాకు ఉద్యోగం రావటంతో నా మిత్రుడి సహకారం ఎంతో ఉంది.

యువత ఓటరు కార్డుకు నమోదు చేసుకోవాలి


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు గుర్తింపు కార్డుకు వార్డు స్థాయిలో నమోదు చేసుకునేలా ఆయా పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియతో కలిసి వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో యువత అధికంగా ఉన్నప్పటికీ ఓటరు నమోదు శాతం పెరగటం లేదన్నారు. జిల్లా పరిధిలో నూతనంగా మేడ్చల్ నియోజకవర్గంలో 21 కేంద్రాలు, మల్కాజిగిరిలో 7, కుత్బుల్లాపూర్‌లో 10 పోలింగ్ కేంద్రాలు పెరిగినట్లు చెప్పారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 2,435 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వెల్లడించారు. కీసర ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు బీఎల్ఆర్ ట్రస్టు ఆర్థిక సాయం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, హబ్సిగూడ, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థులకు బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేయనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. నాచారం రాఘవేంద్రనగర్‌కు చెందిన మహ్మద్ ఒమర్ ఫరూక్, మల్లాపూర్ సూర్యనగర్‌కు చెందిన బొజ్జ తులసీభవాని ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు. వారి చదువులకు అయ్యే ఫీజుల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. ●రామంతాపూర్ డివిజన్ ఎండోమెంట్ కాలనీకి చెందిన యోగితకు ఎంబీబీఎస్ చదివేందుకు అయ్యే ఫీజును బీఎల్ఆర్ ట్రస్ట్ అందిస్తుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థిని ఇంటికి ఎమ్మెల్యే వెళ్లి రూ.60వేల చెక్కును అందజేశారు. మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న, నాగేశ్వర్‌రావు, బాబుయాదవ్, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జన్యు సంబంధిత పరిశోధనలను ప్రోత్సహించాలి

అమీర్‌పేట, న్యూస్‌టుడే: మల్టీడ్రగ్ రెసిస్టెంట్ ఇన్‌ఫెక్షన్ల వంటి సమస్యలు, సవాళ్లను అధికమించేందుకు జన్యు సంబంధిత పరిశోధనలను ప్రోత్సహించాలని హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ) డైరెక్టర్ డా.వినయ్ కె.నందికూరి అన్నారు. సజ్జా హార్ట్ ఫౌండేషన్ 10వ వార్షికోత్సవాన్ని మంగళవారం అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ హోటల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.వినయ్ కె.నందికూరి హాజరైన మాట్లాడుతూ.. వైద్య రంగంలో మెరుగైన ఫలితాల కోసం దేశంలో పరిశోధనలను మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు డా.లోకేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రుల ఎండీ డా.గోపీచంద్ మన్నం, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొ.ప్రభాకరన్ దొరైరాజ్, ఆదిత్య కొప్పుల తదితరులతో పాటు ప్రముఖ వైద్య నిపుణులు, వైద్య విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు పాల్గొన్నారు.

మోడల్ యునైటెడ్ నేషన్స్‌లో హెచ్‌పీఎస్ సత్తా

హబ్సిగూడ: దేశంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ కాన్ఫరెన్స్‌కు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు, ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, రామంతాపూర్ పాఠశాలలో నిర్వహించిన ఐక్యరాజ్యసమితి నమూనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతర్జాతీయ శాంతి భద్రతా మండలి, ఆర్థిక, సామాజిక మండలి సభల ద్వారా విద్యార్థులు వివిధ దేశాలకు ప్రాతినిధ్యం వహించారు. దీనిలో హెచ్‌పీఎస్ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.

ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా భాస్కర్

ఉప్పల్: ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా మోసెస్ భాస్కర్ సత్తుపల్లి నుంచి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న సతీశ్ మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ఈ-పాస్ రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 29

మేడ్చల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో ఈ-పాస్ రిజిస్ట్రేషన్లు 29వ తేదీ లోగా పూర్తి చేసుకోవాలని ఆశాఖ జిల్లా అధికారి జి.వినోద్‌కుమార్ తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు తమ పేర్లను ఇ-పాస్ వెబ్‌సైట్ https:///www.tgepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.


ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

ఘట్‌కేసర్: మహారాష్ట్రలోని నవంబరు 12 నుంచి 21 వరకు చేపట్టే కేబీసీ నార్త్ ప్రీ-రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌నకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను మంగళవారం ఘట్‌కేసర్ అనురాగ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ రామకృష్ణ, ప్రాంతీయ డైరెక్టర్ ఎస్.సంజయ్, ప్రోగ్రామ్ డైరెక్టర్ డా.సి.మల్లేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు పరుగు పందెం, పరేడ్ ప్రతిభను పరీక్షించారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్

మేడ్చల్, న్యూస్టుడే: తమకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు మంగళవారం నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరారు. అప్పులు చేసి విద్యార్థులకు వంట వండుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యను గుర్తించినా.. పరిష్కరించలేదు



ఫైరింగ్‌రేంజ్ ప్రభుత్వ పాఠశాల ప్రధాన గేటు ముందు వరద నీరు నిలిచి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షంతో వరద నీరు నిలిచి లోపలికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. గత నెలలో కురిసిన భారీ వర్షాలతో దాదాపు పదిరోజుల పాటు బురద, మురుగు దుర్గంధంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

– న్యూస్‌టుడే, జవహర్‌నగర్

స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం


విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఏనుగు సుదర్శన్‌రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర భాజపా కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఉన్న కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. యువతకు స్ఫూర్తి దాత కలాం అని కొనియాడారు.

మేడ్చల్ రూరల్ న్యూస్‌టుడే: అబ్దుల్ కలాం జయంతిని మేడ్చల్ పుర పరిధి గిర్మాపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాస్త్రవేత్తగా దేశానికి చేసిన సేవలు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు.

పార్కింగ్ స్థలం కాదు.. ఇది రోడ్డే



నారపల్లి నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్లే వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి అన్నోజిగూడ సర్వీసు రోడ్డుపై వాహనాలను నిలుపుతుండటంతో ఆ రోడ్డు నుంచి వెళ్తున్న ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలో ఉన్న మద్యం దుకాణాల వద్దకు, వాహనాల మరమ్మతుల షెడ్‌కు వచ్చే వారికి పార్కింగ్‌కు అనువైన స్థలం లేకపోవడంతో నిలుపుతున్నారు.

–న్యూస్‌టుడే, ఘట్‌కేసర్

నియోజకవర్గానికి 3500 ఇళ్లు


మాట్లాడుతున్న తోటకూర వజ్రేష్‌యాదవ్

పోచారం(ఘట్‌కేసర్), న్యూస్‌టుడే: మేడ్చల్ నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఉమ్మడి ఘట్‌కేసర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. త్వరలోనే ఇందిరమ్మ కమిటీలను పూర్తి చేయనున్నట్లు చెప్పారు ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో ప్రభుత్వం రూ.5 లక్షలు చెల్లించనుందని తెలిపారు. కార్యక్రమంలో బోడుప్పల్, పీర్జాదిగూడ నగర మేయర్లు అజయ్‌యాదవ్, అమర్‌సింగ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, బీ బ్లాక్ అధ్యక్షుడు వి.మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన చిలుకానగర్ కార్పొరేటర్



ఉప్పల్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి కేటీఆర్‌ను చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాముదిరాజ్ మంగళవారం కలిశారు. దసరాను పురస్కరించుకొని ఈ సందర్భంగా కార్పొరేటర్ జమ్మి ఆకులను కేటీఆర్‌కు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి


సూచనలిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నర్సింహ

కీసర, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కీసర మండల ట్రాఫిక్ ఎస్ఐ నర్సింహ అన్నారు. మంగళవారం కీసర ప్రధాన చౌరస్తాలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. తలకు హెల్మెట్ ధరించి, వేగం తగ్గించుకోవాలని సూచించారు. ఏఎస్ఐ సోమనాథ్ పాల్గొన్నారు.

ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

బోడుప్పల్, న్యూస్‌టుడే: బోడుప్పల్‌లోని మాతా నిమిషాంబికాదేవి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న హన్మంతరావుకు బోడుప్పల్ నగర మేయర్ అజయ్‌యాదవ్ స్వాగతం పలికారు. నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందనలు


ప్రసన్నను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

మేడ్చల్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన సీఎమ్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినిని కళాశాల యాజమాన్యం మంగళవారం అభినందించారు. బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న కె.ప్రసన్న థాయిలాండ్ కాసెమ్ పండిత్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఇండో థాయ్‌లాండ్ త్రోబాల్ సిరీస్ 2024 మహిళా టోర్నమెంట్‌లో భారతదేశం తరపున ఆడి విజేతగా నిలిచింది. కళాశాల వైస్ ఛైర్మన్ భూపాల్‌రెడ్డి, కార్యదర్శి శ్రీశైలంరెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసురెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలు అడ్డుకోవాలని వినతి

బోడుప్పల్, న్యూస్‌టుడే: అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి దొంగ పట్టాలు సృష్టిస్తూ భూకబ్జాలకు పాల్పడుతున్నారని బోడుప్పల్ అంబేడ్కర్‌నగర్ ఫేజ్-3 వాసులు మంగళవారం ఆందోళనకు దిగారు. నిజమైన లబ్ధిదారుల భూములను దొంగ పట్టాలతో కాజేస్తున్నారని ఆరోపించారు. అంబేడ్కర్‌నగర్, గౌతంనగర్, రాజీవ్‌నగర్‌లో ఈ తరహా దందా నడుస్తుందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని భూముల్ని కాపాడాలని సమాఖ్య ఛైర్మన్ రాపోలురాములు, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, లింకన్ కోరారు.

అతిగా మద్యం తాగి కూలీ మృతి

ఘట్‌కేసర్, న్యూస్‌టుడే: అతిగా మద్యం తాగిన ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. పోచారం ఐటీకారిడార్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొర్రెముల సిద్ధార్థ కళాశాల ప్రాంతంలో నివాసం ఉంటున్న దినసరి కూలీ డప్పు లక్ష్మీనారాయణ(44) సోమవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చాడు. కొద్దిసేపటికి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. స్థానికుల సహాయంతో భార్య 108 వాహనంలో ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకొని గృహిణి ఆత్మహత్య

కాప్రా, న్యూస్‌టుడే: కుమారుడికి వివాహం కావడం లేదని మనస్తాపం చెందిన ఓ తల్లి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుషాయిగూడ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై నిర్మాల వెంకన్న కథనం ప్రకారం.. మౌలాలీ హౌసింగ్‌బోర్డులోని కృష్ణానగర్‌లో ఉంటున్న బొల్లె చెన్నమ్మ(50) గృహిణి. ఆమె భర్త వెంకటయ్య కొంత కాలంగా అనారోగ్యంతో ఇంట్లోనే ఉంటున్నాడు. కుమారుడు భరత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. కుమారుడికి వివాహం చేయాలని తల్లిదండ్రులు చాలా రోజులుగా అడుగుతున్నారు. కానీ అతను ఒప్పుకోవడం లేదు. మంగళవారం ఉదయం కూడా ఇంట్లో ఇదే విషయంలో చర్చ జరిగింది. భరత్ ఆఫీస్‌కు వెళ్లగా తల్లి పడక గదిలోకి వెళ్లి చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

నేను చిల్లర యశోధరదేవి ప్లాట్ నెం. 250, పార్థసారధినగర్, రామచంద్ర మిషన్, తూముకుంట, తూముకుంట దగ్గర నుండి కాప్రాకు టూ వీలర్ బైక్‌పై వెళ్తుండగా డాక్యుమెంట్లు పడిపోయినవి. డాక్యుమెంట్ నెం. 10495/2007 సబ్‌రిజిస్ట్రార్ 2, నెల్లూరు జిల్లా, AP డాక్యుమెంట్లు దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు. వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

9392548465

ప్రత్యామ్నాయ రహదారిపై నిర్లక్ష్యం

మేడ్చల్ రూరల్, న్యూస్‌టుడే: పాలకుల నిర్లక్ష్యం వాహనదారుల పాలిట శాపంగా మారింది. మేడ్చల్ నుంచి చెక్ పోస్టు వరకు ఉన్న పాత 44వ జాతీయ రహదారి కనీస మరమ్మతులకు నోచుకోకపోవడంతో నిరుపయోగంగా మారింది. గతంలో మేడ్చల్ పెద్ద చెరువు కట్టపైనే పాత జాతీయ రహదారి ఉండేది. కొన్నేళ్ల క్రితం మరో జాతీయ రహదారి నిర్మించడంతో ఆ రహదారి పూర్తిగా చెరువుకట్టకు పరిమితమైంది.


మేడ్చల్ పెద్ద చెరువుకట్టపై గుంతలు

ఇదీ పరిస్థితి...

● మేడ్చల్ పట్టణంలో 44వ జాతీయ రహదారి విస్తరణ పనులతో పాటు ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుండటంతో మేడ్చల్ నుంచి చెక్‌పోస్టు ఒక కిలోమీటరు ప్రయాణానికి గంటల తరబడి సమయం పడుతోంది. ● చెక్‌పోస్టు నుంచి ఐటీఐ వరకు నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుండటంతో నిత్యం జాతీయ రహదారిపై ప్రయాణించేవారికి తిప్పలు తప్పడం లేదు. కట్టపై రహదారికి మరమ్మతులు చేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ● జాతీయ రహదారిపై రద్దీని దృష్టిలో ఉంచుకుని గతంలో ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు చెరువు కట్టను ప్రత్యామ్నాయంగా వినియోగించేలా చేపట్టిన తాత్కాలిక మరమ్మతులు చిన్న వర్షానికే తేలిపోయాయి.

ఉన్నతాధికారులకు నివేదించాం:

నాగిరెడ్డి, కమిషనరు, మేడ్చల్

మేడ్చల్ పెద్ద చెరువు కట్ట హెచ్ఎండీఏ పరిధిలో ఉండటంతో కట్టతో పాటు రహదారిని అభివృద్ధి చేయాలని ఇప్పటికే అధికారులకు విన్నవించాం. అనుమతులు రాగానే రహదారిని నిర్మించి, కట్టను సైతం సుందరీకరిస్తాం.

ఇలా చేస్తే మేలు..

44వ జాతీయ రహదారిపై విస్తరణ పనులు సుదీర్ఘకాలం జరుగుతున్నాయి. రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి. పట్టణంలోని పాత మేడ్చల్ వాసులు, హౌజింగ్‌బోర్డు కాలనీ, మార్కెట్ రోడ్డు కాలనీల వారు ఈ రహదారిని బాగు చేయడంతో పూర్తిగా ఇబ్బందులు తప్పుతాయి.

(c) eenadu